Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 24 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్,మంగళవారం 21-01-2025 పేజీలు : 12 వెల : 2/-



## మరికొన్ని గంటల్లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం..

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా మరికొన్ని గంటల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రమాణం స్వీకారం చేయనున్నారు. ఇప్పటికే ఈ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేశారు. వాషింగ్టన్ డీసీలో మైనస్ డిగ్రీల టెంపరేచర్ ఉండటంతో ఇండోర్ స్టేడియంలో ట్రంప్ ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ దేశాధినేతలు, పలువురు ప్రతినిధులు, వ్యాపారవేత్తలు హాజరుకానున్నారు. భారత్ నుంచి ఇప్పటికే అంబానీ దంపతులు అమెరికా చేరుకుని.. ట్రంప్ ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. భారత ప్రభుత్వం తరపున ట్రంప్ ప్రమాణస్వీకారోత్సవానికి విదేశాంగమంత్రి జైశంకర్ హాజరుకానున్నారు. కాగా, ప్రమాణం అనంతరం ట్రంప్ మొదటగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ లపై సంతకం చేసే అవకాశం ఉంది.

## జ్యూరిచ్ ఎయిర్ పోర్టులో
# రేవంత్, చంద్రబాబు మాట మంతి

- దావోస్ సదస్సు కోసం వచ్చిన నేతలు
- ఎయిర్ పోర్ట్ లాంజ్ లో మాటా మంతి
- ఇరు రాష్ట్రాల మంత్రులు కూడా అప్యాయ పలకరింత



జురిచ్ స్విట్జర్ ల్యాండ్ ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబు , రేవంత్ రెడ్డి లు దావోస్ వాణిజ్య సదస్సులో పాల్గొనేందుకు నేటి ఉదయం విమానంలో స్విట్జర్లాండ్ దేశం జ్యూరిక్ చేరుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి ఢిల్లీ నుంచి ఏపీ సీఎం చంద్రబాబు బయలుదేరగా.. సింగపూర్ పర్యటన ముగించుకుని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జ్యూరి చ్ కు వెళ్లారు.


జ్యూరిచ్ లోని హెూటల్ హిల్టన్ లో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పొరా మీట్ లో వీరిద్దరూ పాల్గొననున్నారు.. (కాగా, సోమవారం జ్యూరిచ్ ఎయిర్ పోర్టులో దిగిన చంద్రబాబు బృందానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బృందం తారసపడింది. దీంతో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మర్యాదపూర్వకంగా పలకరించుకున్నారు. మంత్రుల బృందంతో కలిసి ఎయిర్ పోర్ట్ లో ఫొటోలు దిగారు.

తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు భుజంపై ఏపీ సీఎం చంద్రబాబు చేతులేసి, షేక్ హ్యాండ్ ఇస్తూ దిగిన ఫొటో ప్రస్తుతం వైరల్ గా మారింది.



**రేవంత్, చంద్రబాబుల షెడ్యూల్ ఇదే..**

ఇక నేడు జరిగే తెలుగు డయాస్పొరా మీట్ లో స్విట్జర్లాండ్ సహా యూరప్ దేశాల్లో నివసిస్తున్న తెలుగు పారిశ్రామికవేత్తలు, కంపెనీల సీఈఓలు, తెలుగు సంఘాలు పాల్గొనున్నాయి. స్విట్జర్లాండ్ రాజధాని బెర్న్లో ఉన్న భారత రాయబార కార్యాలయం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. రేవంత్ , చంద్రబాబుతోపాటు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎపి రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ , తెలంగాణ మంత్రులు దుద్దిల్ల శ్రీదర్ బాబు కూడా పాల్గొననున్నారు.. ఈ సమావేశం అనంతరం రోడ్డుమార్గాన దావోస్ కు బయలుదేరనున్నారు.. అక్కడ జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమావేశాల్లో తెలుగు ముఖ్యమంత్రులు పాల్గొనున్నారు. కాగా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రులు దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌కు హాజరవుతున్నారు.



## మెడికో హత్యాచార దోషి సంజయ్ రాయ్‌కు
# జీవిత ఖైదు

**కోల్‌కతా :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా ఆర్‌జి కర్ వైద్య కళాశాల ఆసుపత్రి హత్యాచారం కేసులో దోషి సంజయ్ రాయ్‌కు శిక్ష ఖరారైంది. సంజయ్ రాయ్‌కు కోల్‌కతా సీల్దా కోర్టులోని అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి అనిర్బన్ దాస్ యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 64, 66, 103(1) కింద సంజయ్ రాయ్‌కు జీవిత ఖైదు విధించారు. మరణించే వరకు దోషిని జైలులోనే ఉంచాలని న్యాయమూర్తి తన తీర్పులో స్పష్టం చేశారు. అతనికి రూ. 50 వేల జరిమానాను కూడా న్యాయమూర్తి విధించారు. ఈ నేరం 'అత్యంత అరుదైన' కేటగరీలోకి రాదని, అందుకే దోషికి మరణ శిక్ష విధించడం లేదని న్యాయమూర్తి దాస్ చెప్పారు. అంతే కాదు, బాధితురాలి కుటుంబానికి రూ. 17 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని న్యాయమూర్తి ఆదేశించారు. అయితే, ఈ పరిహారం తీసుకునేందుకు మృతురాలి తల్లిదండ్రులు నిరాకరించారు. 'పరిహారం కాదు మాకు న్యాయం కావాలి' అని వారు స్పష్టం చేశారు. నిరుడు ఆగస్టు 9న విధుల్లో ఉన్న ట్రైనీ వైద్యురాలిపై సంజయ్ రాయ్ అత్యాచారానికి పాల్పడి హత్య చేసినట్లు నిరూపణ అయింది. ఈ ఘాతుకం దేశవ్యాప్తంగా ఇది వరకు ఎన్నడూ లేనివిధంగా, సుదీర్ఘంగా నిరసన ప్రదర్శనలకు దారి తీసింది. ఈ కేసులో అనేక మలుపులు చోటు చేసుకున్నాయి. ఆర్‌జి కర్ వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపాల్‌పై కూడా అనుమానాలు కలిగాయి. కోల్‌కతా పోలీస్ శాఖకు చెందిన మాజీ పౌర వాలంటీర్ అయిన సంజయ్ రాయ్‌ను బిఎన్ఎస్ సెక్షన్లు 64 (అత్యాచారం), 66 (మరణానికి కారకుడైనందుకు శిక్ష), 103(1) (హత్య) కింద దోషిగా నిర్ధారించారు. సెక్షన్ 64 కింద రూ. 50 వేల జరిమానాతో పాటు యావజ్జీవ

మిగతా 2లో

## శాసన సభల తక్కువ సమావేశాలు ఆందోళనకరం



శాసనసభల సమావేశాల సంఖ్య తగ్గుతుండడం పట్ల లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సమస్య పరిష్కారానికి కృషి చేయవలసిందిగా సభాపతులకు ఆయన విజ్ఞప్తి చేశారు. 85వ అఖిల భారత సభాపతుల సమ్మేళనం (ఎఐపిఒసి) ప్రారంభ సమావేశంలో బిర్లా ఆ వ్యాఖ్యలు చేశారు.

ఢిల్లీ శాసనసభ తన పూర్తి ఐదు సంవత్సరాల హయాంలో కేవలం 74 సమావేశాలు నిర్వహించిందనే వార్తల మధ్య ఆయన ఆ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల్లో అంతరాయాల యోచన పట్ల కూడా లోక్‌సభ స్పీకర్ ఆందోళన వ్యక్తం చేశారు. సభ గౌరవాన్ని పరిరక్షించేందుకు మార్గదర్శక సూత్రాలు రూపొందించవలసిందిగా రాజకీయ పార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు. 'స్టాండింగ్ కమిటీలు

మిగతా 2లో

## కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తది..



హైదరాబాద్ : కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కార్మికుల కోసం ఎంతో చేశాడని ఇవాళ మీరు చెబుతుంటే.. ఇన్ని జేసిండా అని ఆశ్చర్యమేస్తుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్మిక విభాగం క్యాలెండర్‌ను కేటీఆర్ ఆవిష్కరించి ప్రసంగించారు. 2014 జూన్ 2న కేసీఆర్ అధికారంలోకి వస్తే.. అదే నెల 21న హమాలీలను పిలిచి వారి సమస్యలపై మాట్లాడిండు. ఇలా హమాలీలతో భారతదేశంలో ఎవరూ లేకపోవచ్చు.ఐదేండ్లు సీఎం పదవి చేసినా వారి సమస్యలను తెలుసుకోని సీఎంలు ఉన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చెమట చిందిస్తున్న కార్మికుల గురించి ఏ ముఖ్యమంత్రి కూడా పట్టించుకోలేదు. కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తది. క్రికెట్ మ్యాచ్‌కు

మిగతా 2లో

## ఇది ప్రజాపాలన కాదు ఇది..
# నిర్బంధ పాలన:హరీష్ రావు

నాగర్ కర్నూల్ జిల్లా, మైలారంలో మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తులు చేస్తున్న నిరసనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన పౌరహక్కుల నేత, ప్రొఫెసర్ హరగోపాల్ అరెస్టును మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన, ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటూ గప్పాలు కొట్టి, ఇప్పుడు ప్రజల తరుపున పోరాటం చేస్తున్న ప్రజా సంఘాల నాయకుల గొంతులు నొక్కడం అమానుషం అని పేర్కొన్నారు. ఇదేనా మీరు చెప్పిన సోకాల్డ్ ప్రజా పాలన అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడిగారు.ఇందిరమ్మ రాజ్యమని చెప్పిన రేవంత్‌రెడ్డి కంచెలు, ఆంక్షలు, అరెస్టులతో నాటి ఎమర్జెన్సీ పాలనను గుర్తు చేస్తున్నారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సిఎం సొంత జిల్లాలోనే ఇంతటి దారుణ పరిస్థితులు ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. మైలారంలో అక్రమ మైనింగ్ జరుగుతోందని గ్రామస్తులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు..? అని ప్రశ్నించారు. ప్రొఫెసర్ హరగోపాల్ సహా అరెస్టులు చేసిన ప్రజా సంఘాల నాయకులను తక్షణం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇది ప్రజాపాలన కాదు .. ప్రజలను పీడించే పాలన : సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిప్రొఫెసర్ హరగోపాల్ అరెస్టును మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఖండించారు. అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం మైలారంలో మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తుల నిరసనకు



మద్దతు తెలిపేందుకు వెళ్లిన ప్రొఫెసర్ హరగోపాల్, ఇతర ప్రజాసంఘాల నాయకులను అరెస్ట్ చేయడం కాంగ్రెస్ సర్కారు నియంతృత్వ పాలనకు నిదర్శనం అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన మేధావులు ఇప్పటికైనా భ్రమలు వీడాలని ఒక ప్రకటనలో సూచించారు.

## ఇజ్రాయెల్ నుంచి 90 మంది
# పాలస్తీనా ఖైదీలకు విముక్తి

15 నెలల పాటు కొనసాగిన యుద్ధానికి తాత్కాలిక విరమణ ఒప్పందం కుదరడంతో అటు ఇజ్రాయెల్ ఇటు హమాస్ తమ బందీలను విడుదల చేసే ఘట్టాన్ని ప్రారంభించాయి. ఈ విరమణ ఒప్పందం ఆదివారం ఉదయం నుంచి అమలు లోకి రావడంతో విధ్వంస యుద్ధానికి తెరపడుతుందన్న ఆశలు చిగురించాయి. రోమి గోనెన్( 24) , ఎమిలీ దామరి(28 ), దోరోన్ స్టీన్ బ్రెచర్ (31 )అనే ముగ్గురు మహిళా బందీలను హమాస్ ఆదివారం విడుదల చేసింది. వీరిలో దామరి తన చేయిని విజయచిహ్నంగా పైకెత్తి ఊపడం కనిపించింది. అక్టోబర్ 7న దాడిలో ఆమె రెండు వేళ్లు కోల్పోయినట్టు కుటుంబీకులు తెలిపారు., ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వారిని ఉద్దేశించి యావత్ దేశం మిమ్మల్ని అక్కున చేర్చుకుంటుందని భావోద్వేగంతో మాట్లాడేరు. ఏడు గంటల తరువాత మధ్యాహ్నం ఒంటిగంటకు ఇజ్రాయెల్ తమ జైళ్లలో ఉన్న 90 మంది పాలస్తీనియన్ ఖైదీలకు విముక్తి కల్పించింది.విడుదలైన 90 మంది పాలస్తీనా ఖైదీల్లో ఇజ్రాయెల్ బద్ధ విరోధి ఖలీనావిడుదలైన పాలస్తీనియన్ బందీల్లో ఇజ్రాయెల్‌కు బద్ధ విరోధి అయిన 62 ఏళ్ల ఖలీదా జర్రర్ ఉండడం విశేషం. 1970 లో ఇజ్రాయెల్‌పై దాడిలో ఆమె కీలక పాత్ర వహించారు. విడులైన పాలస్తీనా బందీలను రెడ్‌క్రాస్ సంస్థకు అప్పగించడంతో సోమవారం వారు ప్రత్యేక బస్సుల్లో గాజా స్ట్రిప్‌కు చేరుకున్నారు. వీరికి పాలస్తీనా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. వీరిని చూడడానికి భారీ సంఖ్యలో పాలస్తీనియన్లు



తరలి వచ్చారు. ఇన్నాళ్లూ ఇజ్రాయెల్ చెరలో ఉన్న తమ వారిని చూసుకుని కుటుంబ సభ్యులు కంటతడి పెట్టారు. ఒప్పందంలో భాగంగా తొలి విడతగా ఇజ్రాయెల్ 90 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. తర్వాత విడతల వారీగా మొత్తం 2000 మందిని విడిచిపెడుతుంది. హమాస్ కూడా ఇప్పటికే ముగ్గురిని విడుదల చేయగా, రానున్న ఆరు


మిగతా 2లో

ఎడిటోరియల్

# స్వాతంత్ర్య శతాబ్దికి అభివృద్ధి భారత్

భారత్ స్వాతంత్ర్యం సాధించి 2047 నాటికి నూరు సంవత్సరాలు అవుతుంది. స్వాతంత్ర్యానంతరం మన దేశం ఎన్నో రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించినా ఇంకా అనేక రంగాలలో దిగుమతులపై ఆధారపడవలసి వస్తోంది. మన కంటే ఏడాది తర్వాత విముక్తి పొందిన చైనా ఆర్థిక, వాణిజ్య రంగాలలో ఎంతో పురోగతి సాధించి రాజకీయంగా కూడా అమెరికా వంటి అగ్రదేశంతో పోటీపడుతూ ప్రాబల్యాన్ని విస్తరించుకుంటున్నది. మన పాలకులు కూడా చైనాను అనతి కాలంలో అధిగమిస్తామని అంటున్నారు గానీ తయారీ రంగంలో దిగుమతులపై ఆధారపడకుండా స్వావలంబన సాధనకు చేస్తున్న ప్రయత్నాలు ఇంకా సఫలీకృతం కాలేదు. భారత్‌లో తయారీ అనే ఆకర్షణీయమైన నినాదం ఇస్తున్నా ఆశించిన పురోగతిలేదు. ఇప్పటికీ చైనా తదితర దేశాల నుండి ఎలెక్ట్రిక్, ఎలక్ట్రానిక్, యంత్రాలు, మందులు, ఔషధాల తయారీలో వాడే పరికరాలను, పదార్థాలను దిగుమతి చేసుకుంటూనే వున్నాము. ఈ పూర్వరంగంలో 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మలచాలనే సంకల్పాన్ని ఏలికలు వ్యక్తం చేశారు. సమున్నత లక్ష్యం అభినందనీయమే. అయితే అందుకు ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ముఖ్యంగా వాణిజ్యం, సేద్యం, శాస్త్ర సాంకేతిక రంగాలలో అద్భుత ప్రగతిని సాధించవలసి ఉన్నది. మన ప్రభుత్వాలు, పాలకులకు దార్శనిక దృక్పథంతో ఆర్థిక, సామాజిక అభివృద్ధి, పర్యావరణ సుస్థిరత, సమ్మిళిత సుపరిపాలన అందించడం ఎంతో ముఖ్యం. దేశ ప్రజలకు ముఖ్యంగా మహిళలు, బాలబాలికలకు సరైన పోషకాహారం, స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్యను అందించడం, నమ్మకమైన ఆరోగ్య సంరక్షణను కల్పించాల్సి ఉంది. పేదలు, మహిళలు, యువత, రైతులే పేద కులాలని, వారి అభ్యున్నతే లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోడీ తరచూ వక్కాణిస్తుంటారు. అయితే వీరు గౌరవప్రదంగా జీవించగలిగే పరిస్థితులు ఉన్నాయా అనేదే ప్రశ్న. తన పదేళ్ల పాలనలో దేశంలో 25 కోట్ల మంది దారిద్ర్యరేఖను అధిగమించి మెరుగైన జీవితాలు గడుతున్నారని ప్రధాని మోడీ ప్రకటించారు.నీతిఆయోగ్ కూడా 24.82 కోట్ల మంది ప్రజలు దుర్భర జీవితాల నుండి మెరుగైన జీవిత ప్రమాణాలను సాధించినట్లు నీతిఆయోగ్ కూడా ధ్రువీకరించింది. జాతీయ బహువిధ దారిద్ర్య సూచిక, ఎన్ఎంపిఐ ఆధారంగా ఈ గణన జరిగింది. యుయుఎన్‌డిపి దారిద్ర్య గణనలో ప్రజారోగ్యం, పౌష్టికాహారం, శిశుమరణాలు, విద్య, పాఠశాల ఎన్నేళ్ళు చదివారు, హాజరు ఎలా వున్నది? వంటగ్యాస్, పారిశుద్ధ్యం, మంచినీరు, గృహవసతి, ఆస్తుల వంటి జీవన ప్రమాణాల ఆధారంగా వారు దారిద్ర్య రేఖను దాటారా లేదా అని నిర్ధారిస్తారు. నీతిఆయోగ్ బహుముఖ దారిద్ర్య సూచికల ఎన్ఎంపిఐ మేరకు తల్లుల ఆరోగ్యం, వారికి బ్యాంకు ఖాతాలున్నాయా లేదా అనే మరో రెండు అంశాలను చేర్చి, 12 అంశాల ప్రాతిపదికగా దారిద్ర్యాన్ని గణిస్తారు. సంప్రదాయకంగా గృహస్థుల ఆదాయం, వినియోగం ప్రాతిపదికగా జరిగే దారిద్ర్య గణన కంటే ఎన్ఎంపిఐ పద్ధతి మెరుగైనదని నీతిఆయోగ్ భావిస్తున్నది.ఆదాయం, వినియోగం ప్రాతిపదిక కంటే ఈ 12 సూచికల ఆధారంగా దారిద్ర్యాన్ని మదింపు పద్ధతి అనేది విస్తృత ప్రజా బాహళ్యపు స్థితిగతులను మెరుగుపరచగలిగితే అదే పద్ధతి మేలనే అభిప్రాయాలున్నాయి. ఇది ప్రధానంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి చేసే ఖర్చు లేదా పెట్టుబడిపై ఆధారపడి వుంటుంది. అయితే కుటుంబాల ఆదాయం ఎంత అనేదీ ముఖ్యమైనదే. మరుగుదొడ్ల వంటి పారిశుద్ధ్య సౌకర్యాలు, పిల్లలు పాఠశాలలకు వెళ్ళడం, ఆ కుటుంబాలకు బ్యాంకు ఖాతా ఉండటమూ ముఖ్యమే. నాణ్యమైన విద్యాసౌకర్యాలు లేకుంటే పిల్లలను పాఠశాలలకు పంపడం వల్ల ఆశించిన లక్ష్యం నెరవేరదు. నాణ్యత లేని విద్యా వ్యవస్థ నిరుద్యోగుల సంఖ్య పెంచుతుందే తప్ప ప్రయోజనం లేదు. అల్పాదాయ వర్గాలకు బతుకే కష్టమైనప్పుడు పొదుపు చేయగల మిగులు ఆదాయం లేకుండా బ్యాంకు ఖాతాలు ఉన్నా ఉపయోగం లేదు.కాగా విద్య, ఆరోగ్యం, వంటగ్యాస్ వంటి సౌకర్యాల కల్పన ద్వారా అమలు చేసే అభివృద్ధి నమూనా వల్ల ప్రజల ఆదాయాలు, జీవన నాణ్యత మెరుగుపడుతుందా అనేది మరో అంశం. ప్రజల ఆదాయ స్థాయిలను బట్టి దారిద్ర్య స్థాయిని లెక్కించే పద్ధతి బదులు దారిద్ర్యరేఖను అధిగమించిన వారి సంఖ్యను ఎక్కువ చేసి చూపడానికే ప్రభుత్వమే ఎన్ఎంపిఐ పద్ధతిని తీసుకొచ్చిందనే విమర్శలు గమనార్హం. కుటుంబాలకు దారిద్ర్యరేఖను అధిగమించడానికి అవసరమైన ఆదాయమూ, దేశంలో తీవ్రంగా ఉన్న నిరుద్యోగ సమస్య తీరినపుడే, కార్మికులు, ఉద్యోగుల నిజ వేతన స్థాయిలను పరిగణనలోకి తీసుకుని ప్రజల సాధకబాధకాలను పరిష్కరించినపుడే, ప్రజల ఆర్థిక, సామాజిక, బౌద్ధిక స్థాయిలు మెరుగైనపుడే, జీవన నాణ్యతలు మెరుగుపడినపుడే, అంతర్జాతీయ స్థాయిలో మన యువత పోటీలో నిలిచి అందరికన్నా మిన్నగా ప్రతిభా సామర్థ్యాలను ప్రదర్శించినపుడే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగగలుగుతుంది. ప్రజల నిజ ఆదాయాలు పెరిగినపుడే అది సాధ్యం.భారత్‌లో ఇప్పటికీ దారిద్ర్యరేఖకు దిగువన దుర్భర జీవితం గడుపుతున్న వారి సంఖ్య 16 కోట్ల వరకు ఉన్నట్లు ప్రపంచ బ్యాంకు అంచనా. 2017 నాటికి దేశంలో తలసరి ఆదాయం 2.15 డాలర్లుగా ఉన్నవారి కొనుగోలు శక్తి ప్రాతిపదికగా తీసుకుని ప్రపంచ బ్యాంకు ఈ నిర్ధారణకు వచ్చింది. వీరంతా ఆదాయ, వినియోగాలను బట్టి గాని లేదా ఎన్ఎంపిఐ ప్రాతిపదికగా ఏతీరున లెక్కించినా దారిద్ర్యం నుండి బయటపడినప్పుడే భారత్‌లో రామరాజ్యం వచ్చిందనుకోవడానికి ఆస్కారం ఉంటుంది. ఈ పేదల్లో అత్యధికులు పల్లెల్లో ఉంటూ సేద్యం, వ్యవసాయేతర పనుల ద్వారా కుటుంబ పోషణ చేసుకుంటున్నారు. అధికారం నెరపిన యుపిఎ, ఎన్‌డిఎ ప్రభుత్వాల హయాంలో ఈ పేదల స్థితిగతులు మెరుగుపడ్డాయా అని పరిశీలించాల్సి వుంది. 2004 నుండి 2009 వరకు దేశాన్ని ఏలిన యుపిఎ 1 ప్రభుత్వ హయాంలో కూలీ ఏటా 0.2 % పెరగ్గా, వ్యవసాయేతర వేతనాలు 0.9% తగ్గినట్లు ఆర్థిక నిపుణుల అంచనా. కాగా యుపిఎ 2 ప్రభుత్వం అధికారంలో ఉన్న 2009-14 కాలంలో వ్యవసాయ వేతనాలు 8.6 %, వ్యవసాయేతర వేతనాలు 6.9% పెరిగినట్లు అధ్యయనాల్లో వెల్లడైంది. నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారానికి వచ్చిన ఎన్‌డిఎ 1 కాలంలో 2014 19 మధ్య ఏటా వ్యవసాయేతర వేతనాలు 3% తగ్గినట్లు తేలింది. ఎన్‌డిఎ 2 హయాంలో 2019- 24 మధ్య సేద్యపురంగ నిజ వేతనాలు 0.6%, గ్రామీణ వ్యవసాయేతర వేతనాలు కరోనా మహమ్మారి ప్రబలిన కారణంగా 1.4 శాతం తగ్గినట్లు వెల్లడైంది. మన దేశంలో 1951 నాటికి దాదాపు 70% మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవించేవారు. 2011 నాటికి వ్యవసాయంపై ఆధారపడి జీవించే వారి సంఖ్య 55 శాతానికి తగ్గినట్లు గణాంకాలు ఘోషిస్తున్నాయి. అయితే సేద్యంపై ఆధారపడి బతికే వారి సంఖ్య 2019 నాటికి 42.5 శాతానికి తగ్గడం గమనార్హం. అయితే 2019- 20లలో దేశంలో కరోనా మహమ్మారి ప్రబలి లాక్‌డౌన్లు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థల మూసివేత వల్ల నగరాలు, పట్టణాలలో పని చేస్తున్న లక్షలాది మంది వలస కార్మికులు బతికే దారి కానక మండుటెండల్లో కాలి నడకన పల్లెబాట పట్టారు. ఆ సంక్లిష్ట సమయంలో వారికి పని కల్పించి పొట్ట పోసుకోవడానికి ఆస్కారమిచ్చి నీడ కల్పించింది వ్యవసాయ రంగమే.ఈ సంవత్సరాలలో మళ్లీ సేద్యపు రంగంపై ఆధారపడి జీవించే వారి సంఖ్య 2019లో 45.6 శాతానికి, 2020లో 46.5 శాతానికి పెరిగింది. 2021లో వారి సంఖ్య 45.5 శాతానికి తగ్గింది. ఎన్‌డిఎ 2 హయాంలో పల్లెల్లో కూలీల లభ్యత పెరిగినందున నిజ వేతనాలు తగ్గాయని అంచనా. యుపిఎ ప్రభుత్వ పదేళ్ల పాలనలో నిరుద్యోగిత రేటు 8.4%, ప్రధాని నరేంద్ర మోడీ పదేళ్ల పాలనలో 7.9 శాతం ఉన్నట్లు అంతర్జాతీయ కార్మిక సంస్థ గణాంకాలను బట్టి తెలుస్తోంది.

# జనవరి 26 జాతీయ పండగేనా!




26 జనవరి అనగానే పిల్లల్లో ఒక ఆనందం. చక్కని స్కూలు డ్రెస్‌లు వేసుకొని ఉదయం 5 గం?లకే తయారై స్కూలుకు పరిగెత్తాలని ఉత్సాహం. స్కూలు నుండి రెండు వరుసలుగా బారులు తీరి జెండాలు చేతబట్టి ఊరేగింపుగా బయలుదేరడం, 'భారత మాతాకి జై', 'భారత రాజ్యాంగానికి జై' అంటూ నినాదాలతో ఉత్సాహంగా సాగిపోతుంటారు. అందరికీ ఇది చిన్ననాటి ఉత్సాహవంతమైన జ్ఞాపకం. 26 జనవరి ప్రాధాన్యత ఏమిటో అప్పుడు అర్థం కాలేదు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన పరిపాలన, మన న్యాయ వ్యవస్థ, మన రాజకీయ ప్రతినిధులు, చట్టసభలు ఎలా ఉండాలో పౌరుల హక్కులు, బాధ్యతలు ఏమిటో అని నిర్ణయించుకొని అమలులోకి తెచ్చుకున్న రోజు జనవరి 26, 1950. స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవం, అందరికీ ఒకే ఓటు, కుల వివక్ష, మత వివక్ష, ప్రాంతీయ వివక్ష, జాతుల వివక్ష మొదలైనవాటన్నిటినీ తొలగించుకొని నూతన సమాజంగా రూపుదిద్దుకోవడానికి రాజ్యాంగబద్ధంగా కృషి చేయాలని నిర్ణయించుకున్న రోజు. అలా ఇవాళ అందరం సమస్త హక్కులు కోరడానికి, కుల వివక్ష, వర్గ వివక్ష, వర్ణ వివక్ష, మత వివక్షలకు వ్యతిరేకంగా ఉద్యమించడానికి భారత రాజ్యాంగమే పునాది.ఇలా 26 జనవరి 1950 నుండి భారత రాజ్యాంగం ఛత్రఛాయలో భారత ప్రజలు జీవిస్తున్నారు. అందువల్ల పౌరులందరూ రాజ్యాంగాన్ని తెలుసుకోవాలి, అర్థం చేసుకోవాలి. తమ హక్కులేమిటో, కర్తవ్యాలేమిటో తెలుసుకోవడం అవసరం.భారత రాజ్యాంగంలో మొత్తం 395 ఆర్టికల్స్ ఉన్నాయి. ఇందులో ప్రతి ఒక్కరికీ అవసరమైనవి సంక్షిప్తంగా పేర్కొన్నాను. ప్రభుత్వాలు ఎలా ఏర్పడుతున్నాయి? ఎలా పని చేస్తున్నాయి? ఓటు హక్కు ద్వారానే ఈ మొత్తం పరిపాలన వ్యవస్థ ఎలా నిర్దేశించబడుతున్నదో రాజ్యాం గం చదివితే తెలుస్తుంది. ప్రజా ప్రతినిధులను రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, లోక్‌సభ, శాసనసభ సభ్యులను, సర్పంచ్ దాకా మొదలైన అందరినీ కనిపెంచుతున్న తల్లిదండ్రులు పౌరులే అనే విషయం అర్థం చేసుకోవాలి.రాజ్యాంగాన్ని మనం కరదీపికగా ఈ సమాజాన్ని సామాజిక సంస్కరణ, ఆధునిక అభివృద్ధిని, అందులో సమానమైన వాటాను సాధించుకోవడం అవసరం. అడగనిదే అమ్మైనా పెట్టదు. అంగట్లో ఉన్నంత మాత్రాన అన్ని మన నోట్లోకిరావు. రాజ్యాంగంలో ఉన్నంత మాత్రాన మనకు అందుబాటులోకి రావు. మనం వాటి కోసం డిమాండు చేసి, ఉద్యమించి సాధించుకున్నప్పుడే మన అందుబాటులోకి వస్తాయి. ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలోనే మన వివేచన, దక్షత, సామర్థ్యం దాగి ఉంది. మనం ఎలాంటి వారిని ఎన్నుకుంటే అలాంటి పరిపాలనే ఉంటుంది. ఎన్నికల ప్రణాళికలో ఎన్నో చెప్తారు. వాటిని ఆచరించకపోవచ్చు. అందువల్ల వాటి కోసం ఉద్యమించడం అవసరం. అందుకు రాజ్యాంగంలోని హక్కులేమిటో తెలుసుకోవడం అవసరం. ప్రతి ఒక్కరికీ అవసరమైన మేరకు ఈ చిన్న పుస్తకంలో పొందుపరిచాను. బిసి కమిషన్ ఛైర్మన్‌గా రాసిన 'బిసి నోట్‌బుక్' నుండి ముఖ్యమైన అంశాలను సంక్షిప్తీకరించి పొందుపరచడం జరిగింది.భారత రాజ్యాంగం విశిష్టతను ఒబిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు సరిగ్గా గుర్తించడం లేదు. భారత రాజ్యాంగం మనుషులందరినీ సమానం చేసింది. 'వన్ మ్యాన్ వన్ వాల్యూ, వన్ ఓట్' (ప్రతి మనిషికి ఒకే విలువ, ఒకే ఓటు) అని స్థిరపర్చింది. 26 జనవరి 1950 నుంచి భారత రాజ్యాంగం ద్వారా ఇది తాత్విక భూమికగా నిలిచింది. దాంతో రాజ్యాంగబద్ధంగా మనుషులందరూ సమానమయ్యారు. అంతకు ముందు మనుషులందరూ సమానులు కారు. విభిన్న కులాలుగా, వర్ణాలుగా, వర్గాలుగా, తెగలుగా, జాతులుగా అనేక అసమానతలకు, వివక్షలకు, వెలివేత లకు, పీడనలకు, అణచివేతలకు గురయ్యే తత్వశాస్త్రాలు, పురాణ ఇతిహాసాలు, మనుస్మృతి, బ్రాహ్మణీయ శాస్త్రాలు, రామాయణం, మహాభారతాలు మొదలైనవి వర్ణ, కుల వ్యవస్థల అసమానతలకు పునాదిగా నిలిచాయి. వాటన్నిటినీ పూర్వపక్షం చేస్తూ ఆధునిక సమాజ నిర్మాణం కోసం భారత రాజ్యాంగం ప్రపంచంలో ఒక గొప్ప రాజ్యాంగంగా ముందుకు వచ్చిన రోజు 26 జనవరి 1950. పరస్పరం అంగీకారంతో సాధించిన విజయాలే భారత రాజ్యాంగం. అందులో వాయిస్ గ్రూపుగా ఉన్నవారు, అందులో లేనివారిని కూడా పట్టించుకున్నారు. మహిళలు, బాలలు లేకపోయినప్పటికీ వారి గురించి పట్టించుకున్నారు. ఒబిసిలు బలమైన వాయిస్ ఇవ్వగలిగినవారు ఎవరూ లేకపోయినప్పటికీ అనేక ఆర్టికల్స్‌ను చేర్చి రక్షణను కల్పించారు. తర్వాత తీసుకోవాల్సిన చర్చల కోసం అవకాశమిచ్చారు. చర్యల కోసం, చట్టాల కోసం అవకాశాలిచ్చారు. అందరినీ ఒప్పించిన రాజ్యాంగం అన్నింటికన్నా గొప్పది. ఆచరణలో ఉన్నది.'వన్ మ్యాన్ వన్ వాల్యూ, వన్ ఓట్' (ప్రతి మనిషికీ ఒకే విలువ. ఒకే ఓటు) అనేది ఎంత గొప్ప తాత్వికతో నేను అనేక తాత్విక గ్రంథాల్లో, రచనల్లో, ప్రసంగాల్లో వివరించాను. దీన్ని బలంగా జీవితమంతా సమస్త రంగాల్లోకి విస్తరింపజేసిన దార్శనికుడు డా. బి.ఆర్. అంబేడ్కర్. వేల యేళ్ళుగా ఎందరో తత్వవేత్తలు ఎన్నో సిద్ధాంతాలు చేశారు. వాటన్నిటి కన్నా అత్యంత వాస్తవికమైన అత్యున్నత తాత్వికత. అది రాజ్యాంగబద్ధమైంది. అన్నిటికీ భూమికగా నిలిచింది. దీని ప్రాధాన్యతను బిసి, ఎస్‌సి, ఎస్‌టిలు, మహిళలు గుర్తించాలి. ఇతర దేశాల్లో అనేక ఉద్యమాల తర్వాత సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించబడింది. మహిళలకు ఎంతో ఆలస్యంగా ఓటు హక్కు కల్పించారు.

స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం. సామాజిక న్యాయం ద్వారా సామాజిక మార్పు. సమస్త అసమానతలు, వివక్షలు, దోపిడీల నిర్మూలన. కుల నిర్మూలన, స్త్రీల సమానత్వం, స్టేట్ సోషలిజం, భూమిని, పరిశ్రమలను, బ్యాంకులను, ఇన్సూరెన్స్ కంపెనీలను జాతీయం చేయడం, ప్రభుత్వ ఉద్యోగ, విద్యారంగాలలో వెనుకబడిన సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు, విద్య ప్రాముఖ్యత, మానవీయ విలువలు, ప్రపంచ స్థాయిలో భారత దేశం పునర్నిర్మాణం, రాజ్యాంగ నిర్మాణ పరంగా డా. బి.ఆర్. అంబేద్కర్ రుణం భారత జాతి తీర్చుకోలేనిదని ప్రథమ రాష్ట్రపతి డా. బాబూ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ హిందూ సమాజంలోని కుల, మత, ఆర్థిక దోపిడీ శక్తుల పాలిట విప్లవానికి ప్రతీక అని భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేర్కొన్నారు.

'లార్డ్ మౌంట్ బాటన్ ప్రణాళిక' భారత దేశ విభజనకు ఆధారం అని చెప్పవచ్చు.ఈ ప్రణాళిక ప్రకారం బ్రిటిషు పార్లమెంట్ భారత స్వాతంత్ర్య చట్టాన్ని 1947 జులై 5, ఆమోదించింది. ఇది 1947 జులై 18న బ్రిటీషు రాజరికం ఆమోదాన్ని పొందింది. ఈ చట్టం 1947 ఆగస్టు 15 నుంచి అమలులోకి వచ్చింది. భారత స్వాతంత్ర్య చట్టాన్ని పురస్కరించుకొని, ఇండియా, పాకిస్థాన్ అనే రెండు స్వతంత్ర దేశాలు అవతరించాయి. భారత రాజ్యాంగం సుదీర్ఘమైనది. భారత రాజ్యాంగంలో శాసన నిర్మాణ, పరిపాలన, ఆర్థిక సంబంధాలు కేంద్ర, రాష్ట్రాల మధ్య ఎలా ఉండాలో వివరించారు.డా. బి.ఆర్. అంబేద్కర్ డ్రాఫ్ట్ కమిటీ ఛైర్మన్‌గా 1948, జనవరి నెలలో రాజ్యాంగం తొలి ముసాయిదా ప్రతి (చిత్తు ప్రతి) విడుదల అయింది. ఆ చిత్తు ముసాయిదాకు వివిధ వర్గాల నుండి, ప్రజల నుండి 7,635 సవరణలు వచ్చాయి. వాటిలో 2,473 సవరణలపై ఉప సంఘం చర్చించింది. 26 నవంబర్, 1949న నూతన రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. తొలి రాజ్యాంగ ప్రతిపై 24 జనవరి 1950 తేదీన 284 మంది రాజ్యాంగ పరిషత్ సభ్యులు సంతకాలు చేశారు. అలా నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం. 1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమలులోకి వచ్చింది. అదే గణతంత్ర దినం అనే రిపబ్లిక్‌డే.

# బాలికను ఎదగనిద్దాం



మనిషి జీవితంలో బాల్యం ఎంతో మధురమైనది. స్వేచ్ఛగా జీవించి, ఎదిగే హక్కు, బాలుడితో పాటు బాలికకు ఉంది. కానీ, ఇది ఆచరణలో అమలు కావడం లేదు. తల్లి గర్భంలో నలుసుగా పడింది మొదలు మన దేశంలో ఆడబిడ్డ ఎదుర్కొంటున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా బాలికల పట్ల కొనసాగుతున్న వివక్షతను తొలగించి , వారి సమగ్రాభివృద్దే లక్ష్యంగా 2009 నుంచి ప్రతి ఏటా జనవరి 24 న జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటున్నాము. ఇదే రోజు భారత మొదటి మహిళా ప్రధాని ఇందిరగాంధీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ చారిత్రక ఘట్టాన్ని మన దేశంలో మహిళా సాధికారతకు చిహ్నంగా చూడడం ఒక ఆనవాయితీగా వస్తుంది.దేశంలోని బాలిలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించి, తగిన అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం జనవరి 24న కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ చొరవతో జాతీయ బాలికా దినోత్సవాన్ని పాటిస్తూ వస్తున్నారు. బాలికల హక్కులపై అవగాహన కల్పించడం, బాలికా విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారాలకు ప్రాముఖ్యం ఇవ్వడం కూడా బాలికా దినోత్సవం లక్ష్యాలు. నేటి ఆధునిక యుగంలో బాలికలు అమ్మ గర్భంలో నుంచే వివక్షకు గురవుతున్నారు. మన దేశంలో గుళ్ళో దేవత పూజలు, ఇంట్లో బాలికపై వివక్ష సంస్కృతి తరతరాల నుంచి కొనసాగుతుంది. ఈ సమస్య ఇలాగే కొనసాగితే ఎన్నో విపరీత పరిణామాలకు, సాంఘిక ఉత్పాతాలకు దారి తీస్తుందని పలు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. మగపిల్లవాడు వంశోద్ధారకుడనే సామాజిక అపోహల వల్ల మగపిల్లలకు ప్రాధాన్యత పెరిగి లింగ నిష్పత్తి గాడి తప్పుతుంది.2001 జనాభా లెక్కలు ప్రకారం జాతీయ స్థాయిలో బాలబాలికల లింగ నిష్పత్తి 1000: 927 కాగా%ొా% అది 2011 నాటికి 1000:914 పడిపోయింది. ఈ విషయంపై సామాజిక అవగాహన పెంచి పీడన నుంచి బాలికలకు విముక్తి కల్పించేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ఆశించిన ఫలితం దక్కడం లేదు. లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణహత్యలు చాప కింద నీరులా కొనసాగుతున్నాయి. తద్వారా జన్మనిచ్చే మహిళే జన్మ హక్కును కోల్పోవడం జరుగుతుంది. పేదరికం, నిరక్షరాస్యత, బాల్య వివాహాలు, అక్రమ రవాణా బాలిక సాధికారతకి గొడ్డలిపెట్టుగా మారాయి. నేడు బాలికల రక్షణ కూడా ప్రశ్నార్థకంగా మారుంది. అత్యాచారాలకు, లైంగిక వేధింపులకు బలవుతున్నారు. ఇటీవల చిన్నారులపై లైంగిక నేరాల నిరోధక చట్టం (పాక్సో) కింద కేసులు పెరగడం ఆందోళన కలిగిస్తుంది.

పలువురు భారతీయ మహిళలు ప్రపంచ నాయకులుగా విభిన్న రంగాలలో శక్తివంతమైన పాత్ర పోషిస్తున్నారు. అయినప్పటికీ దేశంలోని చాలా మంది మహిళలు, బాలికలు లోతుగా పాతుకుపోయిన పితృస్వామ్య అభిప్రాయాలు, నిబంధనలు, సంప్రదాయాల నుంచి విముక్తి కాలేకపోతున్నారని యునెస్కో స్పష్టం చేసింది. తద్వారా తమ హక్కులను పూర్తిగా అనుభవించలేకపోతున్నారని పేర్కొన్నది.

బాలబాలికల సాధికారతకు సమానంగా మద్దతు ఇస్తే తప్ప భారతదేశం పూర్తిగా అభివృద్ధి చెందదని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో బాలికల హక్కులను కాపాడటంలో మొదట బాలికా విద్యను ప్రోత్సహించాలి. ఇది సమాజంలో అసమానతలను తగ్గిస్తుంది. దీనికై జాతీయ విద్యా విధానం- 2020లో బాలిక అభివృద్ధికి లింగ సమ్మిళిత నిధి)ని ప్రవేశపెట్టింది. ఇది నాణ్యమైన, సమానత్వంతో కూడిన విద్యను అందించడంలో ఎంతో తోడ్పడుతుంది. బాలికా సంక్షేమం నిధులతో ముడిపడి ఉంది. ఇప్పటివరకు వారికోసం పలు పథకాలు ప్రవేశ పెట్టినప్పటికి అమలుకు నిధులు సమస్య వెంటాడుతుంది. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలిక అభివృద్ధి పట్ల ప్రత్యేక చొరవ చూపాలి. బేటీ బచావో- బేటి పడావో ప్రభుత్వ నినాదమే కాదు మన అందరి నినాదం కావాలి. పౌర సంస్థలు, ప్రభుత్వం వారి హక్కుల పట్ల అవగాహన కల్పిస్తూ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలి. తల్లిదండ్రులు ఆడపిల్లలను సంస్కృతి, సంప్రదాయాల పరిధిలో బంధించి వారి సాధికారతను దెబ్బ తీయవద్దు. అబ్బాయిలతో సమానంగా విద్యావకాశాలను కల్పించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలి.

అప్పుడే ఆడపిల్లల పట్ల వివక్ష తొలిగిపోయి రాజ్యాంగం సూచించిన లింగ సమానత్వం సాధ్యమవుతుంది.దేశంలోనే మొదటిసారి బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలు బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేశాయి. వారి ఎదుగుదలకు దోహదపడ్డాయి. తల్లిదండ్రులకు ఆడపిల్లలంటే భారం కాదని, వారి పట్ల సానుకూల దృక్పథం కనబరిచేలా ఈ పథకం ఉపకరించింది. అంతేకాకుండా బాలిక విద్య కోసం ప్రత్యేక గురుకులాలను సైతం ఏర్పాటుచేశారు. తద్వారా అనేక మంది బాలికలు ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి ఉన్నత చదువులు చదివి రాణిస్తున్నారు. నేడు తక్షణమే బాలికలు, స్త్రీలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టాలి. బాలికలకు సమాజంలో రక్షణ ఉందనే నమ్మకాన్ని కల్పించే బాధ్యత ప్రభుత్వం, పౌర సమాజం తీసుకోవాలి. అందుకే ఆడపిల్లని బతకనిద్దాం, చదవనిద్దాం. ఎదగనిద్దాం అనే నినాదంతో ముందుకెళ్లాలి.

# ఏజెన్సీ ప్రాంతంలోని గౌడుల సమస్యలు పరిష్కరించాలని పంచాయతీరాజ్ శాఖ.

**సత్యమేవ జయతే – ములుగు ములుగు :** మంత్రివర్యులు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క గారికి వినతి పత్రం సమర్పించిన గౌడ జేఏసీ గౌడ్ ఐక్యవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది ములుగు జిల్లా కేంద్రంలోని క్యాంప్ ఆఫీస్ లో ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు మంత్రివర్యులు సీతక్క గారిని కలిసి గౌడ ఏజెన్సీ ప్రాంతంలోని సమస్యలపై చర్చించిన గౌడ జేఏసీ గౌడ్ ఐక్యవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ అనంతరం ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని గౌడ సూసైడ్ ల పునరుద్ధరణ కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చిన మంత్రివర్యులు సీతక్క వాస్తవం సొసైటీలు పునరుద్ధరణ కోసం తప్పకుండా పని చేస్తానని మంత్రివర్యులు సీతక్క గారు అన్నారు ఏజెన్సీలో గౌడులను ఎస్టీలుగా గుర్తించాలని ముంజల అన్నారు 1950 రాజ్యాంగం ఆర్టికల్ 342 ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడులను ఎస్టీలుగా గుర్తించాలని ఆయన అన్నారు ములుగు జిల్లా కేంద్రంలో గౌడ కమ్యూనిటీ భవనం నిర్మించాలని ముంజల అన్నారు ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం జిల్లా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు ఈ



కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ గౌడ జేఏసీ ములుగు జిల్లా నాయకులు అంతటి రమేష్ గౌడ్ ఓడ రాజు గౌడ్ బండి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ పలకరింపు మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతే నారాయణఖేడ్** సిర్గాపూర్ మండలం పోచపూర్ గ్రామంలో పుట్టు వెంట్రుకల కార్యక్రమానికి వెళ్లిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆ గ్రామంలోని అబ్దుల్ నజీర్ మనుమని పుట్టు వెంట్రుకల కార్యక్రమానికి హాజరై చిన్నారుని ఆశీర్వదించడం జరిగింది.ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆత్మీయంగా పలకరించి వారితో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం అందరం కలిసికట్టుగా పనిచేసి ఎక్కువ స్థాయిలో సర్పంచ్,ఎంపిటిసి స్థానాలు గెలుచుకోవాలని దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు శంకర్, మారుతి, నారాయణ, వీరయ్య, అంజయ్య, కృష్ణ గౌడ్, విట్టల్, బసవరాజ్, సాయిలు, అంజయ్య, లక్ష్మయ్య, చిన్న బసవరాజ్, రాజు తదితరులు ఉన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఖేడ్



**సత్యమేవజయతే నారాయణఖేడ్**

శంకరంపేట్ మండల పరిధిలోని బుజరాన్ పల్లి గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజిస్ నిధుల ద్వారా 8 లక్షల రూపాయలతో సిసి రోడ్డు మరియు సిసి మురికి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్,నారాగౌడ్, సంగమేశ్వర్ సెట్, పెరుమాళ్ గౌడ్,మాజీ సర్పంచ్ విఠల్ , మహిళా కాంగ్రెస్ నాయకురాలు భవాని,విజయ్,శ్రీనివాస్,మరియు బుజీరాన్ పల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కుల వృత్తులు వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం నారాయణఖేడ్ శాసనసభ్యులు



**సత్యమేవజయతేనారాయణఖేడ్** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని ఎమ్మెల్యే నివాసంలో ఈరోజు సిడ్బీ,అప్మాస్,కేవిక్ సహకారంతో నారాయణఖేడ్ బ్లాక్ లో కుమ్మరి కళాకారులను గుర్తించి వారికి నూతన పద్దతిలో లాభసాటిగా ఉండేటట్లు శిక్షణ మరియు పనిముట్లు మరియు సర్టిఫికెట్ లను 20 యూనిట్లు నారాయణఖేడ్ నియోజకవర్గంనికి రాగ అందులో మొదటగా సంజీవన్ రావు పెట్ గ్రామానికి 10 మరియు నిజాంపెట్ గ్రామానికి 10 మంది లబ్ధిదారులను గుర్తించి వారికి అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పి.సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు లింగా రెడ్డి మాజీ ఎంపీటీసీ,రాధ కిషన్ సెట్,రాజు,శంకర్ మరియు కుమ్మరి సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతేనారాయణఖేడ్**కల్హేర్ మండలం బిబిపేట్ గ్రామానికి చెందిన బండారి యేసయ్య కూతురి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు గ్రామ పార్టీ అధ్యక్షులు మారేపు సాయిలు,బాల్ రెడ్డి,నారాయణ రెడ్డి, లక్ష్మణ్,బాబు,అంజయ్య,దేవ రెడ్డి,వెంకట్ రెడ్డి,ఖాదర్ సాబ్ తదితరులు ఉన్నారు.

## ప్రధానోపాధ్యాయులపై దాడి నల్ల బ్యాడ్జీలతో నిరసన.




**సత్యమేవ జయతే న్యూస్/నర్సాపూర్**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, పై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రంలో అన్ని ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ నర్సాపూర్, మండలం నర్సాపూర్ నందు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్య నాయక్ పి ఆర్ టి యు టి ఎస్ మెదక్ జిల్లా మాట్లాడుతూ..

ఉపాధ్యాయులు సమాజంలో మార్గదర్శకులుగా ఉంటారని, విద్యార్థులకు విద్యాభివృద్ధిలో కృషి చేస్తూ ఉంటారని, సమాజంలోని రుగ్మతలను నిర్మూలించుటలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని తెలిపారు.కొందరు ఉపాధ్యాయులను మానసికంగా వేధించటం శారీరకంగా హింసించడం సరి అయింది కాదని, శ్రీ రాములు ప్ర.ఉ గారి పై జరిగిన దాడిని సంఘ పక్షాన పూర్తిగా ఖండిస్తున్నామని, సమిష్టిగా ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు నేడు ప్రతి పాఠశాలలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్నామని, ప్రభుత్వం బాధ్యులను గుర్తించి తగు చర్యలు తీసుకొని ఉపాధ్యాయులకు మనో ధైర్యాన్ని అందించాలని కోరారు.కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు విట్టల్, మరియు పి ఆర్ టి యు టీఎస్, రాష్ట్ర బాధ్యులు వీరేశం, శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, బాలకిషన్, కీరు రాథోడ్ , జిల్లా ప్రతినిధులు సుచరిత, పుష్పలత, లక్ష్మి నాగవేణి, సునీత శంషాద్ బేగం, హేమలత మరియు ఇందిరా మరియు ఉన్నత పాఠశాల నర్సాపూర్ ఉపాధ్యాయ బృందం పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పోరాటం కాదు..! ఆరాటం..!!



**సత్యమేవ జయతే –**

నాయకులు ఏం మాట్లాడినా “వార్త”లే! ప్రజలు ఏం మాట్లాడినా “కేసు”లే!!
నాయకులు చెప్పింది వేదం!
ప్రజలు చెప్పింది వాదం!!
నాయకుల ప్రదర్శన ఓట్లకోసమే!
ప్రజల ప్రదర్శన న్యాయం కోసం!!
నాయకులు రోడ్డెక్కేది స్వలాభం కోసం!
ప్రజలు రోడ్డెక్కేది కడుపుకోసం!!
నాయకులు నడిచేది వారిని చూపించుకోవడం కోసం!
ప్రజలునడిచేది మంచి పాలన కోసం!!
నాయకులు పోరాటం ఆరాటానికి ముగింపు ఉంటుంది! ప్రజల పోరాటానికి ముగింపు ఉండదు!!
నాయకులు చేసేది రాజకీయం!
ప్రజలు చేసేది ప్రజాపోరాటం!!
అన్యాయపు నాయకులకు సిగ్గులేదు!
వారివెంట తిరిగేవారికి బుద్ధిరాదు!!
సమాజంలో యువత
రాజకీయాల్లోకి రావాలి!
యువత ప్రపంచాన్ని ఏలాలి!!



బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ గారు ఈరోజు రేగులగూడ గ్రామాన్ని సందర్శించడం జరిగింది.
కాగజ్ నగర్ పట్టణానికి కేవలం 4కేయం దూరంలో ఉన్న గిరిజన గ్రామం ప్రజలతో మాట్లాడారు.
సత్యమేవ జయతే – సిర్పూర్ కాగజ్ నగర్
ఇతర స్తానిక సమస్యలు మరియు త్రాగునీరు ప్రధాన సమస్యగా అని తెలుసుకున్న అనంతరం సంబధిత అధికారులతో మాట్లాడి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.
గతంలో మిషన్ భగీరథ నీళ్లు గతంలో వచ్చేవి
గత సంవత్సరం నుండి అవి కూడా రావడం లేదని తెలిపారు
స్థానిక ఎంఎల్ఏ గెలిచిన తరువాత తమ గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడలేదు అని వాపోయారు.
త్వరలోనే గ్రామానికి త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ఆధర్య పడవద్దు అని హామీ ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో నాయకులు కొండా రామ్ ప్రసాద్, ఆవుల రాజ్ కుమార్, బండి వాసు, డా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆర్మీ కిషోర్, కార్తీక్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీల రాజకీయ యుద్ధబేరి హాలో బీసీ ఛలో వరంగల్

## మార్నింగ్ వాక్ లో యం.ఎల్.సి తీన్మార్ మల్లన్న, వట్టె జానయ్య యాదవ్



**సత్యమేవ జయతే – వరంగల్**

వరంగల్ లోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రాంగణం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో ఫిబ్రవరి 2న జరగబోయే బీసీల రాజకీయ యుద్ధబేరి హాలో బీసీ ఛలో వరంగల్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మార్నింగ్ వాక్ లో వట్టె జానయ్య యాదవ్ గారు మాట్లాడుతూ..రాజ్యాధికారం లో మన యొక్క పాత్ర ను వివరించడం జరిగింది, బీసీలు అధికారం సాధించాలంటే మన జాతులన్నీ ఐక్యం కావాలన్నారు,మనం ఎక్కడున్నా మన వాదాన్ని మాత్రం మరవద్దు అని,ఫిబ్రవరి 2న వరంగల్ లో జరగబోయే బీసీల యుద్ధ భేరి కి ఉప్పెన ల కదలి వచ్చి మన బీసీల యొక్క చైతన్యాన్ని చాటాలి అన్నారు ఈకార్యక్రమంలో సూర్యారావు గారు, ప్రవీణ్, దేవేందర్,రజిని, మరియు స్థానిక బీసీ నాయకులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ప్రభుత్వ విప్



**సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల : వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత రెండు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీల బహుమతుల ప్రధానోత్సవంలో ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈ పోటీలలో మొదటి స్థానంలో నూకలమర్రి, రెండవ స్థానంలో చెక్కపల్లి, మూడవ స్థానంలో అనుపురం, నాలుగవ స్థానంలో మానాల విజయం సాధించగా ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు...

# నల్ల బ్యాడ్జిలతో ఉపాధ్యాయుల నిరసన

**సత్యమేవజయతే నారాయణఖేడ్** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. రాములుపై దాడిని నిరసిస్తూ సోమవారం నారాయణఖేడ్ పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల పిలుపుమేరకు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఆర్ టియు,యుటిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు హనుమయ్య టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞాన మంజరిలు మాట్లాడుతూ..గత నెల 21న తుక్కుగూడ పాఠశాల ఆవరణలో 8వ తరగతి విద్యార్థులకు బోధన చేస్తున్న క్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాములు మోకాలు పొరపాటున అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థికి తగిలింది అన్నారు.అకారణంగా 23వ తేదీన ఉదయం 11 గంటల సమయంలో పాఠశాలతో ఏమాత్రం సంబంధంలేని భక్తుల ముసుగులో ఉన్న కొందరు వ్యక్తులు సుమారు 50 మంది పాఠశాలలోకి చొరబడి హెచ్.ఎం.రాములుపై దాడి చేసి,అసభ్యకర పదజాలంతో దూషించటంతో పాటు విచక్షణారహితంగా కొట్టారు అన్నారు.ఆయన దుస్తులను చింపివేయడమే కాకుండా విద్యార్థి కాళు మొక్కించి అవమానించారు అన్నారు.ప్రధానోపాధ్యాయుని విధులకు ఆటంకం కల్పించడమే కాకుండా పాఠశాల కార్యాలయంలో ఉన్న ఫర్నిచర్ అంతా ధ్వంసం చేశారని పేర్కొన్నారు.దాడి జరిగిన రోజు ప్రధానోపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేశారని,దాడి చేసిన వారు ప్రధానోపాధ్యాయున్ని బెదిరించి ఫిర్యాదును వెనక్కి తీసుకునేటట్లు చేశారు అన్నారు.తిరిగి గత నెల 29న పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి నెల రోజులు అవుతున్న ఇప్పటివరకు



నిందితులపై కేసు నమోదు చేయడం కానీ నిందితులను అరెస్టు చేయడం కానీ ఇంతవరకు పోలీసులు చేయలేరు అన్నారు.ఇలాంటి సంఘటనలు ఉపాధ్యాయులు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయని, పాఠశాలల్లో ప్రశాంత వాతావరణంను భగ్నం చేస్తున్నాయి కాబట్టి పాఠశాలల్లో ఉపాధ్యాయులపై అరాచక శక్తుల దాడులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇట్టి నిరసన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.యాదవరెడ్డి, అలివేలు,శశికళ,కవిత,అనురాధ, భాగ్యమ్మ,పాషా మియా,నిర్మల, సౌమ్య,మన్నన్,అనిత,నారాయణ, రాజప్ప,శ్రీలత, గౌరమ్మ,సంకి భాయ్,పెంటమ్మ, పుత్లీబాయి,శ్రీకాంత్, అశ్రమహమ్మది,సమ్రీన్ బేగం,అర్శ్య నౌసీన్, దత్తురెడ్డి, అనురాధ,శివాజి తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ పట్టణంలోని NH-765D

## రహదారిపై ప్రమాదకర మూలమలుపు వద్ద భద్రతా చర్యలు చేపట్టడం జరిగింది






**సత్యమేవ జయతే న్యూస్ / నర్సాపూర్.**
నర్సాపూర్ పట్టణం, %చీ+ూ%'%ూ% కాలనీ వద్ద ఉన్న %చీ౧-765ణ% జాతీయ రహదారిపై ప్రమాదకర మూలమలుపు వద్ద భద్రతా చర్యలు చేపట్టడం జరిగింది. ఇటీవల ప్రాదేశిక సీఐ జాన్ రెడ్డి గారు మరియు ఎస్సై లింగం గారికి వినతి పత్రం అందజేయబడింది.వినతిలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, రహదారి భద్రత కోసం భారీకేడ్లు (బారికేడ్లు) ఏర్పాటుచేయాలని సూచించబడింది. సంబంధిత అధికారుల సహకారంతో వెంటనే స్పందన ఇచ్చి, ప్రమాదాలను తగ్గించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగింది.ప్రస్తుతం, ప్రమాదకర మూలమలుపు వద్ద భారీకేడ్లు, భారీకేడ్లకు రేడియం ఏర్పాటు చేయబడినవి, తద్వారా ప్రయాణికుల భద్రతను కల్పించారు. స్థానికులు మరియు ప్రయాణికులు ఈ చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఏర్పాట్లు స్థానిక పోలీస్ విభాగం, రహదారి శాఖ సహకారంతో విజయవంతంగా పూర్తయ్యాయి. రహదారిపై ప్రయాణించే వారిని రహదారి నియమాలను పాటించమని, వేగం పరిమితిని కఠినంగా అనుసరించమని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై లింగం గారు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సుధీర్ గౌడ్, 3%తీ౧ ఘుతీ౧% దావూద్ ఇబ్రహీం,%చీూఖ×% మెదక్ జిల్లా అధ్యక్షులు హరీష్ వర్ధన్ ముదిరాజ్, %ప్రశీజుఱఅ౧ప్త% పాల్గొనారు..

## దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొనడానికి జ్యూరిచ్ చేరుకున్న ముఖ్యమంత్రి

## రేవంత్ రెడ్డి గారికి విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది.





ముఖ్యమంత్రి గారు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, ఉన్నతాధికారుల ప్రతినిధి బృందం జ్యూరిచ్ విమానాశ్రయం చేరుకోగానే అక్కడ స్థిరపడిన తెలుగు వారితో సందడి నెలకొంది. ముఖ్యమంత్రి గారెకి పెద్ద ఎత్తున హాజరై అభినందనలు తెలియజేశారు.

జ్యూరిచ్ విమానాశ్రయంలో రేవంత్ రెడ్డి గారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పరస్పరం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై వారి మధ్య క్లుప్తంగా చర్చ జరిగింది. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గారు, మంత్రి శ్రీధర్ బాబు గారు, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ గారు కూడా ఉన్నారు.

దావోస్ సదస్సు తొలి రోజున పలువురు పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి గారు సమావేశమవుతారు. అంతర్జాతీయ పెట్టుబడుల గమ్య స్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసే నిర్దిష్టమైన భవిష్యత్తు ప్రణాళికతో ఈ పర్యటనపై రాష్ట్ర ప్రతినిధి బృందం ప్రత్యేకంగా దృష్టి సారించింది.





## పరామర్శించిన

## డీసీసీ ప్రధాన కార్యదర్శి

సిర్గాపూర్ మండలం వాసర్ పంచాయతి కాంగ్రెస్ నాయకులు వెంకట్ రావ్ కుమారుడికి నిన్న బైక్ ఆక్సిడెంట్ జరిగింది అతనికీ చికిత్స సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ లో పొందుతున్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించి కుటుంబము ధైర్యంగా ఉండాలని తెలిపిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు వారితో పాటు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జైవంత్,గ్రామ నాయకులు లక్ష్మణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉట్పల్లి ప్రజాల గోస తిరునెప్పుడో?



**సత్యమేవ జయతే - సిర్పూర్ కాగజ్ నగర్**
కాగజ్ నగర్ మండలం ఉట్పల్లి గ్రామ ప్రజలతో
బిఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ గారు ఉదయాన్నే కాలి నడకన వారి గ్రామానికి వెళ్లి గ్రామస్తులను కలిశారు.
గత సంవత్సరం నుండి మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదని, త్రాగునీటి చాలా ఇబ్బందిగా ఉంటుంది అని గ్రామస్తులు తెలిపారు.
దినసరి కూలీ తో కాలం గడుపుతున్న ఆదివాసులు గ్రామంలోని బడి లేకపోవడంతో కనీస విద్యను కూడా అభ్యసించుకోలేక పోయారు.
ఫలితంగా కాగజ్ నగర్ పట్టణానికి కూలీ పనులకు వెళ్తున్నారు.
దాదాపు 100 మంది ఆదివాసి చిన్నారులు ఉన్నా గ్రామంలో అంగన్వాడి కేంద్రం లేదు, అంగన్వాడి కేంద్రంకు పిల్లలను వెళ్ళాలి అంటే 10కెఎం దూరంలో ఉన్న డాడ నగర్ వెళ్ళవలసి ఉంటుంది.
ప్రతి నెల ప్రభుత్వాలు అందించే రేషన్ రేషన్ బియ్యం తీసుకోవడానికి కాగజ్ నగర్ మండల కేంద్రానికి వెళ్ళవలసి వస్తుంది. అంతా దూరం వెళ్లి రేషన్ తెచ్చుకోవడానికి విలు కాదని వృధులు అన్నారు.
త్వరలోనే అధికారులతో మాట్లాడి గ్రామస్తుల సమస్యలను పరిష్కరిస్తామని అర్ ఎస్ పి సార్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో నాయకులు కొండా రామ్ ప్రసాద్, ఆవుల రాజ్ కుమార్, బండి వాసు, %=ూ% ఆర్మీ కిషోర్, కార్తీక్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## బీసీల రాజకీయ యుద్ధబేరి హాలో బీసీ

## ఛలో వరంగల్



**సత్యమేవ జయతే - హనుమకొండ** సన్నాహక సమావేశం లో ఎంఎల్సి తీన్మార్ మల్లన్న, వట్టె జానయ్య యాదవ్ సత్యమేవ జయతే - హనుమకొండ హన్మకొండలో ని మాజీ కెయుడిఎ చైర్మన్ సంఘం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ గారి క్యాంప్ కార్యాలయంలో ఫిబ్రవరి 2న జరగబోయే బీసీల రాజకీయ యుద్ధబేరి హాలో బీసీ ఛలో వరంగల్ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈకార్యక్రమంలో మాజీ కెయుడిఎ చైర్మన్ సంఘం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ గారు,సూర్యారావు గారు,వరంగల్ శ్రీను గారు, రజిని గారు, కుమార్ గారు మరియు స్థానిక బీసీ నాయకులు పాల్గొన్నారు




26 నా సంగారెడ్డి కి గౌ శ్రీ మందకృష్ణ మాదిగ గారు వస్తున్న సందర్భంగా డప్పులతో బారీ ర్యాలీ కోరకుఅనుమతి కోరుతూ సంగారెడ్డి టౌన్ C i గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది
,సామాజిక ఉద్యమా నమాస్కారలతో.......%వీ=ూ% సమన్వయ కమిటీ
సంగారెడ్డి జిల్లా

## పాకిస్థాన్ లో అతి పెద్ద విమానాశ్రయం

## ప్రారంభం



చైనా సహకారంతో పాకిస్థాన్ బలూచిస్థాన్ ప్రాంతంలో అతిపెద్ద విమానాశ్రయంను నిర్మించింది. ఈ విమానాశ్రయం సోమవారం నుంచి తన ఆపరేషన్స్‌ను ప్రారంభించింది. ఈ విమానాశ్రయంలోకి పాకిస్థాన్ అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్ పికె 503 విమానం రాకతో ప్రారంభమయింది. దీంతో కమర్షియల్ ఫ్లైయిట్స్ రాకపోకలకు మార్గం సుగమం అయింది. పికె 503 విమానం కరాచీ నుంచి 45 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరి, ఒక గంట 10 నిమిషాలు పయనించి చివరికి ఈ విమానాశ్రయంలో దిగింది. ఈ విమానాశ్రయంలో ఆధునిక వసతులున్నాయి. గ్వాదర్ నగరానికి 26 కిలోమీటర్ల దూరంలో గురండానిలో ఉన్న ఈ విమానాశ్రయంలో విమానం దిగిన తరువాత బలూచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్తి ప్రయాణికులకు స్వాగతం పలికారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గ్వాదర్ విమానాశ్రయంలో విమానాల ఆపరేషన్లు మొదలుకావడంపై సంతృప్తిని వ్యక్తం చేశారు.

సత్యమేవ జయతే

మంగళవారం 21 జనవరి 2025

## పురపాలక సంఘం కార్యాలయం నందు పురపాలిక చైర్ పర్సన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశము



**సత్యమేవ జయతే న్యూస్ / నర్సాపూర్** నిర్వహించడమైనది. ఇట్టి సమావేశమునకు ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్య వాకిటి సునీత లక్ష్మారెడ్డి విచ్చేయడం జరిగింది. ఇట్టి సమావేశం యందు ఈ క్రింది అంశములు చర్చించడమైనది. అవి..పట్టణంలో రాబోయే వేసవిలో మంచినీటి సమస్యలు రాకుండా తీసుకోవలసిన చర్యలపై చర్చించడమైనది.పురపాలక సంఘం షాపులను బహిరంగ వేలము లేదా టెండర్ విధానము ద్వారా కేటాయింపు చేయుటకు గాను ,

పూర్తిస్థాయి లో నిర్మాణము చేయబడిన డబుల్ బెడ్ రూమ్ లు అర్హులైన వారికి వెంటనే కేటాయించుటకు గాను మరియు వివిధ అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య, మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణ మరియు ఇతర అంశములపై చర్చించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. రామకృష్ణారావు, వైస్ చైర్మన్ యండి. నయీముద్దీన ఎర్రగొల్ల , ఇష్రత్ సిద్దిక ,ఎరుకల యాదగిరి, గొల్ల రుక్కమ్మ పంబల్ల రాంచందర్, వంటేద్దు సునీత, వనముల బుచ్చేష్ యాదవ్ గోడ రాజేందర్ చెలిమేటి లక్ష్మీ, ఎర్రగోల్ల మురళీధర్ యాదవ్ తంగేడుపల్లి సరిత, పంబల్ల లలిత , మేనేజర్ వి .మధుసూదన్ , మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్ కిష్టయ్య, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, ప్రభాకర్ ,విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ క్రాంతి కుమార్ గారు, వివిధ శాఖల అధికారులు, పురపాలిక సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## పీకేఆర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు



**సత్యమేవజయతే నాగల్ గిద్ద** నాగల్ గిద్దా మండల పరిధిలోని కరస్ గుత్తి గ్రామం లో ఈరోజు సచిన్ పాటిల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గారి ఆధ్వర్యం లో నిర్వహించిన పీకేఆర్ 25%ష్ట్ర% క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను మరియు ప్రైజ్ మనీ అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల వలన ఆరోగ్యంగా ఉంటాం అలానే క్రీడల వలన చెడు అలవాట్లకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండడానికి ఎంతగానో తోడ్పడుతుంది అని ఎమ్మెల్యే అన్నారు మరియు గెలుపోటములు సహజం అని గెలిచాం అని ఆనందపడోద్దు ఓడిపోయం అని బాధ పడొద్దు అని ఎమ్మెల్యే అన్నారు ఇలాంటి మంచి టోర్నమెంట్ నీ నిర్వహించిన నిర్వహకులకు ఎమ్మెల్యే అభినందించారు అనంతరం ఎమ్మెల్యే విజేతలుగా నిలిచిన కరస్ గుత్తి గ్రామ వీర హనుమాన్ టీం విజేతలకు మొదటి బహుమతిగా 21000 వెయ్యి రూ మరియు రెండవ బహుమతి 11000 రూపాయలను బహుమతిగా అందివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితో పాటు గంగా రెడ్డి,నాగేందర్ రావ్ పాటిల్,శ్రీకాంత్ పిఏసియస్ ఛైర్మెన్,సోపన్ రావు,గుండె రావు పాటిల్,అనిల్ పాటిల్ మాజీ సర్పంచ్ లు సంగాన్న న్యాయవాది,నారాయణన్ జాదవ్,జీవన్ రాథోడ్, విజేందర్ రెడ్డి,వీర రెడ్డి, అంబ్రేష్,దత్తు మెత్రి,సంగప్ప, రాఘు,%ంఎ% బాలాజీ,పెద్ద ఎత్తున యువకులు తదితరులు పాల్గొన్నారు

## స్కూల్ కాంపౌండ్ వాల్ ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు



**సత్యమేవజయతేనారాయణఖేడ్** శంకరంపేట్(ఏ) మండల పరిధిలోని ఉతూలూరు గ్రామంలో ఈరోజు ఎంజీఎన్ఆర్ఈజియస్ ద్వారా 36 లక్షల నిధులతో కాంపౌండ్ వాల్ ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంది అన్నారు గత ప్రభుత్వం విద్యను మొత్తం భ్రష్టు పట్టించిందన్నారు కనీసం స్కూళ్లను శుభ్రం చేసేవారు కూడా లేక స్కూలు మొత్తం దుర్భరమైన పరిస్థితి వచ్చాయన్నారు కానీ మా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక స్కూల్లలో స్కావెంజర్స్ ని ఏర్పాటు చేసి అటు స్కూలు శుభ్రంగా ఉండడం జరుగుతుంది మరియు గ్రామాలలో ఉపాధి అవకాశం కలుగుతుందనే ఉద్దేశంతో మా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్నా మా దృష్టికి కానీ మా నాయకుల దృష్టికి కాని తీసుకొనిరావాలని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్, నారా గౌడ్, పెరుమాళ్ గౌడ్, సంగమేశ్వేర్ సెట్,సత్యనారాయణ,%ఎ%.శీను, అంజి రెడ్డి,మాజీ సర్పంచ్లు,దేవేందర్,మెదక్ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు భవాని ,మాజీ ఎంపీటీసీ సాయి రెడ్డి ,శివ,శ్రీనివాస్,సాయిలు,రవి నాయక్ ,మహేష్,ప్రేమ్,మాజి ఎంపీటీసీ వీరగౌడ్, ప్రతాప్ గౌడ్,వెంకట్రములు, మంద మల్లేశం,అశోక్, మన్నె శ్రీను, తంగేడిపల్లి పెంటయ్య, జగన్, మన్నె సాయిలు, శంకరయ్య,రిక్కుల గంగారాం, నిరూడి సాయిలు,ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు రమేష్,వెంకట్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరి సంక్షేమ పథకాలు.





## ఫీల్డ్ వెరిఫికేషన్ రికార్డులు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సత్యమేవ జయతే: టేక్మాల్** కొత్త రేషన్ కార్డు వెరిఫికేషన్ సర్వే రికార్డులను తనిఖీ చేసి వివరాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. సోమవారం టేక్మాల్ మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలించి పరిశీలన జరిపి, రూపొందించిన వివరాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. వ్యవసాయ యోగ్యం గాని భూములను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆహార భద్రత రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. సంబంధిత వివరాలతో కూడిన రిజిస్టర్లను తనిఖీ చేసి, గ్రామ సభల నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియని చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని పేర్కొన్నారు. గ్రామసభలు నిర్వహణ సమాచారం ప్రజలకు తెలిసేలా టామ్ టామ్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. 16వ తేదీ నుండి 20 వ తేదీ వరకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయం చేయని భూముల సమగ్ర సమాచారం సేకరణ చేసారని తెలిపారు. ఆ జాబితాను గ్రామసభల్లో లబ్ధిదారుల జాభితా చదివి వినిపినించి తుది జాభితా తయారు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నూతన రేషన్ కార్డులకు గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరించాలని తెలిపారు. రేషన్ కార్డులు జారీ అనేది నిరంతర ప్రక్రియని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాహిల్దార్ తులసి రామ్, ఎంపిడివో విఠల్, వ్యవసాయ అధికారి రాంప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ కిషోర్, ఆర్ఐ సాయి శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ రైతు మహాధర్నాకు బ్రేక్

నల్లగొండ బ్యూరో: జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ చే పట్టే రైతు మహాధర్నాకు తాత్కాలిక బ్రేక్ పడింది. రైతు మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో బిఆర్ఎస్ నా యకత్వం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయడంతో 27వ తేదీకి విచారణ వాయిదా పడింది. వివరాల్లోకి వెళ్తే%ొ%'రైతుబం ధు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారని, రుణమాఫీలో అ న్యాయం జరిగిందని, రైతు భరోసా పేరుతో కాలయాపన చేస్తున్నారని, ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు గులాబీ పార్టీ జిల్లా కేంద్రంలో మహాధర్నాకు పిలుపునిచ్చింది. బిఆర్ఎస్ యువనేత, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నేతృత్వంలో ధర్నాకు నల్లగొండ క్లాక్టవర్ సెంటర్లో ఏర్పాట్లలో గులాబీ శ్రేణులు నిమగ్నమయ్యాయి. కానీ ఈ రైతుధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించారు. కానీ బిఆర్ఎస్ నేతలు మాత్రం ఎట్టిపరిస్థితుల్లో ధర్నా చే సి తీరుతామని, ఇది తమహక్కు.. అంటూ పిలుపునిచ్చారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో నల్లగొండలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తాము జరిపి తీరుతామంటే.. పర్మిషన్ లేదని పోలీసులు చెప్పడం తో అంతా టెన్షన్ టెన్షన్గామారింది. కానీ సభకు అనుమతి ఇవ్వడం లేదంటూ బిఆర్ఎస్ నేతలు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది. కానీ ఈనెల 21 నుండి 24 వతేదీ వరకు ప్రభుత్వ పథకాలపై గ్రామసభలు నిర్వహిస్తుండటం.. 26వ తేదీన రిపబ్లిక్ డే ఉండటంతో పోలీస్ బందోబస్తు ఇవ్వడం ఇబ్బందిగా మారుతుందని హెూంశాఖ డిజి హైకోర్టుకు విన్నవించారు. వీటన్నింటినీ పరిశీలించిన హైకోర్టు విచారణను ఈనెల 27వతేదీకి వాయిదా వేసింది. దీంతో బిఆర్ఎస్ మహాధర్నాను తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు. ఓ పక్క గ్రామసభలు.. మరోపక్క మహాధర్నా నిర్వహిస్తే ఇబ్బందిగా ఉంటుందని అనుకుంటున్న తరుణంలో ధర్నా వాయిదా వేయడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

నల్లగొండ జిల్లాలోని రైతులు బిఆర్ఎస్ నేతలను చెప్పులతో కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అన్నారు. నల్లగొండలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఢిల్లీలో ఏం జరిగిందో.. హైదరాబాద్లో రేసుల పేరుతో ఏం జరిగిందో అందరికీ తెలుసునన్నారు.'రేసుల్లో తిరిగే మొనగాడు నల్లగొండకు వస్తాడంట.. మాజీ ఎంఎల్ఏ భూపాల్రెడ్డి ఎన్ని ఫ్లెక్సీలు పెట్టుకొని కొంపజపం చేసినా ప్రజలు నమ్మరు' అని వ్యాఖ్యానించారు. ఎస్ఎల్బిసి, బ్రహ్మణవెల్లంల సహా పెండింగ్ ప్రాజెక్టుల ద్వారా ఎనిమిది లక్షల ఎకరాలకు నీరు ఇవ్వబోతున్నామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ కనిపిస్తోందని మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతగాక నిరసన తెలుపుదామంటే అనుమతి నిరాకరిస్తున్నారని మండిపడ్డారు. కెటిఆర్కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే మహాధర్నాకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. శాంతియుతంగానే నిరసన కార్యక్రమాలు చేస్తుంటే అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు.

## సర్కార్ ఆదాయానికి గిఫ్ట్ గండి




హైదరాబాద్ : గిఫ్ట్డీడ్ను ఆసరా గా చేసుకొని వ్యవసాయ భూములకు సంబంధిం చి ధరణిలో జరిగిన రిజిస్ట్రేషన్లో అవకతవకలు జ రి గాయంటూ ప్రభుత్వానికి ఫిర్యాదులు అందా యి.అందులో భాగంగా ధరణి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు వ్యవసాయ భూములకు సంబంధించి గిఫ్ట్డీడ్ ద్వారా జరిగిన రిజిస్ట్రేషన్లపై ఆడిటిం గ్ జరగాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టుగా తెలిసింది. దీంతోపాటు ఇప్పటినుంచి వ్యవసాయ భూ ముల రిజిస్ట్రేషన్లకు ఆడిటింగ్ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టుగా సమాచారం. మామూలుగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో సబ్ రిజిస్ట్రార్ లు చేసే రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఆ శాఖ నుం చి రెండు నెలలకోసారి శాఖ ఉన్నతాధికారులు ప్రతి డాక్యుమెంట్కు సంబంధించి ఆడిటింగ్ నిర్వహిస్తారు. దీంతోపాటు ప్రభుత్వానికి రావాల్సిన స్టాంప్డ్యూటీతో పాటు మార్కెట్వాల్యూను సబ్ రిజిస్ట్రార్ కచ్చితంగా వసూల్ చేశారా లేదా అన్నది ఆడిటింగ్ చేసి ఆ శాఖ ఉన్నతాధికారులకు నివేదిక అందచేస్తారు. దీంతోపాటు గిఫ్ట్డీడ్కు సంబంధించిన డాక్యుమెంట్లకు రిజిస్ట్రేషన్లు జరిగితే ఆ రిజిస్ట్రేషన్ల వల్ల ప్రభుత్వ ఆదాయానికి ఏమన్నా నష్ట వచ్చిందా లేదా బంధుత్వం పేరుతో ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారన్న విషయాలను స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ఆరా తీస్తారు. ఇలా ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు చేపడుతున్న చర్యలనే రెవెన్యూ శాఖలోనే అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టుగా తెలిసింది. ఇప్పటికే దీనికి సంబంధించి సిఎంఓకు పలువురు ఫిర్యాదులు సైతం చేసినట్టుగా సమాచారం.

అయితే ధరణి వచ్చిన తరువాత సబ్ రిజిస్ట్రార్ల నుంచి వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ బాధ్యతలను తహసీల్దార్లకు గత ప్రభుత్వం కట్టబెట్టింది. ఈ నేపథ్యంలోనే గిఫ్ట్డీడ్ పేరుతో అప్పట్లో చాలామంది తహసీల్దార్లు ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారు. దీనివల్ల ప్రభుత్వానికి భారీగా నష్ట వచ్చింది. అప్పటి నుంచి ఈ తంతు అలాగే కొనసాగుతుండడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా నష్టం వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే దానిపై ఆడిటింగ్ జరపాలని నిర్ణయించినట్టుగా తెలిసింది. మాములుగా ప్రతి డాక్యుమెంట్కు సేల్డీడ్ కింద స్టాంపు డ్యూటీని 7.5 శాతంగా చెల్లించాల్సి ఉంటుంది. అయితే గిఫ్ట్డీడ్ కింద అయితే 3 శాతం మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. దీనిని ఆసరాగా చేసుకొని కొందరు తహసీల్దార్లు బంధుత్వం లేకున్నా చాలా రిజిస్ట్రేషన్లను గిఫ్ట్డీడ్ కింద చేసి ప్రభుత్వ ఆదాయానికి 4 శాతం స్టాంపు డ్యూటీని గండికొట్టారని సమాచారం.

దీనిపై రెవెన్యూ శాఖకు ఫిర్యాదులు అందడంతో పూర్తిస్థాయిలో ఆడిటింగ్ చేస్తేనే ఎంతనష్టం వచ్చిందన్న వివరాలు తెలుస్తాయని ప్రభుత్వం భావిస్తున్నట్టుగా తెలిసింది. దీతోపాటు రానున్న రోజుల్లో తహసీల్దార్లు చేసే ప్రతి రిజిస్ట్రేషన్కు సంబంధించి ప్రతి రెండు నెలలకు ఒకసారి ఆడిటింగ్ నిర్వహిస్తే ఎలా ఉంటుందన్న దానిపై ప్రభుత్వం పునరాలోచిస్తున్నట్టుగా తెలిసింది. దీనిపై రెవెన్యూ ఉన్నతాధికారులతో చర్చించి తరువాతే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టుగా సమాచారం. అయితే ప్రభుత్వం ఆడిటింగ్ నిర్వహిస్తామంటే తహసీల్దార్లు ఎంతవరకు ఒప్పుకుంటారో వేచిచూడాల్సిందేనని రెవెన్యూ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ధరణి వచ్చిన కొత్తలోనే వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఆడిటింగ్ నిర్వహిస్తామంటే అప్పట్లో తహసీల్దార్లు ఒప్పుకోలేదని సమాచారం. ప్రస్తుతం ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడడంతో ఇప్పుడైనా తహసీల్దార్లు సహకరిస్తారా లేదా అన్నది వేచిచూడాల్సిందే.

## ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటుతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు ఎంతమేరకు పెరగనున్నాయి?




దాదాపు 1.15 కోట్ల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూర్చే ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఇటీవల ఆమోదం తెలిపింది. 2026 నాటికి ఈ సంఘం తన నివేదికను సమర్పించనుంది. దిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు రెండు వారాలు మాత్రమే సమయం ఉంది. ఇదే సమయంలో 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ కమిషన్ సిఫార్సులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు సాయుధ దళాల ఉద్యోగులకు కూడా వర్తిస్తాయి. వార్తాసంస్థ పీటీఐ కథనం ప్రకారం.. కొత్త వేతన సంఘం సిఫార్సుల మేరకు దాదాపు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, 65 లక్షల మంది పెన్షనర్ల పెన్షన్లు గణనీయంగా పెరుగుతాయని భావిస్తున్నారు.

ఈ నిర్ణయం అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. "ప్రభుత్వ ఉద్యోగులు దేశ అభివృద్ధి కోసం పని చేస్తారు. వేతనాలు, పెన్షన్లను పెంచడం వలన వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి, దేశంలో వస్తు వినియోగం కూడా పెరుగుతుంది" అని అన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఏడవ వేతన సంఘం ప్రకారం జీతాలు, పెన్షన్లు పొందుతున్నారు. దీని సిఫార్సులు 2016 జనవరి 1 నుంచి అమలులోకి వచ్చాయి. ఏడవ వేతన సంఘం కాలపరిమితి 2026లో ముగుస్తుంది. వేతన సంఘం ప్యానెల్‌ను నియమించనున్నారు. వచ్చే 11 నెలల్లో ఆ కమిషన్ తన సిఫార్సులను ప్రభుత్వానికి సమర్పించనుంది. ఇది ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను సిఫారసు చేస్తుంది. దీని ఆధారంగా వేతనాలు, పెన్షన్లలో పెరుగుదల లేదా సవరణ ఉంటుంది. సవరించిన మూల వేతనం(బేసిక్ పే), పెన్షన్‌ను లెక్కించడానికి ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ అనే గుణకం ఉపయోగిస్తారు. ప్రస్తుతం బేసిక్ పెన్షన్ రూ.30,000 కాగా.. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 2.5గా నిర్ణయిస్తే, సవరించిన బేసిక్ పెన్షన్ రెండున్నర రెట్లు పెరిగి రూ.75,000కి చేరుతుంది. ఏడో వేతన సంఘం సమయంలో కార్మిక సంఘాలు జీతాలకు 3.68 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను డిమాండ్ చేయగా, ప్రభుత్వం 2.57గా నిర్ణయించింది. ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం.. అప్పుడు ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 2.57గా నిర్ణయించడంతో కేంద్ర ఉద్యోగుల కనీస బేసిక్ పే రూ.7,000 నుంచి రూ.18,000కి పెరిగింది. కనీస పెన్షన్ రూ.3,500 నుంచి రూ.9,000కి పెరిగింది. సర్వీసులో ఉన్న ఉద్యోగుల గరిష్ఠ వేతనం నెలకు రూ.2.50 లక్షలుగా, గరిష్ఠ పెన్షన్ నెలకు రూ.1.25 లక్షలుగా నిర్ణయించారు.

8వ వేతన సంఘం ద్వారా కనీసం 2.86 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను ఆశిస్తున్నట్లు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ జాయింట్ కన్సల్టేటివ్ మెషినరీ కొంతకాలం కిందట చెప్పింది. అదే జరిగితే ప్రభుత్వోద్యోగుల కనీస బేసిక్ వేతనం రూ.51,480కి పెరగనుండగా, కనీస పెన్షన్ రూ.9,000 నుంచి రూ.25,740కి పెరగనుంది. 8వ వేతన సంఘం కేంద్ర ప్రభుత్వం పరిధిలోని పెన్షనర్లకు ఎంతో మేలు చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. టీమ్‌లీజ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణేందు ఛటర్జీ ఎకనామిక్ టైమ్స్‌తో మాట్లాడుతూ.. "వేతనం పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ కూడా పెరుగుతుంది. అది 2.5 నుంచి 2.8 రెట్లు ఉంటుంది. ప్రస్తుత కనీస పెన్షన్ రూ. 9,000గా ఉంది. అది 22,500 నుంచి 25,200 వరకు పెరగవచ్చు" అని అన్నారు. జీతం, పెన్షన్ పెంపుపై ఇది కేవలం అంచనా మాత్రమే. కానీ ఇప్పటి వరకు సగటున చూస్తే పెన్షన్ పెంపు 20 నుంచి 30 శాతం మధ్య ఉండే అవకాశం ఉందని అంటున్నారు. ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటు నిర్ణయం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## కేరళ కోర్టు సంచలన తీర్పు.. బాయ్‌ఫ్రెండ్ మర్డర్ కేసులో యువతికి ఉరిశిక్ష



కేరళ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. బాయ్‌ఫ్రెండ్‌ను చంపిన కేసులో యువతిగ్రీష్మకు ఉరి శిక్ష విధిస్తూ కేరళలోని తిరువనంతపురం కోర్టు సోమవారం నాడు సంచలన తీర్పు ఇచ్చింది. ఈ కేసులో గత వారం యువతిని దోషిగా నిర్ధారించిన కోర్టు ఆ మేరకు ఉరి శిక్షను ఖరారు చేసింది. కూల్‌డ్రింక్‌లో విషం కలిపి బాయ్‌ఫ్రెండ్‌ను గ్రీష్మ చంపిన కేసులో ఈ రోజు కోర్టు అంతిమ తీర్పు వెలువరించింది. అంతేకాకుండా ఈ హత్య కేసులో నిందితురాలికి సహకరించిన ఆమె అంకుల్ నిర్మలా సీతారామన్ నాయర్ కి కోర్టు మూడేళ్ల జైలు శిక్ష విధించింది.. %కేరళలో సంచలనం రేపిన బాయ్ ఫ్రెండ్ మర్డర్ కేసులో తిరువనంతపురం కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితురాలు గ్రీష్మ.. తన బాయ్‌ఫ్రెండ్ షారోన్ రాజ్‌కు కూల్ డ్రింక్‌లో విషయం కలిపి ఉచ్చి హత్య చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులకు ఎట్టకేలకు శిక్ష ఖరారైంది. ప్రధాన నిందితురాలు గ్రీష్మాకు మరణశిక్ష విధిస్తూ నెయ్యట్టింకర అదనపు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఏఎం బషీరిన్ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో మూడో నిందితుడు, గ్రీష్మ మామ నిర్మలా కుమారన్ నాయర్‌కు కోర్టు మూడేళ్ల శిక్ష విధించింది. తుది వాదనలు విన్న కోర్టు వారిద్దరినీ దోషులుగా నిర్ధారించింది. ఈ కేసులో రెండో నిందితురాలిగా ఉన్న గ్రీష్మ తల్లిని సాక్ష్యాధారాలు లేకపోవడంతో కోర్టు వదిలేసింది. ఈ మేరకు కోర్టు శిక్షను ఖరారు చేసింది. ఈ కేసులో వేగంగా దర్యాప్తు చేసినందుకు కేరళ పోలీసులను కోర్టు ప్రశంశించింది. కోర్టు 586 పేజీల తీర్పును ఈ సందర్భంగా వెలువరించింది. తనను ప్రేమించిన వ్యక్తిని నిందితురాలు మోసం చేసిందని, అది సమాజానికి మంచి సందేశం ఇవ్వబోదని కోర్టు పేర్కొంది. ఇది అరుదైన కేసని, అందువల్ల ఆమె వయస్సును పరిగణనలోకి తీసుకోలేమని మరణశిక్ష విధించినట్లు తీర్పు సందర్భంగా నెయ్యట్టింకర అదనపు సెషన్స్ కోర్టు వెల్లడించింది. తీర్పు విన్న తర్వాత గ్రీష్మా ఎలాంటి రియాక్షన్ లేకుండా కోర్టులో నిలబడి ఉన్నట్లు మీడియాలో కథనాలు వెల్లడిస్తున్నాయి. 2022వ సంవత్సరం అక్టోబరు 14న షారన్ రాజ్ (23)ని అతడి గర్ల్ ఫ్రెండ్ గ్రీష్మ తన పుట్టిన రోజు సందర్భంగా.. చీరాలోని తన ఇంటికి పిలిచింది. అక్కడ ఆమె హెర్బిసైడ్ (పారాక్వాట్) అనే హెర్బల్ మెడిసిన్‌లో విషం కలిపి ప్రియుడు షారన్‌తో తాగించింది. అనంతరం తీవ్ర వాంతులు, శారీరక సమస్యలతో ఆసుపత్రిలో చేరిన షారన్ 11 రోజుల పాటు మృత్యువుతో పోరాడి అదే ఏడాది అక్టోబర్ 25న ఆస్పత్రిలో మరణించాడు. సముదాయపేట జేపీ భవన్‌కు చెందిన జయరాజ్ కుమారుడు షారన్ నెయూర్. ఇతడు క్రిస్టియన్ కాలేజ్ ఆఫ్ అలైడ్ హెల్త్‌లో బీఎస్సీ రేడియాలజీ చివరి సంవత్సరం చదువుతున్నాడు. ఆయుర్వేద వైద్యుడైన షరాన్ సోదరుడు షిమోన్ రాజ్ హత్యకు దారితీసిన సాక్ష్యాలను వెలికితీయడంలో కేసు కీలక మలుపు తిరిగింది. హెర్బిసైడ్ పారాక్వాట్‌లో గ్రీష్మా విషాన్ని కలిపినట్లు షిమోన్ వైద్య పరీక్షల్లో గుర్తించాడు. ఫోరెన్సిక్ ఆధారాలు కూడా నేరాన్ని నిర్ధారించడంలో కీలక పాత్ర పోషించాయి. షారన్, గ్రీష్మా సుదీర్ఘకాలంగా ప్రేమలో ఉన్నారు. అయితే గ్రీష్మ, మరొక వ్యక్తిని వివాహం చేసుకోవాలని ప్లాన్ చేసింది. షారోన్‌తో తన సంబంధానికి ముగింపు పలకాలని భావించి ఈ విషయం తొలుత షారోన్‌ను తెలిపింది. అయితే షారాన్ విడిపోవడానికి నిరాకరించడంతో, హత్యకు పథకం పన్నింది. ఇందులో భాగంగా గ్రీష్మా తొలుత జ్యూస్‌లో పారాసెటమాల్ ఎక్కువగా కలిపి షరాన్‌ను చంపడానికి ప్రయత్నించింది. అయితే అది చేదుగా ఉందని జ్యూస్ తాగకపోవడంతో ఆ ప్రయత్నం విఫలమైంది. అనంతరం విషం కలిపిన హెర్బల్ మెడిసిన్ ఇచ్చి హతమార్చింది. షారోన్ వైద్య రికార్డులు, గ్రీష్మాతో చేసిన చాట్‌ల డిజిటల్ సాక్ష్యం ప్రాసిక్యూషన్ కేసును బలపరిచాయి.

# నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు, తెలంగాణ రైతులకు కలిగే ప్రయోజనాలు ఏంటంటే..



తమ ప్రాంతంలో పసుపుబోర్డు ఏర్పాటు చేయాలనే నిజామాబాద్ ప్రాంత పసుపు రైతుల చిరకాల డిమాండ్ నెరవేరింది. దీని కోసం అనేక పోరాటాలు జరిగాయి. రాజకీయంగానూ ఈ వ్యవహారం ప్రాధాన్యత సంతరించుకుంది. హడావుడిగా అయినా.. మొత్తానికి కార్యరూపం దాల్చబోతోంది. ప్రస్తుతానికి నిజామాబాద్ దగ్గర్లోనే ఉన్న సుగంధ ద్రవ్యాల బోర్డు కార్యాలయంలో పసుపు బోర్డు పనులు ప్రారంభం అవుతాయి. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ఆన్‌లైన్ ద్వారా పనుల్ని ప్రారంభిస్తారు. నిజామాబాద్‌కు చెందిన బీజేపీ నాయకుడు పల్లె గంగారెడ్డి పసుపు బోర్డుకు మొదటి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. దేశవ్యాప్తంగా పండే కీలకమైన పంటలపై పరిశోధనలు, దిగుబడి పెంచడం, మార్కెటింగ్ వంటి అంశాలను అధ్యయనం చేసేందుకు, రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయా పంటలకు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేస్తుంది. అలా పసుపు సహా 52 సుగంధ ద్రవ్యాలకు కలిపి జాతీయ సుగంధ ద్రవ్యాల (స్పైసెస్) బోర్డు ఒకటి 1987లో ఏర్పాటు చేశారు. కేరళలోని కొచ్చిలో దీని ప్రధాన కార్యాలయం ఉంది.

దీనికి 2010 నుంచి గుంటూరు, వరంగల్‌లో ప్రాంతీయ కార్యాలయాలు పెట్టారు. నిజామాబాద్, పాడేరు, ఖమ్మం, వరంగల్, హైదరాబాద్‌లలో స్పైస్ బోర్డుకు సంబంధించిన వివిధ కార్యాలయాలు ఉన్నాయి. నిజామాబాద్ దగ్గరలో ఉండే స్పైసెస్ బోర్డు కార్యాలయం పసుపు పంటపై పనిచేస్తుంది.

అయితే నిజామాబాద్ ప్రాంతీయ కార్యాలయం కాకుండా పూర్తిస్థాయిలో పసుపు కోసమే బోర్డు కావాలన్నది స్థానిక రైతుల డిమాండ్. "టీ బోర్డు, పొగాకు బోర్డులాగా పసుపు బోర్డు ఉంటే రైతులకు లాభం. స్పైసెస్ బోర్డులో పసుపు పంటకు ప్రాధాన్యం లేదు. ప్రత్యేకంగా బోర్డు ఉంటే రైతులకు నమ్మకం ఉంటుంది. అందుకే మేం బోర్డు విషయంలో ఒత్తిడి చేస్తున్నాం." పసుపు బోర్డు కోసం పోరాడుతోన్న సమయంలో బీబీసీతో చెప్పారు నిజామాబాద్‌కు చెందిన రైతు నాయకుడు ఉప్పల ప్రభాకర్. "అన్ని సుంగధ ద్రవ్యాలపై కాకుండా కేవలం పసుపుపైనే పనిచేసే ఈ కొత్త బోర్డు పసుపు పంటపై పరిశోధన, మార్కెట్ పెంచడం, కొత్త మార్కెట్ సృష్టించడంపై పనిచేస్తుంది." అని భారత ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. కొత్త వంగడాలు కనిపెట్టడం, తెగుళ్ల నివారణకు పనిచేయడం, యాంత్రీకరణ, రైతులకు సూచనలు, మార్కెటింగ్ పెంచడం, నాణ్యత పెంచడం వంటి పనులపై ఈ బోర్డు శ్రద్ధ పెడుతుంది. ఇప్పటికే నిజమాబాద్ (కమ్మరపల్లి)లో పసుపు పరిశోధన కేంద్రం విషయంలో రైతులకు అవగాహన పెరిగింది. వారి పరిశోధనల ఫలితాలు, కొత్త వంగడాలు రైతులకు చేరుతున్నాయి. కానీ అది బోర్డులో భాగమైతే మరింత లాభదాయకంగా ఉంటుందంటున్నారు


2017 ఆగష్టులో అప్పటి ఎంపీ కల్వకుంట్ల కవిత పసుపు బోర్డు ఏర్పాటు కోసం ప్రధాని మోదీని కలిశారు. 2018లో సురేశ్ ప్రభు స్పైసెస్ డెవలప్‌మెంట్ పార్క్ ప్రకటించారు. 2018లో పసుపు బోర్డు ఎన్నికల అంశంగా మారింది. టీఆర్ఎస్ తరపున లోక్‌సభకు పోటీ చేసిన కవితకు వ్యతిరేకంగా 178మంది రైతులు ఎంపీ స్థానానికి నామినేషన్లు వేశారు. కాశీలోనూ మోదీపైనా పలువురు నామినేషన్లు వేశారు. "బీజేపీ ఎంపీగా గెలిచిన తరువాత పసుపు బోర్డును తీసుకురాకపోతే రాజీనామా చేస్తా" అని బాండు పేపర్ పై రాసి హామీ ఇచ్చిన ధర్మపురి అరవింద్ ఆ ఎన్నికల్లో గెలిచారు. కానీ ఆ తరువాత ఆయన (2019 %-% 2024) హయాంలో పూర్తి స్థాయి పసుపు బోర్డు ఏర్పాటు చేయలేకపోయారు. కానీ, దానికి సంబంధించిన ఇతర కార్యాలయాలు వచ్చాయి. జనవరిలో నిజామాబాద్‌లో స్పైసెస్ బోర్డు రీజినల్ ఆఫీసు ఏర్పాటు చేశారు.

ఇందులో పసుపు, మిర్చి రెండు పంటలకు సంబంధించిన వ్యవహారాల పర్యవేక్షణ ఉంటుంది. అంతే కాకుండా రైతులకు అందే పాలిషర్లు, బాయిలర్ల సంఖ్య గతంకంటే గణనీయంగా పెరిగింది. రాయితీ ధరపై వీటిని ఇస్తున్నారు. తరువాత కూడా ఈ అంశం రగులుతూనే ఉంది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ పాలమూరు ప్రజాగర్జనలో పసుపు బోర్డు గురించి ప్రకటించారు. ఆ తరువాత 2023 అక్టోబరులో ప్రభుత్వం గెజిట్ ఇచ్చేసింది. కానీ గెజిట్ మాత్రమే ఇచ్చింది తప్ప ఇంకేమీ ముందుకు కదల్లేదు. ఆ గెజిట్ లో కూడా ఫలానా చోట బోర్డు అని చెప్పలేదు. ఇన్నాళ్లకు మళ్లీ నిజామాబాద్ కేంద్రంగా తాత్కాలిక కార్యాలయంలో ఆన్‌లైన్ ద్వారా హడావుడిగా ప్రారంభోత్సవం చేస్తున్నారు. "నిజామాబాద్ పసుపు బోర్డు ప్రయత్నిస్తామని చాలాసార్లు అన్నాక మొత్తానికి ప్రకటించారు. అది రైతులు ఎప్పటినుంచో కోరుతున్నది. అయితే బోర్డు ప్రకటించడమే కాదు దానికి తగినన్ని నిధులు ఇవ్వాలి. అలాగే పసుపుకి మద్దతు ధర లేదు. పసుపుకి మద్దతు ధర వచ్చేలాగా ఈ బోర్డు ప్రయత్నం చేయాలి. దీంతోపాటు జీడి, కొబ్బరి, కాఫీ బోర్డులు, ఆయా పంటల ధరలు తగ్గినప్పుడు అవే స్వయంగా పంటను కొని అంతర్జాతీయ మార్కెట్లోకి ఎగుమతి చేసే పరిస్థితి ఉంది. పసుపు విషయంలో ఈ బోర్డు కూడా అలా చేస్తే మంచిది. దీంతోపాటుగా పరిశోధన మరింత పెంచి రైతుకు ఉపయోగ పడాలి." అని బీబీసీ తో అన్నారు రైతు స్వరాజ్య వేదికకు చెందిన కన్నెగంటి రవి. భారతదేశంలో పసుపు హిందూ సంప్రదాయంతో ముడిపడి ఉంది. అంతే కాకుండా ఆహార పదార్థాలు, సౌందర్య సాధనాలు, ఔషధాల్లోనూ పసుపును ఉపయోగిస్తారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు, ఎగుమతిదారు కూడా. 2022-23 సంవత్సరంలో 11.61 లక్షల టన్నులతో ప్రపంచంలో మూడింట రెండో వంతు పసుపు భారత్ ఉత్పత్తి చేయగా, పసుపులో ప్రపంచ వాణిజ్యంలో భారత్ కు 62% వాటా ఉంది. 2022-23లో భారత్ నుంచి వివిధ దేశాలకు 1.534 లక్షల టన్నుల పసుపు, పసుపు ఆధారిత ఉత్పత్తులు ఎగుమతయ్యాయి. దేశంలోని 20 రాష్ట్రాల్లో పసుపు పండించినా, ఎక్కువగా మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో ఉత్పత్తి అవుతోంది.

%ఫొటో క్యాప్షన్,52 సుగంధ ద్రవ్యాలకు కలిపి జాతీయ సుగంధ ద్రవ్యాల బోర్డు ఒకటి 1987లో కేరళలో ఏర్పాటు చేశారు.

పసుపు బోర్డులో ఎవరుంటారు? కేంద్రం పసుపు బోర్డుకు అధ్యక్షులను నియమిస్తుంది. అధ్యక్ష పదవితోపాటు ఆయుష్ మంత్రిత్వ శాఖ నుంచి సభ్యులు, కేంద్ర ప్రభుత్వ ఔషధాలు, వ్యవసాయం %a% రైతు సంక్షేమం, వాణిజ్యం %a% పరిశ్రమల శాఖలు, అలాగే మూడు రాష్ట్రాల నుంచి సీనియర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు (రొటేషన్ ప్రాతిపదికన), అలాగే పరిశోధనలో నిమగ్నమైన ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు, పసుపు రైతులు, ఎగుమతిదారులు సభ్యులుగా ఉంటారు. ఇక దీని కార్యదర్శిని వాణిజ్య శాఖ నియమిస్తుంది. ఈ సంస్థ కింద ప్రాంతీయ, డివిజినల్, ఫీల్డు కార్యాలయాలు ఉంటాయి. పసుపు బోర్డుకు కూడా ఇలాంటి బ్రాంచి కార్యాలయాలు దేశంలో పసుపు పండించే ఇతర ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

# మహాకుంభ మేళా: నాగ సాధువుగా మారడం ఎలా, ఏమేం పరీక్షలు ఉంటాయి?



రథాలు, ఏనుగులు, గుర్రాలు, ఒంటెలు, ఎస్‌యూవీలు, కత్తులు, త్రిశూలాలు, కొన్నిసార్లు చేతుల్లో గన్‌లు, శారీరక వ్యాయామ ప్రదర్శనలు.. ఇవ్వన్నీ మహాకుంభమేళాలో కనిపిస్తున్న దృశ్యాలు.

సాధారణంగా మనం 'అఖాడా' అనే పదం వినగానే రెజ్లింగ్‌కు సంబంధించినదిగా భావిస్తుంటాం. కానీ, కుంభమేళాలో అఖాడా అనే పదం సాధువులు, సన్యాసుల సంప్రదాయంతో ముడిపడి ఉంది. కుంభమేళాను ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఉన్న త్రివేణి సంగమం వద్ద, ఉత్తరఖాండ్‌లోని హరిద్వార్‌లో, మహారాష్ట్రలో ఉన్న నాసిక్‌లోని గోదావరి నది ఒడ్డున, మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో ఉన్న క్షిప్రా నది ఒడ్డున నిర్వహిస్తుంటారు. కుంభమేళా సమయంలోనే అఖాడాల్లోకి కొత్త సన్యాసులను కూడా చేర్చుకుంటూ ఉంటారు. 15 రకాల అఖాడాల్లో ఒకదానిలో చేరడం ద్వారా ఆ సన్యాసులు తాము ప్రపంచాన్ని త్యజించినట్లు భావిస్తుంటారు. అయితే, దీనికి ముందు వారెన్నో కఠిన పరీక్షలను ఎదుర్కోవాలి. కొన్ని ముఖ్యమైన క్రతువులు నిర్వహించాలి. ఆ తర్వాతనే, వారు లౌకిక ప్రపంచం నుంచి ఆధ్యాత్మిక ప్రపంచంలోకి ప్రవేశిస్తారు. అఖాడాలు హిందూ మతానికి చెందిన మఠాల వంటివి. బౌద్ధ మతం వ్యాప్తి చెందకుండా ఆది శంకరాచార్యులు అఖాడాలను స్థాపించినట్లు చెబుతారు.

" గ్రంథాలు నమ్మని వారిని ఆయుధాలతో ఒప్పించి, అఖాడాలు హిందూ మతాన్ని పునరుజ్జీవింపజేశాయి" అని మహానిర్వాణి అఖాడా కార్యదర్శి మహంత్ రవీంద్ర పురి చెప్పారు. అంతకుముందు కేవలం నాలుగు అఖాడాలు మాత్రమే ఉండేవి. కానీ, సిద్ధాంతాలు భిన్నంగా ఉండటంతో, వారు విడిపోతూ వచ్చారు. ప్రస్తుతం 15 ప్రధాన అఖాడాలు ఉన్నాయి. వాటిలో మహిళల కోసం పరి అఖాడా, కిన్నార్ అఖాడాను తాజాగా చేర్చారు. మహాకుంభ మేళాలో ప్రధాన ఆకర్షణ సన్యాసులు, నాగ సాధువులే. ఈ సమయంలో, ఆధ్యాత్మిక, మతపరమైన అంశాలను వారు ఒకరికొకరు పంచుకుంటూ, గ్రంథాలపై అధ్యయనం చేస్తారు. ప్రతి అఖాడాకు సొంతంగా దానికంటూ సంప్రదాయం ఉంటుంది. అంతకుముందు అఖాడాల్లో ఎక్కువగా శివుణ్ణి, విష్ణువును నమ్మేవారు. ప్రస్తుతం ఉదాసి, సిక్కు అఖాడాలు ఉన్నాయి. ఈ అఖాడాల్లో సుమారు ఐదు లక్షల మంది సాధువులు ఉంటారు. సన్యాసి ఏ వర్గానికి చెందిన వారో, ఆ వర్గం పేరుతో పాటు కొత్తపేరును జత చేస్తారు. సన్యాసిగా మారిన తర్వాత, కుటుంబంతో సంబంధ బాంధవ్యాలను వదిలేయాలి. చివరన తండ్రి పేరు పెట్టినట్లుగానే, గురువు పేరును జత చేస్తారు. ప్రొఫెసర్ డాక్టర్ అశోక్ త్రిపాఠి "నాగా సన్యాసియోం కా ఇతిహాస్" పేరుతో పుస్తకం రాశారు. ఈ పుస్తకంలో మూడో చాప్టర్‌లో వివిధ వర్గాలకు చెందిన సన్యాసుల నిబంధనలను వివరించారు. ఆ పుస్తకంలో వివరించిన నిబంధనలు కింద పేర్కొన్న విధంగా ఉన్నాయి..ఏ వ్యక్తి అయినా అఖాడాల్లో చేరాలన్నా లేదా నాగ సాధువులుగా మారాలన్నా నాగ సాధువు దగ్గర శిష్యరికం తీసుకోవాలి. శారీరకంగా ఎలాంటి లోపం ఉండకూడదు. సాధారణంగా 16 ఏళ్ల నుంచి 20 ఏళ్ల మధ్య వయసున్నయువకులు నాగ సాధువుగా మారే దీక్షను ప్రారంభించవచ్చు. దీక్ష ప్రారంభించే సమయంలో, వారి జుట్టును కత్తిరిస్తారు. 'మహా పురుష్' లేదా 'వస్త్రధారి' అనే పేరు పెడతారు. సీనియర్ నాగ సాధువు పర్యవేక్షణలో వారు శిక్షణ తీసుకోవాలి. ఈ సమయంలో, వారికి వ్యక్తిగతంగా గురువు ఉండరు. కానీ, అఖాడాలకు చెందిన ప్రధాన దైవమే వారికి అసలైన గురువు. శుభ్రపరచడం, వంట చేయడం, నాగఫణి వాయించడం, అస్త్రాల వాడుకలో శిక్షణ పొందడం వంటి ఆయనకు అప్పగించిన పనులన్నింటిన్నీ నాగ సాధువుగా మారాలనుకునే, అనుభవం లేని సన్యాసి చేయాలి. ఆ తర్వాత, సీనియర్ నాగ సాధువులు తమ శిష్యుల దీక్షను, పట్టుదలను చూసి సంతృప్తి చెందితే, నాగ దిగంబరులుగా దీక్ష చేయిస్తారు. ఇక వారు తిరిగి ఇంటికి వెళ్లలేరు. ఈ అఖాడాలకు చెందిన మహంత్ వారితో ప్రమాణం చేయిస్తారు. అంతేకాక, నాగ సాధువుగా మారేందుకు ఇతర నిబంధనలు కూడా ఉన్నాయి. తప్పనిసరిగా వాటిని తెలుసుకోవాలింభ్ సమయంలో, మూడు రోజులు ఉపవాస దీక్ష చేస్తూ మంత్రాలను జపించాలి. సొంతంగా శ్రాద్ధ కర్మలు నిర్వహించాలి. తన చేతులతో 21 తరాల వారికి పిండదానం చేయాలి. ఆ తర్వాత లౌకిక ప్రపంచంతో సంబంధాలను తెంచేసుకోవాలి. ప్రాపంచిక జీవనంలో ఉన్న తన గుర్తింపును తొలగించుకోవాలి. జుట్టు కత్తిరించుకోవాలి. కుంభమేళా జరిగే ప్రాంతంలోని నదిలో తెల్లవారుజామున పవిత్ర స్నానం చేసి, కేవలం లోదుస్తులు మాత్రమే ధరించాలి. దీంతో, వారు సాధువుగా పునర్జన్మ పొందినట్లు అవుతారు. నాగ సాధువులు, శరీరంపై ధూపం, భస్మాన్ని రాసుకుంటారు. శిక్షణ సమయంలోనే తాము తిరిగి సాధారణ సమాజంలోకి వెళ్లాలనుకుంటే వెళ్లొచ్చు. ఆలోచించుకునేందుకు సరిపడా సమయం ఉంటుంది. నాగ సాధువుగా మారేందుకు కనీసం రెండు నుంచి 12 ఏళ్ల సమయం పడుతుంది. దీనికి ఎలాంటి కాల పరిమితి ఉండదు. అయితే, మహిళా నాగ సాధువులు పూర్తిగా నగ్నంగా ఉండటానికి అనుమతి లేదు. వారు కుంకుమ పువ్వు రంగులో వస్త్రాలు ధరించాలి. ఈ రంగు వస్త్రాలు హిందూ మతంలోని త్యాగాన్ని ప్రతిబింబిస్తాయి. అంతకుముందు ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన కుంభమేళాలో మహిళా అఖాడాలకు గుర్తింపు లభించింది. 'మాయి అఖాడా' పేరును 'సన్యాసిని అఖాడా'గా మార్చారుప్తతో జదునాథ్ సర్కార్ రాసిన పుస్తకంలో, మహామండలేశ్వర్‌ను అంతకుముందు 'పరమహంస'గా పిలిచేవారని తెలిసింది. అఖాడాల్లో 8 గదులు, 52 మఠాలు ఉంటాయి. అఖాడాల సైజును బట్టి, దానిలో ఉండే సంఖ్య తక్కువగా ఉండొచ్చు. మహంత్ నేతృత్వంలో ప్రతి కేంద్రంలో మతపరమైన కార్యకలాపాలు నిర్వహిస్తారు

# కామపిశాచి.. మరణశిక్ష ఎలా తప్పింది.?




అయితే.. ఇంత దారుణమైన నేరం చేసిన దోషికి ఉరి శిక్ష ఒక్కటే సరైనదంటూ సీబీఐ వాదించింది. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను కూడా తన వాదనలో ఉదహరించింది. సంజయ్‌రాయ్‌కి ఉరి శిక్ష విధించడం అన్నివిధాలా సరైందేనని, అందుకు 50 మంది సాక్షుల వాంగ్మూలాలు, సీసీటీవీ ఫుటేజ్ అనాలసిస్..'నా పేగు తెంచుకుని పుట్టినోడే కావొచ్చు.. అయినా సరే ఈ భూమ్మీద జీవించే హక్కు లేదు' అంటూ ఆ తల్లి తన కుమారుడి మరణాన్ని కోరుకుంది. ఉరి శిక్ష ఒక్కటే సరైనది అని ఆ తల్లి కూడా నినదించింది. ఒకవేళ కోర్టు గనక ఉరిశిక్ష వేస్తే.. ఆ శిక్షను మార్చేందుకు అప్పీల్ కూడా చేయబోమని కుటుంబం మొత్తం ఒక్కమాటపైనే నిలబడింది. యావత్ భారతావనిని కుదిపేసిన అత్యంత జుగుప్సాకర అత్యాచార, హత్య కేసులో దోషి సంజయ్‌రాయ్‌కి ఏ శిక్ష విధిస్తారోనని దేశం మొత్తం ఉత్కంఠతో ఎదురుచూసింది. ఈ కేసులో సీబీఐ కూడా బలమైన వాదనలు వినిపించింది. అయితే.. దోషి సంజయ్‌రాయ్‌కి చనిపోయేంత వరకు జైలు శిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది కోల్‌కతా సీల్దా కోర్టు. కోల్‌కతాలోని ఆర్జీకర్ హాస్పిటల్‌లో.. ఒక ట్రైనీ డాక్టర్‌ను అత్యాచారం చేసి దారుణంగా హతమార్చిన సంజయ్ రాయ్‌ని సీల్దాలోని డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు ఈనెల 18న దోషిగా తేల్చింది. ఈ కేసులో అన్ని పక్షాల వాదనలు విన్న సీల్దా కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనిర్బన్ దాస్.. దోషిని చనిపోయేదాకా జైల్లో పెట్టి శిక్షించడమే సరైంది అంటూ తీర్పు ఇచ్చారు.అయితే.. ఇంత దారుణమైన నేరం చేసిన దోషికి ఉరి శిక్ష ఒక్కటే సరైనదంటూ సీబీఐ వాదించింది. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను కూడా తన వాదనలో ఉదహరించింది. సంజయ్‌రాయ్‌కి ఉరి శిక్ష విధించడం అన్నివిధాలా సరైందేనని, అందుకు 50 మంది సాక్షుల వాంగ్మూలాలు, సీసీటీవీ ఫుటేజ్ అనాలసిస్, బలమైన బయోలాజికల్ శాంపిల్స్ సాక్ష్యమని చెప్పింది. దర్యాప్తులో సేకరించిన ఆధారాల ఆధారంగా సంజయ్‌రాయ్‌కి ఉరి శిక్షే సరైందని సీబీఐ తరపు న్యాయవాదులు వాదించారు. అందుకే, ఈ హత్యాచార ఘటనను 'అరుదైన కేసులలోనే అరుదైన కేసుగా' పరిగణించాలని సీబీఐ కోర్టును కోరింది. సమాజంపైనా, వ్యవస్థలపైనా ప్రజల్లో విశ్వాసం ఉండాలంటే.. అత్యధిక శిక్ష విధించాలనే తాము కోర్టును ప్రార్థిస్తున్నాం అంటూ వాదనలు వినిపించింది సీబీఐ. చనిపోయిన వ్యక్తి ఎంతో ప్రతిభావంతురాలని, డాక్టర్లకే రక్షణ లేకపోతే ఇంకేం చేయాలని కోర్టుకు విన్నవించింది. అయితే.. ఈ కేసులో తీర్పు ఇవ్వడానికి ముందు.. సీల్దా కోర్టు జడ్జ్ అనిర్బన్ దాస్ కొన్ని కీలక కామెంట్స్ చేశారు. ఈ కేసు 'అరుదైనది' అని తాము భావించడం లేదని స్పష్టం చేశారు. అందువల్లే, దోషికి మరణశిక్ష కాకుండా చనిపోయే వరకు జైలు శిక్ష విధించడమే సరైందిగా భావించి తీర్పు ఇస్తున్నట్టు ప్రకటించారు. అలాగే, దోషి సంజయ్‌రాయ్‌కి 50వేల రూపాయల జరిమానా కూడా విధించింది కోర్టు. మరోవైపు, బాధితురాలి కుటుంబానికి 17 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాల్సిందిగా బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

ఈ తీర్పుపై సీఎం మమతా బెనర్జీ స్పందించారు. దోషికి మరణ శిక్ష విధిస్తేనే బాధితురాలి కుటుంబానికి న్యాయం జరుగుతుందంటూ రియాక్ట్ అయ్యారు. అటు బాధితురాలి తల్లిదండ్రులు కూడా కోర్టు తీర్పుపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. సీబీఐ విచారణపైనా, పరిహారంపైనా కొన్ని వ్యాఖ్యలు చేశారు. తాము పోరాడింది న్యాయం కోసం తప్ప పరిహారం కోసం కాదని కామెంట్ చేశారు. తమ కూతురిపై జరిగిన నేరంలో చాలామంది ప్రమేయం ఉందని, కాని ఆ నిందితులను పట్టుకోవడంలో సీబీఐ పూర్తిగా విఫలమైందంటూ ఆరోపించారు. భవిష్యత్తులో ఇలాంటి నేరాలను అరికట్టాలంటే.. నేరస్తులకు జీవించే హక్కు ఉండకూడదంటూ వాదించారు. కోర్టు తీర్పు రాగానే.. కోర్టు ప్రాంగణంలోని ప్రజలు కూడా నినాదాలు చేశారు. 'ఈ పాశవిక హత్యాచారం చేసింది సంజయ్ రాయ్ ఒక్కడే కాకపోవచ్చని, ఇంకొందరు వ్యక్తులు కూడా ఉండి ఉండొచ్చని' గట్టిగా అరుస్తూ నినాదాలు చేశారు.

ఇదిలా ఉంటే.. దోషి సంజయ్ రాయ్ మాత్రం తాను ఏ తప్పూ చేయలేదని చివరి వరకూ వాదించాడు. ఈ కేసులో తనను అక్రమంగా ఇరికించారని చెప్పుకున్నాడు. తనను చిత్ర హింసలకు గురి చేసి.. వాళ్లు కోరుకున్న దానిపై సంతకం చేయించారని, తనకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదని చెప్పుకొచ్చాడు. సీబీఐ కస్టడీలో ఉన్నప్పుడు.. కనీసం వైద్య పరీక్షలకు కూడా తీసుకెళ్లలేదని వాదించాడు. తానే గనక వైద్యురాలిపై అత్యాచారం చేసి ఉంటే.. తన మెడలో ఉన్న రుద్రాక్షమాల ఆ క్షణంలోనే తెగిపోయేదంటూ కోర్టు హాలులో చెప్పాడు. సంజయ్‌రాయ్ వాదనలు విన్న న్యాయమూర్తి గట్టిగానే స్పందించారు. 'మూడు గంటల పాటు నీ వాదనలు విన్నానన్న విషయం మరిచిపోవద్దు' అంటూ దోషి సంజయ్‌రాయ్‌కి గుర్తు చేశారు. తన ముందున్న అభియోగాలు, సాక్ష్యాలు, దస్త్రాలు అన్నీ పరిశీలించే దోషిగా తేల్చినట్టు స్పష్టం చేశారు. ఫైనల్‌గా.. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 64, 66, 103 ఆఫ్ 1 కింద సంజయ్‌రాయ్‌ని దోషిగా ప్రకటించారు.

ఇదిలా ఉంటే.. ట్రైనీ డాక్టర్‌ను అత్యంత పాశవికంగా హత్యాచారం చేసిన దోషికి.. ఉరిశిక్ష విధించాలంటూ పశ్చిమ బెంగాల్‌లో మరోసారి నిరసనలు మొదలయ్యాయి. సీల్దా కోర్టు ఎదుట ఆర్జీకర్ మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్ నిరసనకు దిగారు. నిందితుడికి ఉరిశిక్ష విధించాల్సిందేనని పట్టుబట్టారు. తమ వద్ద ఉన్న ఆధారాలతో కోర్టు తీర్పుపై హైకోర్టులో అప్పీల్ చేస్తామన్నారు వైద్య విద్యార్థులు. చూస్తుంటే.. బెంగాల్ మరోసారి మండేలాగే కనిపిస్తోందీ వ్యవహారం.ఇకపై ఏం జరుగుతుంది? ఒకటి మాత్రం నిజం. ఈ పోరాటం ఇప్పట్లో ఆగదు. సంజయ్‌రాయ్‌కి ఉరి శిక్ష పడేంత వరకు విశ్రమించేది లేదని భీష్మించుకు కూర్చున్నారు ఆర్జీకర్ హాస్పిటల్ వైద్యులు, వైద్య విద్యార్థులు. అటు బెంగాల్ ప్రభుత్వం కూడా తీర్పుపై అసంతృప్తిగానే ఉంది. నిందితుడికి మరణశిక్షే సరైందని తాము మొదటి నుంచి డిమాండ్ చేస్తున్నామంటూ సీఎం మమతా బెనర్జీ వాయిస్ రైజ్ చేశారు. తాము నిష్పాక్షింగా దర్యాప్తు చేస్తున్న కేసును.. బలవంతంగా సీబీఐకి ట్రాన్స్‌ఫర్ చేయించారని గట్టి ఆరోపణలే చేశారు సీఎం మమతా. అసలు.. సంజయ్ రాయ్‌కి ఉరి శిక్ష పడకపోవడానికి సీబీఐనే కారణం అంటూ మరింత ఘాటుగా విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఒకవేళ.. ఈ కేసును బెంగాల్ పోలీసులే గనక విచారించి ఉంటే.. సంజయ్ రాయ్‌కి మరణశిక్ష పడేలా శాయశక్తులా ప్రయత్నించేవారు అంటూ రియాక్ట్ అయ్యారు. ఇలాంటి దారుణమైన నేరాల్లో దోషులను ఉరితీయాల్సిందేనని, జీవిత ఖైదు అనేది చాలా చిన్న శిక్ష అని అభిప్రాయపడ్డారు సీఎం మమతా. ముఖ్యమంత్రే కాదు.. అటు సీబీఐ కూడా అసంతృప్తిగానే ఉంది ఈ తీర్పుపై. దీంతో డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌పై హైకోర్టులో అప్పీల్ చేసే అవకాశం కనిపిస్తోంది. సీల్దా కోర్టులో సైతం సంజయ్‌రాయ్‌కు ఉరిశిక్ష వేయాలనే వాదించినప్పటికీ.. కోర్టు మాత్రం తన దగ్గరున్న సాక్ష్యాలు, ఆధారాలు, ఘటన తీవ్రత ఆధారంగా జీవిత ఖైదు విధించింది. మరోవైపు.. సంజయ్ రాయ్ కూడా అప్పీల్‌కు వెళ్లేలాగే ఉన్నాడు. తాను ఎలాంటి నేరం చేయలేదని వాదిస్తున్నాడు. మరణశిక్ష విధించినా.. అప్పీల్ చేసుకునేందుకైతే అవకాశం ఉంటుంది. సో, హైకోర్టు అటుపైన సుప్రీంకోర్టుకు వెళ్లినా ఆశ్చర్యం లేదు. కాకపోతే.. సీబీఐ ఎలాంటి వాదనలు వినిపిస్తుందన్నదే ఇక్కడ ఇంపార్టెంట్. నిర్భయ ఘటనలోనే నిందితులకు మరణశిక్ష పడింది. అలాంటిది.. ఈ అభయ ఘటన అంతకు మించి జరిగిందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సీబీఐ చేసే వాదనలు, చూపించే సాక్ష్యాధారాలు, ఆ తీవ్రతను బట్టే సంజయ్‌రాయ్‌కి ఉరిశిక్ష పడే ఇక బాధితురాలి తల్లిదండ్రులు కూడా సీబీఐ విచారణపైనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. దోషికి జీవిత ఖైదు విధించడం పైనా అసంతృప్తి వ్యక్తం చేశారు. సో, ఈ లెక్కన.. బాధితురాలి తల్లిదండ్రులను కూడా ఈ తీర్పును, సీబీఐ విచారణను సవాల్ చేస్తూ పైకోర్టుకు వెళ్లే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం కనిపిస్తున్న వాతావరణం ఏంటంటే.. సంజయ్‌రాయ్‌కి జీవితఖైదు విధిస్తూ తీర్పు రావడంపై తీవ్ర అసంతృప్తి అయితే ఉంది. అందులో నో డౌట్. నిన్నటి దాకా ఉరి శిక్ష వేస్తారనే ఎవరికి వారు ఊహించుకున్నారు. సో.. ఆ రకంగా చూసినా.. సంజయ్ రాయ్‌కి ఉరిశిక్ష విధించే వరకూ ఈ పోరాటం ఆగకపోవచ్చు.

2024 ఆగస్ట్ 9. కోల్‌కతా ఆర్జీ కర్ హాస్పిటల్‌లో సెకండియర్ పీజీ చేస్తున్న 31 ఏళ్ల ట్రైనీ డాక్టర్.. నైట్ డ్యూటీ తర్వాత కొలీగ్స్‌తో కలిసి సెమినార్ హాల్‌లో డిన్నర్ చేసింది. 36 గంటల పాటు డ్యూటీ చేసి అలసిపోయి.. విశ్రాంతి కోసం అదే సెమినార్ హాల్‌లోకి వెళ్లి చిన్న కునుకు తీసింది. తెల్లారే సరికి దారుణ హత్యకు గురైంది. మామూలు హత్య కాదది. నిర్భయను ఎంతలా టార్చర్ చేశారో.. అంతకంటే దారుణంగా హింసించి చంపారు. ఎంత పాశవికం కాకపోతే.. ట్రైనీ డాక్టర్ కళ్లల్లో గాజు ముక్కలు ఉంటాయి. మొహం మొత్తం గాట్లు, ఒంటి నిండా గాయాలు. కళ్లల్లోంచి, నోట్లోంచి, కడుపులోనూ రక్తం. పోస్ట్‌మార్టం వివరాలు విన్న ప్రతి ఒక్కరు చలించిపోయారు. అంతేకాదు.. అత్యాచారం చేసే సమయంలో.. ఆమె అరవకుండా ఉండేందుకు గొంతును గట్టిగా అదిమారు. ఆ బలప్రయోగానికి థైరాయిడ్ గ్రంధి విరిగిపోయింది. ఉదయాన్నే.. తోటి డాక్టర్లు వచ్చి చూసే సరికి ఆ ట్రైనీ డాక్టర్ ఏ స్థితిలో ఉన్నారో తెలుసా. మృతురాలి కాళ్లు 90 డిగ్రీలకు నిలువునా విడదీసి ఉన్నాయని చూసిన వాళ్లు స్టేట్‌మెంట్ ఇచ్చారు. నాలుగు పేజీల పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లోనూ.. అభయ ప్రైవేట్ భాగాల నుంచి రక్తస్రావం జరిగిందనే ఉంది. ఆమె మెడ ఎముక కూడా విరిగినట్లు గుర్తించారు. పోస్ట్‌మార్టం రిపోర్ట్స్ ప్రకారం.. అంత దీనస్థితిలో ఉన్నప్పటికీ తన ప్రాణాలను కాపాడుకోడానికే ప్రయత్నించింది ఆ ట్రైనీ డాక్టర్. కళ్లల్లో నుంచి, నోట్లో నుంచి, ప్రైవేట్ పార్ట్స్ నుంచి రక్తస్రావం అవుతున్నా.. స్పృహ ఉన్నంత వరకు ఎదురుతిరిగింది. చివరకు ఓడిపోయింది.ఇంత దారుణంగా చంపేస్తే.. పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్‌లోనూ నివ్వెరపోయే వాస్తవాలు బయటపడితే.. కొందరు మాత్రం ఇది హత్య కాదు ఆత్మహత్య అని ప్రచారం చేశారు. అంటే.. ఎవరినో కాపాడే ప్రయత్నం గట్టిగా జరుగుతోందంటూ ఆనాడే అనుమానించారు చాలామంది. అసలు.. ఈ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడానికి కారణం కూడా.. ఈ ఘటనను ఆత్మహత్యగా చిత్రీకరించాలనుకోవడమే. కొందరు అధికారుల తీరుపై అనుమానం పెరిగి డాక్టర్లు ఆందోళన చేయడంతో దేశమొత్తానికి తెలిసింది. దాంతో.. దర్యాప్తులో వేగం కూడా పెరిగింది. అసలు.. ఆ రోజు రాత్రి ఏం జరిగింది, ఎవరెవరు వచ్చారని ఆరా తీశారు. అప్పుడు కనిపించిన ఒకేఒక్కడు.. సంజయ్‌రాయ్. ఇంతకీ ఎవరీ సంజయ్‌రాయ్. ఒక సివిక్ సర్వీస్ వాలంటీర్. కాంట్రాక్ట్ ఉద్యోగి. నెలకు 12 వేల జీతం. పోలీసులకు హెల్పర్‌గా ఉంటాడు. పోలీస్ ఇన్‌ఫార్మర్‌గా అపోజిషన్ లీడర్ల మీద నిఘా పెడుతుంటాడు. అప్పుడప్పుడూ ట్రాఫిక్ డ్యూటీ చేస్తూ.. అనారోగ్యంతో ఉన్న పోలీసులకు సాయం చేస్తూ ఉంటాడు. కానిస్టేబుల్స్‌కి ఉండే అన్ని రకాల వెసులుబాట్లూ ఉంటాయి గనుక.. ఆర్జీకర్ ఆస్పత్రిలో ప్రతీ వార్డుకీ, ప్రతీ డిపార్ట్‌మెంట్‌కీ చాలా ఈజీగా వెళ్లి వచ్చేవాడు. సంజయ్‌రాయ్ గతంలో తప్పతాగి అదే ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్లతో అసభ్యంగా ప్రవర్తించినట్టు ఫిర్యాదులున్నాయి. పైగా గతంలో నాలుగు పెళ్లిళ్లు అయ్యాయి. సంజయ్‌రాయ్ ప్రవర్తన నచ్చక ముగ్గురు భార్యలు వెళ్లిపోతే.. నాలుగో భార్య క్యాన్సర్‌తో చనిపోయింది. పోర్న్ వీడియోలను విపరీతంగా చూడడం సంజయ్‌కు ఉన్న మరో హాబీ. సీసీఫుటేజ్ ఆధారంగా సంజయ్ రాయ్‌ని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. అతన్ని విచారించాక, అతని మాటలు విని ఆశ్చర్యపోయారు. పోలీసులకు దొరికిన తర్వాత కూడా.. ఏం చేసుకుంటారో చేసుకోండని కాలర్ ఎగరేశాడని చెప్పారు పోలీసులు.అయితే.. ఇంత దారుణానికి పాల్పడింది ఒక్కడే అయి ఉండడు అనేది ప్రధాన అనుమానం. అభయపై అత్యాచారం చేసింది ఒక్కడు కాదు చాలా మంది అనే ఆరోపణలు వినిపించాయి. ఇప్పటికీ.. బాధితురాలి తల్లిదండ్రులు చేస్తున్న వాదన అదే. పోస్ట్‌మార్టమ్ రిపోర్టును లోతుగా చదివిన సువర్ణో గోస్వామి అనే ఓ డాక్టర్ చెప్పిన దాని ప్రకారం.. కనీసం 10 మంది మృగాళ్లు ఆమెపై అఘాయిత్యం చేసి ఉంటారని చెప్పారు. అభయ మృతదేహాన్ని రహస్యంగా దహన సంస్కారం చేసి.. అవసరమైనప్పుడు రెండోసారి పోస్ట్‌మార్టం చేసే ఛాన్స్ లేకుండా చేశారన్నది మరో అభియోగం. ఇక ఆ సమయంలో కాలేజ్ ప్రిన్సిపాల్‌గా ఉన్న సందీప్ కామెంట్స్ వింటే.. ఎవరికైనా మంటెక్కిపోద్దీ. 'రాత్రి పూట సెమినార్ హాల్లో ఆమెకేం పని.. ఒంటరిగా ఎందుకుంది' అంటూ ఆమె క్యారెక్టర్‌ని శంకించాడు. ఆ వ్యాఖ్యలపై నిరసనలు రావడంతో.. రాజీనామా చేశాడు. కానీ.. కొన్ని గంటల్లోనే అతడికి ప్రమోషన్ ఇచ్చి కోల్‌కతా నేషనల్ మెడికల్ హాస్పిటల్‌లో పోస్టింగ్ ఇచ్చింది మమతా సర్కార్. అయితే.. ఈ కేసులో దోషుల్ని కఠినంగా శిక్షించాలంటూ స్వయంగా సీఎం మమతా బెనర్జీ కూడా రోడ్డుమీదకొచ్చి నినాదాలిచ్చారు. అయినా సరే.. ఈ కేసులో నిందితుడికి పోలీసులతో సంబంధాలు ఉన్నాయంటూ ఆరోపించారు బాధితురాలి తల్లిదండ్రులు. వెంటనే స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిగిపాలని కోరారు. అదే సమయంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చెలరేగడంతో.. హైకోర్టు ఈ కేసు విచారణను తీసుకుంది. హత్యాచార ఘటన కేసును సీబీఐకి బదిలీ చేయాలని కోల్‌కతా హైకోర్టు ఆదేశించింది. అయితే.. ఈ కేసును దర్యాప్తు చేసిన సీబీఐ.. సంచలన విషయాలు చెప్పింది. సామూహిక అత్యాచారం జరిగి ఉంటుందని అనుమానిస్తున్న వేళ.. ఆ ప్రచారాన్ని సీబీఐ తోసిపుచ్చింది. సాక్ష్యాలను బట్టి చూస్తే సంజయ్ రాయ్ ఒక్కడే అభయపై అత్యంత పాశవికంగా అత్యాచారం చేసి, హత్యచేశాడని తేల్చింది. దీంతో సీబీఐ విచారణపైనా కొందరు అనుమానాలు వ్యక్తం చేశారు.సంజయ్ రాయ్‌ని దోషి అని తేల్చినా.. కోర్టు జీవిత ఖైదు శిక్ష విధించినా.. ఆరోజు ఏవైతే అనుమానాలు ఉన్నాయో ఇప్పటికీ అవే అనుమానాలు వెంటాడుతున్నాయి కొందరిని. సంజయ్ రాయ్ ఒక్కడే హత్యాచారం చేసి ఉండడు అనేది తల్లిదండ్రుల వాదన. కొందరు డాక్టర్లు కూడా ఇదే అనుమానం వ్యక్తం చేశారు. ఇక.. ఈ కేసులో కీలకమైన వ్యక్తులను తప్పించే ప్రయత్నం చేశారనేది మరో వాదన. బెంగాల్ పోలీసులు విచారించినప్పుడు, ఈ కేసును సీబీఐ టేకప్ చేసినప్పుడు ఏవైతే అనుమానాలు ఉన్నాయో.. ఇప్పటికీ అవి అలాగే ఉన్నాయి. మరి.. ముమ్ముందు ఈ కేసులో ఎలాంటి మలుపులు చోటు చేసుకుంటాయో చూడాలి.

## గజ గజ.. వరుస మరణాలతో స్మశానంగా మారుతున్న గ్రామం.. వామ్మో.. ఏం జరుగుతోంది..



ప్రకృతి అందాలకు నెలవైన జమ్ము-కాశ్మీర్‌లో ఓ గ్రామం ఇప్పుడు అంతుచిక్కని మరణాలతో కలకలం రేపుతోంది. కేవలం 45 రోజుల వ్యవధిలో 17 మంది ప్రాణాలను అంతుచిక్కని రుగ్మత బలితీసుకుంది. ఇంకా చాలా మంది ప్రాణాపాయ స్థితిలో జమ్ములోని ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ మరణాల మిస్టరీ తేల్చేందుకు రేద్ర హెూంశాఖ వివిధ మంత్రిత్వ శాఖలతో కలిపి ఒక బృందాన్ని రాష్ట్రానికి పంపించింది.%ప్రకృతి అందాలకు నెలవైన జమ్ము-కాశ్మీర్‌లో ఓ గ్రామం ఇప్పుడు అంతుచిక్కని మరణాలతో కలకలం రేపుతోంది. కేవలం 45 రోజుల వ్యవధిలో 17 మంది ప్రాణాలను అంతుచిక్కని రుగ్మత బలితీసుకుంది. ఇంకా చాలా మంది ప్రాణాపాయ స్థితిలో జమ్ములోని ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ మరణాల మిస్టరీ తేల్చేందుకు కేంద్ర హెూంశాఖ వివిధ మంత్రిత్వ శాఖలతో కలిపి ఒక బృందాన్ని రాష్ట్రానికి పంపించింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం సైతం ఆరోగ్య శాఖ, పోలీసు శాఖలతో విచారణ జరిపిస్తోంది. జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని రాజౌరీ జిల్లాలో బుధాల్ గ్రామం ఈ అంతుచిక్కని మరణాలకు నిలయంగా మారింది.గత ఏడాది (2024) డిసెంబర్ 7న ఈ మరణ మృదంగం మోగింది. సామూహిక భోజనాల్లో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు తీవ్ర అస్వస్థతకు గురవగా, వారిలో ఏకంగా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత డిసెంబర్ 12న ఒకే కుటుంబానికి చెందిన 9 మంది అస్వస్థతకు గురికాగా, ముగ్గురు ప్రాణాలు విడిచారు. మూడవ ఘటన జనవరి 12న నమోదైంది. ఒక కుటుంబానికి చెందిన 10 మంది సామూహిక భోజనాల్లో అస్వస్థతకు గురయ్యారు. వారిలో ఆరుగురు చిన్నారులు జమ్ములోని %ూవీ+ూ% ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా.. గురువారం పదేళ్ల జబీనా కౌసర్ చనిపోయింది. ఆమె సోదరి 15 ఏళ్ల యస్మీన్ కౌసర్ చికిత్స పొందుతూ ఆదివారం ప్రాణాలు విడిచింది. ఈ మరణంతో మొత్తం మృతుల సంఖ్య 17కు చేరింది.

వరుసగా నమోదవుతున్న మిస్టరీ మరణాలపై వైద్యారోగ్య శాఖకు చెందిన అధికారులు విచారణ చేపట్టారు. గ్రామంలోని 3,000 మందిని ఇంటింటికీ వెళ్లి సర్వే చేశారు. అక్కడ నీరు, ఆహారం సహా వివిధ రకాల శాంపిళ్లను సేకరించి ల్యాబ్ టెస్టులకు పంపించారు. ఇన్‌ఫ్లుయెంజా తరహా ఆనవాళ్లు లేదా నీరు, ఆహారం కలుషితమైన దాఖలాలేవీ ఆ టెస్ట్ రిపోర్టుల్లో కనిపించలేదు. దాంతో మరింత అడ్వాన్స్‌డ్ పరీక్షల కోసం ప్రఖ్యాత జాతీయ సంస్థలు %×జవీ=%, నేషన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (%చీ×ఎ%), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (%చీజణజ), జూ×=, ఐ=ఖూ, చండీగఢ్ వంటి సంస్థలు రంగంలోకి దిగి నిర్వహించిన పరీక్షల్లోనూ అనుమానించదగ్గ ఆనవాళ్లు ఏవీ లభించలేదు. మరణాలకు దారితీసిన కారణాలు కూడా తెలియలేదు.చనిపోయినవారంతా 1.5 కి.మీ పరిధిలో నివసించే 3 కుటుంబాలకు చెందినవారని పోలీసుల విచారణలో తేలింది. అంతకు మించి మరణాల వెనుక కారణమేంటి అన్నది పోలీసుల కోణంలోనూ ఎలాంటి ఆధారం లభించలేదు. అయితే మొదటి మరణం సంభవించినప్పటి నుంచి గ్రామంలో వైద్య సిబ్బంది అంబులెన్సులతో పాటు అందుబాటులో ఉన్నారు. చనిపోయిన 3 కుటుంబాలకు చెందిన ఇళ్లకు తాళాలు వేశారు. వారితో బంధుత్వాలు, సంబంధాలు కలిగిన 21 మందిని ప్రభుత్వ వసతి గృహాలకు తరలించి అబ్జర్వేషన్లో ఉంచారు. మరోవైపు ఏదైనా మెడికల్ ఎమర్జెన్సీ తలెత్తితే వారిని తరలించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.ఇదిలా ఉంటే.. అంతుచిక్కని అనారోగ్యంతో మరణించినవారికి %జూ×=-××ు=% అటాప్సీ (శవ పరీక్ష) నిర్వహించింది. మృతదేహాల్లో న్యూరోటాక్సిన్స్ ఉన్నాయని అటాప్సీ రిపోర్టులో తేలింది. మరోవైపు కేంద్ర హెూంశాఖ ఏర్పాటు చేసిన ఇంటర్-మినిస్టీరియల్ టీమ్ కూడా ఈ అంశంపై విచారణ జరుపుతోంది. ఈ బృందంలో హెూంశాఖతో పాటు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, రసాయినాలు ఎరువుల శాఖ, నీటి వనరుల శాఖకు చెందిన నిపుణులు ఉన్నారు.

అంతుచిక్కని వరుస మరణాలతో గ్రామం స్మశానంగా మారుతోంది. జనవరి 12-17 తేదీల మధ్య తన ఐదుగురు పిల్లలు, మేనమామ %-% అత్తలను కోల్పోయిన మహ్మద్ అస్లాం తన వ్యవసాయ భూమిలో సమాధులు నిర్మించారు. ఇప్పుడు మిగిలిన ఏకైక కుమార్తె యస్మీనా జాన్ ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. అంతకంటే ముందు డిసెంబర్ 12న అస్లాం కజిన్ సోదరుడు మహ్మద్ రఫీఖ్ తన గర్భవతి భార్యతో పాటు ముగ్గురు చిన్నారులను కోల్పోయాడు. వరుస మరణాలతో గ్రామస్థుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. గ్రామస్థులు పెళ్లి భోజనాలు సహా సామూహిక భోజనాలు చేయాలంటే వణికిపోతున్నారు. మరోవైపు ఈ మూడు కుటుంబాలు మినహా మిగతా గ్రామవాసుల్లో మరెవరూ అస్వస్థతకు గురికాకపోవడం ఉపశమనం కల్గించే అంశం.

వరుస మరణాలకు స్పష్టమైన కారణం తెలియకున్నా అటాప్సీ నివేదిక మాత్రం మృతదేహాల్లో న్యూరోటాక్సిన్లు ఉన్నాయని చెబుతోంది. న్యూరోటాక్సిన్ అనేది నాడీ కణాలను (న్యూరాన్లు) దెబ్బతీయడం లేదా బలహీనపరచడం ద్వారా నాడీ వ్యవస్థ యొక్క సాధారణ పనితీరును దెబ్బతీసే విష పదార్థం. న్యూరోటాక్సిన్లు మెదడు, వెన్నెముకతో పాటు నరాలను ప్రభావితం చేస్తాయి. ఈ టాక్సిన్ రకాలు, తీవ్రతను బట్టి వివిధ రకాల లక్షణాలతో మనిషి తీవ్ర అనారోగ్యం పాలవుతాడు. ప్రాణాలు కూడా కోల్పోతాడు.ఈ పదార్థాలు బ్యాక్టీరియా, మొక్కలు లేదా జంతువులు వంటి సహజ జీవుల ద్వారా తయారవుతాయి. లేదా సింథటిక్ రసాయనాల ద్వారా కూడా తయారు చేయవచ్చు. గ్రామంలో మరణాలు న్యూరోటాక్సిన్ల వల్ల సంభవించాయని ఆరోగ్య శాఖ నిపుణులు భావిస్తున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల (%+వీజ%) రాజౌరి ప్రిన్సిపాల్ డాక్టర్ %ూూ% భాటియా మాట్లాడుతూ మరణించిన వ్యక్తులంతా దాదాపు ఒకే రకమైన లక్షణాలను ప్రదర్శించారని చెప్పారు. వాటిలో మెదడు వాపు లేదా ఎడెమా వంటి లక్షణాలు ఎక్కువగా కనిపించాయని అన్నారు. దేశంలోని అగ్రశ్రేణి ప్రయోగశాలలు విశ్లేషించిన నమూనాలలో న్యూరోటాక్సిన్లు ఉన్న విషయం బయటపడిందని, మెదడు దెబ్బతినడానికి అవే కారణమయ్యాయని డాక్టర్ భాటియా వివరించారు. మెదడుకు జరిగే నష్టాన్ని తాము కొంతమేర మాత్రమే అడ్డుకోగలమని, రోగి మెదడు తీవ్రంగా దెబ్బతిన్నట్టయితే ప్రాణాలు కాపాడ్డం అసాధ్యమని వెల్లడించారు. వైరస్ లేదా బ్యాక్టీరియా కారణంగా ఈ మరణాలు సంభవిస్తున్నాయని, ఇవి ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని తొలుత ఆందోళన చెందినప్పటికీ, మరణాలకు కారణం వైరస్, బ్యాక్టీరియా కారణం కాదని, అంటువ్యాధిలా విస్తరించే ప్రమాదం లేదని %చీజణజ, చీ×ఎ% సంస్థలు తమ ల్యాబ్ టెస్టుల అనంతరం తేల్చాయి. కేవలం న్యూరోటాక్సిన్లే అక్కడి వ్యక్తుల మరణాలకు కారణమవుతున్నాయని తేలింది. అవి ఎలా ఉత్పత్తి అయ్యాయి%ౌ% గ్రామస్తుల శరీరాల్లోకి ఎలా చేరాయి అన్నదే ఇప్పుడు తేలాల్సి ఉంది.

## చెప్పుల దుకాణం భారీ ఆఫర్.. కేవలం రూ.1కే ఖరీదైన బ్రాండెడ్ షూస్.. సీన్ కట్ చేస్తే..

మధ్యాహ్నం 12 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆఫర్‌ను అందించారు. దీంతోపాటు షాపులో ఇతర ఆఫర్లు కూడా అందుబాటులో ఉంటాయని ప్రకటనలో పేర్కొన్నారు. యాడ్ రీల్ చూసిన జనాలు బూట్ల కొనుగోలు కోసం దుకాణానికి బారులు తీరారు. షాప్ ఇచ్చిన ఆఫర్ మేరకు మొదట వచ్చిన 75 మందికి బదులు వెయ్యి మందికి పైగా అక్కడకు చేరుకున్నారు. ఆదివారం ఉదయం నుంచే మహిళలు సహా పెద్ద సంఖ్యలో జనాలు దుకాణం ముందు బారులు తీరారు.ఒకటి కొంటే ఒకటి ఫ్రీ.. రూ.999కి రెండు జతలు.. రూ.5000 బిల్లు చేసిన కస్టమర్‌కి ఊహించని సర్‌ప్రైజ్ గిఫ్ట్.. ఇలాంటి ప్రకటనలు తరచూ మనం చూస్తూనే ఉంటాం. అలాగే, పదివేల వస్తువును మొదటి వంద మందికి తక్కువ కేవలం ఒక్కరూపాయికే ఇచ్చేస్తున్నాం ..అంటూ కూడా పలు సందర్భాల్లో వ్యాపారులు భారీ ఆఫర్లు, డిస్కౌంట్లు, ఉచితాలను ప్రకటిస్తుంటారు. ఇక వాటి ఆఫర్ల కోసం ఎగబడే జనాల అవస్థలు మాత్రం వర్ణనాతీతంగా మారుతుంటాయి. కొన్ని కొన్ని సందర్భాల్లో ఇలాంటి వ్యాపార ప్రకటనల కారణంగా ప్రజలు గాయపడిన సందర్భాలు, ప్రాణాలు కూడా కోల్పోయిన ఘటనలు సోషల్ మీడియాలో మనం చూశాం. అలాంటిదే కేరళలో ఒక షూ కంపెనీ కూడా కస్టమర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. పూర్తి వివరాల్లోకి వెళితే..కేరళలోని కన్నూర్‌లో ఓ షూ వ్యాపార సంస్థ తమ అమ్మకాలను పెంచుకోవటం కోసం ఓ గొప్ప ఆఫర్ ప్రకటించింది.




ఖరీదైన షూ కొనుగోలు చేసేందుకు ఆ రోజున ముందుగా దుకాణానికి వచ్చిన మొదటి 75 మందికి కేవలం ఒకే ఒక్క రూపాయికే షూస్ ఇస్తామని ఆఫర్ ఇచ్చారు. దీంతో స్థానిక ప్రజలే కాదు.. ఏకంగా అక్కడి పోలీసులే స్పాట్‌కు చేరుకోవాల్సి వచ్చింది.షాప్ నిర్వాహకుల ప్రకటన మేరకు ఒక్క రూపాయి నోటుతో దుకాణానికి రావాలని ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆఫర్‌ను అందించారు. దీంతోపాటు షాపులో ఇతర ఆఫర్లు కూడా అందుబాటులో ఉంటాయని ప్రకటనలో పేర్కొన్నారు. యాడ్ రీల్ చూసిన జనాలు బూట్ల కొనుగోలు కోసం దుకాణానికి బారులు తీరారు. షాప్ ఇచ్చిన ఆఫర్ మేరకు మొదట వచ్చిన 75 మందికి బదులు వెయ్యి మందికి పైగా అక్కడకు చేరుకున్నారు. మొదటి 75 మందిలో చోటు దక్కించుకునేందుక ఉదయం నుంచే మహిళలు సహా పెద్ద సంఖ్యలో జనాలు దుకాణం ముందు బారులు తీరారు. కన్నూరు నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా దుకాణానికి తరలివచ్చారు.

# కిమ్ జోంగ్ ఉన్ తాగే వైన్ ధర ఎంత ఉంటుందో తెలుసా



**ఉత్తర కొరియా:** ప్రస్తుతం ఉత్తర కొరియా తీవ్రమైన ఆహార సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. అయినప్పటికీ కూడా ఆ దేశ అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ విలసవంతమైన సౌకర్యాలు మాత్రం తగ్గడం లేదు. అతడు ఎక్కవగా రూ.5 లక్షలకు పైగా విలువ చేసే హెన్నెస్సీ మద్యాన్ని సేవిస్తాడని యూకేకు చెందిన రక్షణ రంగ నిపుణులు ఓ పత్రికకు తెలిపారు.

ప్రస్తుతం ఉత్తర కొరియా తీవ్రమైన ఆహార సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. అయినప్పటికీ కూడా ఆ దేశ అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ విలసవంతమైన సౌకర్యాలు మాత్రం తగ్గడం లేదు. అతడు ఎక్కవగా రూ.5 లక్షలకు పైగా విలువ చేసే హెన్నెస్సీ మద్యాన్ని సేవిస్తాడని యూకేకు చెందిన రక్షణ రంగ నిపుణులు ఓ పత్రికకు తెలిపారు.

ప్రస్తుతం ఉత్తర కొరియా తీవ్రమైన ఆహార సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. అయినప్పటికీ కూడా ఆ దేశ అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ విలసవంతమైన సౌకర్యాలు మాత్రం తగ్గడం లేదు. అతడు ఎక్కవగా రూ.5 లక్షలకు పైగా విలువ చేసే హెన్నెస్సీ మద్యాన్ని సేవిస్తాడని యూకేకు చెందిన రక్షణ రంగ నిపుణులు ఓ పత్రికకు తెలిపారు.

అలాగే కిమ్ జోంగ్ ఉన్‌కు ఇష్టమైన బ్రెజిలీయన్ కాఫీ కోసం ప్రతిఏడాది 9.6 లక్షల డాలర్లు ఖర్చు చేస్తున్నారు. అంతేకాదు అతడు తాగే సిగరెట్లు కూడా బంగారు రేకుతో చుట్టి ఉంటాయని పేర్కొన్నారు. అలాగే కిమ్‌కు మద్యంతో పాటు తినేందుకు ఇటలీలో ప్రత్యేకంగా తయారుచేసే పర్మా హెూమ్ ఇంకా స్విస్ చీజ్‌ను ఆ దేశం దిగుమతి చేసుకుంటుంది.

అలాగే కిమ్ జోంగ్ ఉన్‌కు ఇష్టమైన బ్రెజిలీయన్ కాఫీ కోసం ప్రతిఏడాది 9.6 లక్షల డాలర్లు ఖర్చు చేస్తున్నారు. అంతేకాదు అతడు తాగే సిగరెట్లు కూడా బంగారు రేకుతో చుట్టి ఉంటాయని పేర్కొన్నారు. అలాగే కిమ్‌కు మద్యంతో పాటు తినేందుకు ఇటలీలో ప్రత్యేకంగా తయారుచేసే పర్మా హెూమ్ ఇంకా స్విస్ చీజ్‌ను ఆ దేశం దిగుమతి చేసుకుంటుంది.

గతంలో కిమ్, అతని తండ్రి కలిసి కొబే స్టీక్స్, క్రిస్టల్ షాంపైన్‌తో కూడిన ఆహారం తీసుకునేవాడని అతడి దగ్గర పనిచేసిన వాళ్లు చెప్పారు. 1997లో కిమ్ కోసం పిజ్జాలు చేసేందుకు ప్రత్యేకంగా ఇటలీ నుంచి ఓ చెఫ్‌ను కూడా తీసుకొచ్చినట్లు తెలిసింది.

గతంలో కిమ్, అతని తండ్రి కలిసి కొబే స్టీక్స్, క్రిస్టల్ షాంపైన్‌తో కూడిన ఆహారం తీసుకునేవాడని అతడి దగ్గర పనిచేసిన వాళ్లు చెప్పారు. 1997లో కిమ్ కోసం పిజ్జాలు చేసేందుకు ప్రత్యేకంగా ఇటలీ నుంచి ఓ చెఫ్‌ను కూడా తీసుకొచ్చినట్లు తెలిసింది.

అలాగే కిమ్ 2014లో తన లైంగిక సామర్థ్యం పెంచుకోవడం కోసం ఖరీదైన స్నేక్ వైన్ తాగేవాడని విషయం తెలిసింది. గతంలో అతడు 136 కిలోలు కూడా దాటిపోయారు. ఇది అప్పట్లో దక్షిణ కొరియా ఇంటిలిజెన్స్ సంస్థ తన పరిశోధనల్లో కిమ్ ఆహారపు అలవాట్ల గురించి చెప్పిన నివేదికలో వెల్లడైంది.

అలాగే కిమ్ 2014లో తన లైంగిక సామర్థ్యం పెంచుకోవడం కోసం ఖరీదైన స్నేక్ వైన్ తాగేవాడని విషయం తెలిసింది. గతంలో అతడు 136 కిలోలు కూడా దాటిపోయారు. ఇది అప్పట్లో దక్షిణ కొరియా ఇంటిలిజెన్స్ సంస్థ తన పరిశోధనల్లో కిమ్ ఆహారపు అలవాట్ల గురించి చెప్పిన నివేదికలో వెల్లడైంది.

రోనా తర్వాత ఉత్తర కొరియాలో తీవ్ర ఆహార సంక్షోభం నెలకొంది. దీనిపై పలు అంతర్జాతీయ సంస్థలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. చెనా నుంచి కూడా ఎరువులు, ఆహారోత్పత్తికి అవసరమైన పరికరాలతో పాటు ధాన్యాల దిగుబడి కూడా ఆ దేశం ఆపివేసింది. దీనివల్ల ఆ దేశంలో పంట దిగుబడి లేక ఆహార సంక్షోభం మొదలైంది.

కరోనా తర్వాత ఉత్తర కొరియాలో తీవ్ర ఆహార సంక్షోభం నెలకొంది. దీనిపై పలు అంతర్జాతీయ సంస్థలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. చెనా నుంచి కూడా ఎరువులు, ఆహారోత్పత్తికి అవసరమైన పరికరాలతో పాటు ధాన్యాల దిగుబడి కూడా ఆ దేశం ఆపివేసింది. దీనివల్ల ఆ దేశంలో పంట దిగుబడి లేక ఆహార సంక్షోభం మొదలైంది.

# మనిషి చేస్తున్న పనులతో ప్రకృతి కన్నెర్ర.. పెరుగుతున్న ఉష్ణోగ్రతతో ప్రమాదంలో కంటి చూపు..



**అమెరికా:** వాతావరణ మార్పు మనిషి దృష్టిపై చెడు ప్రభావాన్ని చూపుతోంది. ఇదే విషయంపై అమెరికాలోని 50 రాష్ట్రాల్లో 1.7 మిలియన్ల మందిపై జరిపిన పరిశోధనలో వెల్లడైందని శాస్త్రజ్ఞులు చెప్పారు. మానవ తప్పిదాలతో పర్యావరణంలో పెను మార్పులు వస్తున్నాయి. కాలాలు మారుతున్నాయి. రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. అయితే ఇలా ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మనుషులను అంధులను చేస్తున్నాయి. ఇటీవలి పరిశోధనలో ఈ విషయం వెల్లడైందని కెనడియన్ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అమెరికాలోని 50 రాష్ట్రాల్లోని 1.7 మిలియన్ల మందిపై జరిపిన పరిశోధనలో వాతావరణ మార్పులు మనిషి చూపుపై చెడు ప్రభావాన్ని చూపుతోందని వెల్లడైంది. పరిశోధనలో శాస్త్రవేత్తలు వేడి ఉష్ణోగ్రతలో నివసించే ప్రజలపై ఉష్ణోగ్రత గరిష్ట ప్రభావం ఎలా కనిపిస్తుందో చెప్పారు. మానవ తప్పిదాలతో పర్యావరణంలో పెను మార్పులు వస్తున్నాయి. కాలాలు మారుతున్నాయి. రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. అయితే ఇలా ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మనుషులను అంధులను చేస్తున్నాయి. ఇటీవలి పరిశోధనలో ఈ విషయం వెల్లడైందని కెనడియన్ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అమెరికాలోని 50 రాష్ట్రాల్లోని 1.7 మిలియన్ల మందిపై జరిపిన పరిశోధనలో వాతావరణ మార్పులు మనిషి చూపుపై చెడు ప్రభావాన్ని చూపుతోందని వెల్లడైంది. పరిశోధనలో శాస్త్రవేత్తలు వేడి ఉష్ణోగ్రతలో నివసించే ప్రజలపై ఉష్ణోగ్రత గరిష్ట ప్రభావం ఎలా కనిపిస్తుందో చెప్పారు. శీతల ప్రదేశాలతో పోలిస్తే వేడి ప్రాంతాల్లో నివసించే వారిలో 50 శాతం మంది కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు పరిశోధనలో తేలిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనికి సాధారణ కారణం సూర్యుడి నుండి భూమికి వచ్చే అతినీలలోహిత కిరణాలు. ఇవి కంటిలోని కార్నియా, లెన్స్, రెటీనాను దెబ్బతీస్తున్నాయి. అంతేకాదు కళ్లు దురద, ఇన్ఫెక్షన్ కలిగి ఇబ్బంది పడతారు.

శీతల ప్రదేశాలతో పోలిస్తే వేడి ప్రాంతాల్లో నివసించే వారిలో 50 శాతం మంది కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు పరిశోధనలో తేలిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనికి సాధారణ కారణం సూర్యుడి నుండి భూమికి వచ్చే అతినీలలోహిత కిరణాలు. ఇవి కంటిలోని కార్నియా, లెన్స్, రెటీనాను దెబ్బతీస్తున్నాయి. అంతేకాదు కళ్లు దురద, ఇన్ఫెక్షన్ కలిగి ఇబ్బంది పడతారు. దీంతో పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ఇదే అనేక ప్రమాదాలను సృష్టిస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.1 సెల్సియస్‌కు చేరుకుంది. గ్లోబల్ టెంపరేచర్ మరింత పెరిగే అవకాశం ఉందని ఈ అధ్యయనాన్ని నిర్వహించిన యూనివర్సిటీ ఆఫ్ టొరంటో పరిశోధకుడు ఎస్మే ఫుల్లర్ థామ్సన్ చెప్పారు. అటువంటి పరిస్థితిలో వృద్ధుల కంటి సమస్య మరింత పెరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దీంతో పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ఇదే అనేక ప్రమాదాలను సృష్టిస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.1 సెల్సియస్‌కు చేరుకుంది. గ్లోబల్ టెంపరేచర్ మరింత పెరిగే అవకాశం ఉందని ఈ అధ్యయనాన్ని నిర్వహించిన యూనివర్సిటీ ఆఫ్ టొరంటో పరిశోధకుడు ఎస్మే ఫుల్లర్ థామ్సన్ చెప్పారు. అటువంటి పరిస్థితిలో వృద్ధుల కంటి సమస్య మరింత పెరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పరిశోధకుడు థామ్సన్ మాట్లాడుతూ తగ్గుతున్న కంటి చూపుకి సగటు ఉష్ణోగ్రత మధ్య ఉన్న సంబంధం ఆశ్చర్యకరమైనదని చెబుతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఆందోళన పెరుగుతున్నది. జర్నల్ ఆఫ్తాల్మిక్ ఎపిడెమియాలజీలో ప్రచురించిన పరిశోధన ప్రకారం, ఈ అధ్యయనంలో 2012 నుండి 2017 వరకు 65 ఏళ్ల వయస్సు ఉన్నవారి డేటా ఉంది. అంతే కాదు పరిశోధనలో పాల్గొన్న వ్యక్తుల నుంచి కంటి దృష్టిపై సమాచారాన్ని తీసుకున్నారు. కొందరికి కంటి అద్దాలు పెట్టుకున్నాచూపు తగ్గడం, వెలుతురు తగ్గడం గమనించారు. పరిశోధకుడు థామ్సన్ మాట్లాడుతూ తగ్గుతున్న కంటి చూపుకి సగటు ఉష్ణోగ్రత మధ్య ఉన్న సంబంధం ఆశ్చర్యకరమైనదని చెబుతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఆందోళన పెరుగుతున్నది. జర్నల్ ఆఫ్తాల్మిక్ ఎపిడెమియాలజీలో ప్రచురించిన పరిశోధన ప్రకారం, ఈ అధ్యయనంలో 2012 నుండి 2017 వరకు 65 ఏళ్ల వయస్సు ఉన్నవారి డేటా ఉంది. అంతే కాదు పరిశోధనలో పాల్గొన్న వ్యక్తుల నుంచి కంటి దృష్టిపై సమాచారాన్ని తీసుకున్నారు. కొందరికి కంటి అద్దాలు పెట్టుకున్నాచూపు తగ్గడం, వెలుతురు తగ్గడం గమనించారు.

తాజా పరిస్థితిలో అనేక కంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు అంటున్నారు. కంటి శుక్లాలతో ఇబ్బంది పడే అవకాశం ఉంది. కంటి లెన్స్ అస్పష్టంగా కనిపిస్తాయి. ఈ వ్యాధి అంధుడిని చేస్తుంది. అంతేకాదు గ్లకోమా ప్రమాదం కూడా ఉందని కళ్ళ ఆప్టిక్ నరం దెబ్బతింటుంది. న్యూయార్క్ లాంటి ప్రాంతాల్లో రిస్క్ తక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. అదే సమయంలో ఫ్లోరిడా, టెక్సాస్, జార్జియా వంటి అధిక ఉష్ణోగ్రత ఉన్న ప్రదేశాలలో దీని ప్రమాదం ఎక్కువగా ఉందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. తాజా పరిస్థితిలో అనేక కంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు అంటున్నారు. కంటి శుక్లాలతో ఇబ్బంది పడే అవకాశం ఉంది. కంటి లెన్స్ అస్పష్టంగా కనిపిస్తాయి. ఈ వ్యాధి అంధుడిని చేస్తుంది. అంతేకాదు గ్లకోమా ప్రమాదం కూడా ఉందని కళ్ళ ఆప్టిక్ నరం దెబ్బతింటుంది. న్యూయార్క్ లాంటి ప్రాంతాల్లో రిస్క్ తక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. అదే సమయంలో ఫ్లోరిడా, టెక్సాస్, జార్జియా వంటి అధిక ఉష్ణోగ్రత ఉన్న ప్రదేశాలలో దీని ప్రమాదం ఎక్కువగా ఉందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

# థంప్స్ అప్ ఎమోజి పెట్టాడు.. రూ. 50 లక్షల జరిమానా కట్టాడు.. కోర్టు తీర్పుతో షాకయ్యాడు..

**అమెరికా:** సోషల్ మీడియాలో రాయడానికి బదులు ఎమోజీలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అన్ని రకాల ఎమోజీలను విచక్షణారహితంగా ఉపయోగిస్తున్నారు. ఇది మొబైల్‌లో అభివృద్ధి చేయబడిన కొత్త ఫీచర్. కానీ అది కూడా చిక్కుకుపోవచ్చు.సోషల్ మీడియాలో మనం తరచుగా వివిధ రకాల లైక్-డిస్‌లైక్ ఎమోజీలను ఉపయోగిస్తుంటాం. వాటిలో ఒకటి థంప్స్ అప్ ఎమోజి.. దీనిలో బొటనవేలు ముద్ర పైకి చూపబడుతుంది. అయితే ఈ ఎమోజీ ఇప్పుడు ఓ వ్యక్తిని చిక్కుల్లోకి నెట్టేసింది. ఇప్పుడు చట్టపరమైన సమస్యల్లో చిక్కుకోనేందుకు కారణంగా మారింది. థమ్స్ అప్ ఎమోజీతో సమ్మతి తెలిపినందుకు ఒక వ్యక్తికి కోర్టు రూ. 50 లక్షల జరిమానా విధించింది. ఈ ఘటన కెనడాలో జరిగింది. థమ్స్ అప్ ఎమోజీని సంతకంగానే పరిగణించాలని కోర్టు ఇచ్చిన తీర్పు%ౌా% ఇప్పుడు పెద్ద సంచలనంగా మారింది. కాబట్టి మీరు పబ్లిక్‌గా ఇలాంటి ఎమోజీ ఉపయోగించేటప్పుడు అజాగ్రత్తగా ఉండండి.ఎరు ఒకరి ప్రపోజల్‌పై థమ్స్ అప్ ఎమోజీని పంపినట్లయితే.. మీరు ఆ ప్రతిపాదనపై సంతకం చేశారని అర్థం. ఇది ఒక రకమైన ఒప్పందం అవుతుంది. కెనడాలోని సస్కట్చేవాన్‌లోని కింగ్స్ బెంచ్ కోర్టులో ఈ నిర్ణయం వెలువడింది.ఈ కేసుకు రెండేళ్లు పూర్తవుతుండగా.. ఇప్పుడు నిర్ణయం కోర్టు నుంచి వెలువడింది. ఒక ధాన్యం వ్యాపారి ఒక రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి ఒప్పందాన్ని పంపాడు. ధర వగైరా ఆ ఒప్పందంలో రాసి ఉంది. మొబైల్‌లో ఒప్పందం పొందిన తర్వాత.. రైతు ఆ వ్యాపారికి థమ్స్ అప్ ఎమోజీని పంపాడు. డీల్ జరిగిందని వ్యాపారికి అర్థమైంది. అయితే డెలివరీ వంతు రాగానే ధర పెరుగుతుందని రైతు నిరాకరించాడు.ఈ విషయమై ధాన్యం వ్యాపారి కోర్టును ఆశ్రయించగా.. రైతు పంపిన థమ్స్‌అప్ ఎమోజీని రుజువుగా చూపించాడు. అయితే థమ్స్‌అప్ ద్వారా తనకు ఆఫర్ వచ్చిందని



చెప్పదలుచుకున్నట్లు రైతు తెలిపాడు. ఒప్పందానికి సమ్మతించినట్లుగా కాదని వివరణ ఇచ్చుకున్నాడు. కానీ, దాని అర్థం అలా కాదని కోర్టు తీర్పులో తెలిపింది. ఇంతకుముందు కూడా ఇలాంటి కేసులు తెరపైకి వచ్చాయని కోర్టు తన తీర్పులో పేర్కొంది. కొత్త సాంకేతిక మార్గాల యుగంలో, థంబ్స్ అప్ ఎమోజి మీరు పంపిన పత్రంపై సంతకం చేయడానికి సమానం.సూపర్ లాయర్స్ నివేదిక ప్రకారం, ఎమోజీని ఉపయోగించడం కోర్టు, చట్టం సందర్భంలో చోటు చేసుకుంది. వర్జీనియాలోని 12 ఏళ్ల బాలుడు ఎమోజీని ఉపయోగించి బెదిరింపు సందేశాలు పంపినందుకు నేరారోపణలు ఎదుర్కొన్నాడు. అదే సమయంలో, టెక్స్ట్ సందేశాల ద్వారా పంపబడిన ఎమోజీతో కూడిన వీలునామా కూడా న్యూజిలాండ్‌లో ఉంచబడింది.

## 20 ఏళ్ల క్రితమే వేడిని తట్టుకునేలా సృష్టించిన ఈకలు లేని కోళ్లు..




**ఇజ్రాయెల్:** సాధారణంగా వేసవి కాలంలో కోళ్లు ఉష్ణోగ్రతలు తట్టుకోలేక మరణిస్తుంటాయి. అయితే ఇలాంటి సమస్యను పరిష్కరించేందుకు ఇజ్రాయెల్‌కు చెందిన ఓ శాస్త్రవేత్త ఈకలు లేని కోళ్లను సృష్టించాడు. వాస్తవానికి ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న బాయిలర్ కోళ్లు జన్యుపరంగా మార్పు చేసినవి. మరో విషయం ఏంటంటే అవి దాణా ఎక్కవగా తింటాయి.

సాధారణంగా వేసవి కాలంలో కోళ్లు ఉష్ణోగ్రతలు తట్టుకోలేక మరణిస్తుంటాయి. అయితే ఇలాంటి సమస్యను పరిష్కరించేందుకు ఇజ్రాయెల్‌కు చెందిన ఓ శాస్త్రవేత్త ఈకలు లేని కోళ్లను సృష్టించాడు. వాస్తవానికి ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న బాయిలర్ కోళ్లు జన్యుపరంగా మార్పు చేసినవి. మరో విషయం ఏంటంటే అవి దాణా ఎక్కవగా తింటాయి.

సాధారణంగా వేసవి కాలంలో కోళ్లు ఉష్ణోగ్రతలు తట్టుకోలేక మరణిస్తుంటాయి. అయితే ఇలాంటి సమస్యను పరిష్కరించేందుకు ఇజ్రాయెల్‌కు చెందిన ఓ శాస్త్రవేత్త ఈకలు లేని కోళ్లను సృష్టించాడు. వాస్తవానికి ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న బాయిలర్ కోళ్లు జన్యుపరంగా మార్పు చేసినవి. మరో విషయం ఏంటంటే అవి దాణా ఎక్కవగా తింటాయి.

వి దాణా ఎక్కువగా తినడం వల్ల జీవప్రక్రియ వేగంగా జరగడంతో వాటి శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవి వేగంగా పెరగడంతోనే వ్యాపారులు డిమాండ్‌కు తగ్గట్లు మాంసాన్ని సరఫరా చేయలేకపోతున్నారు. ఇలాంటి కోళ్లు పెంచేందుకు కూలర్లు వాడాల్సిన పరిస్థితి వస్తోంది. ఒకవేల ఇవి వాడకపోతే కోళ్లు చనిపోతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకే ఈకలు లేని కోడి ఆలోచన పుట్టింది. అవి దాణా ఎక్కువగా తినడం వల్ల జీవప్రక్రియ వేగంగా జరగడంతో వాటి శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవి వేగంగా పెరగడంతోనే వ్యాపారులు డిమాండ్‌కు తగ్గట్లు మాంసాన్ని సరఫరా చేయలేకపోతున్నారు. ఇలాంటి కోళ్లు పెంచేందుకు కూలర్లు వాడాల్సిన పరిస్థితి వస్తోంది. ఒకవేల ఇవి వాడకపోతే కోళ్లు చనిపోతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకే ఈకలు లేని కోడి ఆలోచన పుట్టింది.ఇజ్రాయెల్‌కు చెందిన జన్యుశాస్త్రవేత్త అవిగ్డోర్ మొదటిసారిగా 2002లో ఈకలు లేని కోళ్ల జాతిని అభివృద్ధి చేశారు. అయితే కొత్త రకం చికెన్‌ను అభివృద్ధి చేయడానికి ఆయన పలు అసహజ, అనైతిక జన్యుమార్పులు చేశారని విమర్శలు కూడా వచ్చాయి. కానీ అవిగ్డోర్ మాత్రం ఈకల లేని కోళ్లను, బాయిలర్ కోళ్లను మాత్రమే తీసుకొని ప్రయోగాలు చేశానని స్పష్టం చేశారు. తాను అభివృద్ధి చేసిన కోళ్లు జన్యుపరంగా మార్పు చేసింది కాదని తెలిపారు. ఇజ్రాయెల్‌కు చెందిన జన్యుశాస్త్రవేత్త అవిగ్డోర్ మొదటిసారిగా 2002లో ఈకలు లేని కోళ్ల జాతిని అభివృద్ధి చేశారు. అయితే కొత్త రకం చికెన్‌ను అభివృద్ధి చేయడానికి ఆయన పలు అసహజ, అనైతిక జన్యుమార్పులు చేశారని విమర్శలు కూడా వచ్చాయి. కానీ అవిగ్డోర్ మాత్రం ఈకల లేని కోళ్లను, బాయిలర్ కోళ్లను మాత్రమే తీసుకొని ప్రయోగాలు చేశానని స్పష్టం చేశారు. తాను అభివృద్ధి చేసిన కోళ్లు జన్యుపరంగా మార్పు చేసింది కాదని తెలిపారు.ఈ రకం కోళ్లల్లో 50 ఏళ్ల నాటి లక్షణాలు ఉన్నాయని తెలిపారు. అలాగే వాటి రూపం అసాధారణంగా ఉండటం వల్ల ప్రపంచం దృష్టిని అవి ఆకర్షిస్తాయని పేర్కొన్నారు. తక్కువగా ఆహారం తీసుకోవడం, తొందరగా పెరగడం, కూలర్లు లాంటివి అవసరం లేకుండానే వేడిని తట్టుకనే లక్షణాలు ఆ జాతి కోళ్లలో ఉన్నట్లు పేర్కొన్నారు. వడదెబ్బ, అధిక ఉష్ణోగ్రతలు, చర్మవ్యాధులు, దోమకాట్లను ఈ కోళ్లు తట్టుకుంటాయని తెలిపారు. ఈ రకం కోళ్లల్లో 50 ఏళ్ల నాటి లక్షణాలు ఉన్నాయని తెలిపారు. అలాగే వాటి రూపం అసాధారణంగా ఉండటం వల్ల ప్రపంచం దృష్టిని అవి ఆకర్షిస్తాయని పేర్కొన్నారు. తక్కువగా ఆహారం తీసుకోవడం, తొందరగా పెరగడం, కూలర్లు లాంటివి అవసరం లేకుండానే వేడిని తట్టుకనే లక్షణాలు ఆ జాతి కోళ్లలో ఉన్నట్లు పేర్కొన్నారు. వడదెబ్బ, అధిక ఉష్ణోగ్రతలు, చర్మవ్యాధులు, దోమకాట్లను ఈ కోళ్లు త్టుకుంటాయని తెలిపారు. అయితే ఈ ఈకలు లేని కోడిని సృష్టించి 20 ఏళ్లు దాటినప్పటికీ అవి మార్కెట్లోకి ఎక్కవగా రాకపోవడానికి ముఖ్య కారణం వాటి అసహజ రూపం. అలాగే మగ కోళ్లు కూడా వాటితో సంభోగం చేసేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవి. మరో విషయం ఏంటంటే నాన్ వెజ్ ప్రియులు కూడా వీటిని అసహ్యించుకున్నారు. ఇవి అనారోగ్యం అని మరికొందరు ఈ కోళ్లను వ్యతిరేకించారు.అయితే ఈ ఈకలు లేని కోడిని సృష్టించి 20 ఏళ్లు దాటినప్పటికీ అవి మార్కెట్లోకి ఎక్కవగా రాకపోవడానికి ముఖ్య కారణం వాటి అసహజ రూపం. అలాగే మగ కోళ్లు కూడా వాటితో సంభోగం చేసేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవి. మరో విషయం ఏంటంటే నాన్ వెజ్ ప్రియులు కూడా వీటిని అసహ్యించుకున్నారు. ఇవి అనారోగ్యం అని మరికొందరు ఈ కోళ్లను వ్యతిరేకించారు.

## ప్రియురాలి కోసం రూ. 900 కోట్ల వీలునామా.. ఇటలీ మాజీ ప్రధాని బెర్లుస్కోనీ ప్రేమ కథ ఇది



**ఇటలీ:** ప్రియురాలి కోసం రూ. 900 కోట్ల వీలునామా రాసిన ఓ ప్రేమికుడు. తాను చనిపోతూ ఈ వీలునామా రాయడం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. ఇటలీలో బిలియనీర్‌గా పేరున్న టైకూన్..బెర్లుస్కోనీ దశాబ్దాలుగా ఇటలీలో బిలియనీర్ మీడియా టైకూన్, ప్రధాన మంత్రిగా అధికారంలో ఉన్నారు. అతను 86 ఏళ్ల వయస్సులోమరణించారు. ది గార్డియన్ నివేదిక ప్రకారం, ఇటలీ మాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీ గత నెలలో మరణించారు.

బెర్లుస్కోనీ దశాబ్దాలుగా ఇటలీలో బిలియనీర్ మీడియా టైకూన్, ప్రధాన మంత్రిగా అధికారంలో ఉన్నారు. అతను 86 ఏళ్ల వయస్సులో న మరణించారు. ది గార్డియన్ నివేదిక ప్రకారం, ఇటలీ మాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీ గత నెలలో మరణించారు.సిల్వియో బెర్లుస్కోనీ తన 33 ఏళ్ల ప్రియురాలు మార్టా ఫాసినా కోసం రూ.900 కోట్లను తన వీలునామాలో రాసిపెట్టారు. ఇటలీ మాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీ నికర విలువ 6 బిలియన్ యూరోల కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా వేయబడింది.

సిల్వియో బెర్లుస్కోనీ తన 33 ఏళ్ల ప్రియురాలు మార్టా ఫాసినా కోసం రూ.900 కోట్లను తన వీలునామాలో రాసిపెట్టారు. ఇటలీ మాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీ నికర విలువ 6 బిలియన్ యూరోల కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా వేయబడింది.బెర్లుస్కోనీ, మార్టా ఫాసినా మధ్య సంబంధం మార్చి 2020లో ప్రారంభమైంది. అయితే వారిద్దరూ చట్టబద్ధంగా పెళ్లి చేసుకోలేదు. బెర్లుస్కోనీ, మార్టా ఫాసినా మధ్య సంబంధం మార్చి 2020లో ప్రారంభమైంది. అయితే వారిద్దరూ చట్టబద్ధంగా పెళ్లి చేసుకోలేదు.మార్తా ఫసినా, 33, 2018 సాధారణ ఎన్నికల నుండి ఇటాలియన్ పార్లమెంట్ దిగువ సభ సభ్యురాలు.ార్తా ఫసినా, 33, సాధారణ ఎన్నికల నుండి ఇటాలియన్ పార్లమెంట్ దిగువ సభ సభ్యురాలు.ర్తా ఫాసినా 1994లో బెర్లుస్కోనీ తొలిసారిగా రాజకీయాల్లోకి ప్రవేశించినప్పుడు స్థాపించిన ఫోర్జా ఇటాలియాలో సభ్యుడు. మార్తా ఫాసినా 1994లో బెర్లుస్కోనీ తొలిసారిగా రాజకీయాల్లోకి ప్రవేశించినప్పుడు స్థాపించిన ఫోర్జా ఇటాలియాలో సభ్యుడు.

# సాగులోకి సరికొత్త పంట.. తక్కువ నీరు, ఎక్కువ లాభం

జొన్న, తెల్లజొన్న, ఎర్రజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముళ్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. ఎ మాఘి జొన్న, తెల్లజొన్న, ఎర్రజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముళ్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. విత్తన కంపెనీ ప్రోత్సాహంతో ఎల్కతుర్తి మండల రైతులు ఏడెకరాల్లో పంట వేయగా ప్రస్తుతం ఏపుగా పెరిగి కోతకు వచ్చింది. ఎకరానికి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చే పంటకు క్వింటాల్‌కు రూ.4వేల ధర చెల్లించనుండగా తొలిపంట విజయవంతమైతే వచ్చే యాసంగిలో వరి, మక్కజొన్న కన్నా జొన్న సాగే మేలని రైతాంగం భావిస్తోంది. జిల్లా వ్యవసాయ యవనికపై మరో కొత్త పంట ఆవిష్కృతమైంది. ప్రపంచానికే విత్తన భాండాగారంగా ప్రసిద్ధికెక్కిన మన ప్రాంతం మరో విత్తన పంట పండించేందుకు రైతాంగం కసరత్తు మొదలుపెట్టింది. ఇప్పటికే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో రైతులు పండిస్తూ లాభాలు గడిస్తుండగా ఇప్పుడు హనుమకొండ జిల్లాలోనూ రైతులు ఈ పంట సాగు మొదలుపెట్టారు. రెండు మూడు దశాబ్దాల క్రితం వరకు మనం పండించి మరిచిపోయిన జొన్న పంట ఇప్పుడు సరికొత్త రూపంలో మళ్లీ మన ముందుకొచ్చింది. ముళ్లజొన్న పేరుతో వచ్చిన ఈ పంటను ఎల్కతుర్తి మండలంలోని జీల్గుల, జగన్నాథపూర్ గ్రామాల్లో ఏడెకరాల్లో రైతులు సాగుచేస్తున్నారు. ప్రోలైన్ అనే సీడ్ కంపెనీ బైబ్యాక్ పద్ధతిలో ప్రయోగాత్మకంగా సాగు మొదలుపెట్టింది. మొదటి పంటగా సాగుచేస్తున్న పంట విజయవంతంగా దిగుబడి వచ్చినట్లయితే వచ్చే యాసంగి లో రైతులకు లాభదాయకంగా ఉన్న ఈ పంట వైపు అనేక మంది రైతులు మొగ్గుచూపే అవకాశం ఉంది.

**పూర్వకాలపు పంటే అయినా..**

సోర్ఘం అనే నామంతో పిలిచే ఈ జొన్న పంట 30 దేశాల్లో పండిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా 500 మిలియన్ల మంది జొన్నలను మాత్రమే ప్రధాన ఆహారంగా తీసుకుంటారు. సింధూ నాగరికతతో సమాంతరంగా కృష్ణా, గోదావరి నదీ తీర ప్రాంతాల్లో పూర్వకాలంలోనే జొన్నలను పెద్ద ఎత్తున పండించినట్లు చరిత్ర చెబుతోంది. 20 ఏండ్ల క్రితం వరకు మనదేశంలో 15లక్షల మెట్రిక్ టన్నుల జొన్నలు పండిస్తే అది ఇప్పుడు కేవలం 7లక్షల మెట్రిక్ టన్నులకు పడిపోయినట్లు అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ(ఇక్రిశాట్) పేర్కొంది. అయితే జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ రకరకాల రంగుల్లో సాగవుతోంది. ముఖ్యంగా మాఘి జొన్న, పచ్చ జొన్న, ఎర్రజొన్న, తెల్లజొన్న ఇంకా అనేక రకాల్లో జొన్నను రైతులు పండిస్తారు. నగేరియా, అమెరికా, ఇథియోపియా, ఇండియా, అర్జెంటీనా, చైనా, బ్రెజిల్ లాంటి దేశాల్లో ఈ జొన్న పంట విస్తృతంగా పండుతుంది. అనేక దేశాల్లో వీటిని నేరుగా తినడంతో పాటు పలు తినుబండారాల్లోనూ వినియోగిస్తారు. ప్రపంచంలో పాడి ఉత్పత్తిలోనూ జొన్న కీలక పాత్ర పోషిస్తున్నది. ఇప్పుడు ముళ్ల జొన్నగా..జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ ఇప్పుడు ముళ్ల జొన్నగా వచ్చింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే బహుళ ప్రాచుర్యం పొందింది.

ప్రతి యాసంగిలోనూ విరివిగా సాగు చేస్తున్నారు. మన వాతావరణం, భూములు కూడా ఈ పంటకు అనుకూలంగా ఉండడంతో ప్రోలైన్ అనే విత్తన కంపనీ ఇక్కడికి ఈ పంటను తీసుకొచ్చింది. ఎల్కతుర్తి మండలంలో ఏడెకరాల్లో సాగు చేస్తున్నారు. ఏపుగా పెరిగి మంచి దిగుబడి అంచనా కనిపిస్తోంది. మరోవారం, పది రోజుల్లో కోతకు వస్తుంది. దీని కంకి చుట్టూరా అత్యంత పదునుతో సన్నని ముండ్లు ఉండడంతో పిట్టలు దీనిపై వాలవు. ఎకరానికి 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటాలుకు రూ.4వేల చొప్పున విత్తన కంపెనీ కొనుగోలు చేస్తుంది. సాధారణ



హార్వెస్టర్‌తోనే ఈ పంటను కోయవచ్చు. ఈ పంటకు చీడపీడలు కూడా తక్కువేనని.. కేవలం మూడు నీటి తడులతో పంట కాలం పూర్తవుతుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. దిగుబడిలో గనుక విజయవంతం అయినట్లయితే మక్కజొన్న, వరికి ప్రత్యామ్నాయంగా పండించవచ్చంటున్నారు.

**ఆశాజనకంగానే ఉంది**

నేను ప్రతీసారి యాసంగిలో మక్కజొన్న వేస్తా. ఈసారి సీడ్ కంపినోళ్లు వచ్చి కొత్త పంట ఒక్కసారి వేసి చూడు అని చెప్పారు. వాళ్లను నమ్మి నేను ఈ జొన్న పంటను వేశాను. ఇప్పటివరకైతే మంచిగనే ఉంది. పంట కోసిన తర్వాత దిగుబడి సుత బాగనే వస్తుందనుకుంటున్న. ఈసారి అక్కెరకు వస్తే వచ్చే సంవత్సరం కూడ వేస్తా, మక్కజొన్న కంటే నయంగానే కనవడుతాంది.

**రైతులకు మంచి లాభాలొస్తాయి**

జొన్న పంట పండిస్తే మంచి లాభాలు వస్తాయి. ప్రపంచ దేశాల్లో ఈ జొన్నలకు ఎక్కువగా డిమాండ్ ఉంది. ఎన్ని వందల ఎకరాలైనా విత్తనం ఇవ్వడానికి కంపెనీ సిద్ధంగా ఉంది. మళ్లీ మేమే కొనుగోలు చేస్తాం. ఈ పంట పశుగ్రాసంగా కూడా ఎక్కువగా ఉపయోగపడుతుంది. తక్కువ పెట్టుబడి, తక్కువ నీరుతో ఎక్కువగా లాభం పొందవచ్చు. మక్కజొన్న, వరి కంటే ఎక్కువగా డబ్బులు వస్తాయి. గీసిడి కొండాల్‌రెడ్డి, సీడ్ ఆర్గనైజర్

# సాఫ్ట్‌వేర్ జాబ్స్ వదిలి.. వ్యవసాయం చేస్తున్న కవలలు

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు.. తమ సొంత పొలం వైపు వెళ్లిన వారు నేలతల్లి ప్రేమలో పడ్డారు.. చిన్ననాటి నుంచి మట్టితో ఉన్న అనుబంధాన్ని గుర్తుకుతెచ్చుకున్నారు.. అప్పుడే నిర్ణయించుకున్నారు.. ఉద్యోగాలు వదిలేశారు.. వ్యవసాయం వైపు అడుగులు వేశారు.. అయితే ఇటు ప్రకృతిని, అటు మనిషిని సర్వనాశనం చేస్తున్న రసాయనాలపై కోపం వచ్చింది.. ఆర్గానిక్ వ్యవసాయమే లక్ష్యంగా ముందుకు కదిలారు.. వ్యవసాయ ఉద్యమకారులు విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రామ్‌ల ద్వారా 'ప్రకృతి వ్యవసాయం'పై పట్టు సాధించారు. మొదటి సంవత్సరమే 15 ఎకరాల్లో చెలక సేద్యం పేరుతో ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేసి లాభాలు గడించారు.. ఓ వైపు ప్రకృతిని ఆస్వాదిస్తూ.. మరోవైపు డబ్బులు సంపాదిస్తున్న ఈ అన్నదమ్ముల విజయగాథ ఓ సారి లుక్కేద్దాం రండి. టేకులపల్లి మండలంలోని చింతోనిచెలక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కంభంపాటి చంద్రశేఖర్‌రావు- విజయ దంపతుల కుమారులు కంభంపాటి నరేశ్, నవీన్. వీరిద్దరూ కవలలు. వ్యవసాయ ఆధారిత కుటుంబం కావడంతో చిన్నతనం నుంచి తండ్రి చేస్తున్న పనుల్లో సాయం చేస్తూ వచ్చారు. కాలక్రమేన పెద్ద చదువులు చదివి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. ఈక్రమంలో కరోనా ప్రభావం వల్ల లాక్‌డౌన్ ఏర్పాటు చేయడంతో ఇంటికి చేరుకున్నారు. తండ్రితోపాటు పొలానికి వెళ్తూ వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు. మనిషి శరీరంలో ఇమ్యూనిటీ తగ్గుటకు కారణం రసాయనాలతో కూడిన పదార్థాలని తెలుసుకున్న సోదరులు రసాయనరహిత పంటలను సాగుపై దృష్టి పెట్టారు. భవిష్యత్ తరాల రైతులకు ఆదర్శంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడువుగా ఉద్యోగం వదిలి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేశారు.

'సేవ్ సాయిల్' లక్ష్యంగా..


విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రాంలకు సోదరులిద్దరూ ఆకర్శితులయ్యారు. భవిష్యత్‌తరాలకు మంచి భూమిని అందించేందుకు రసాయనరహిత సేద్యం చేయాలని తెలుసుకున్నారు. ప్రకృతి వనరులతో ఆర్గానిక్ వ్యవసాయం చేసేందుకు నిశ్చయించుకున్నారు. హైదరాబాద్‌లో జరిగే ప్రోగ్రాంలకు హాజరవుతూ ఆర్గానిక్ వ్యవసాయంపై పూర్తిగా పట్టు సాధించారు.

తొలి సంవత్సరమే మంచి ఫలితాలు

ప్రకృతి వ్యవసాయంలో భాగంగా గత వానకాలంలో ఐదెకరాల్లో వరి, రెండున్నర ఎకరాల్లో కూరగాయలు, ఎకరంలో మిర్చి సాగు చేశారు. పంట ప్రారంభం నుంచే పశువుల వ్యర్థాలనే ప్రధాన ఎరువులుగా వినియోగించారు. పంచగవ్య, జీవామృతం, బ్రహ్మాస్త్రం వంటి ఆర్గానిక్ ఎరువులను పిచికారీ చేశారు. దీంతో రూపాయి ఖర్చు లేకుండా అధిక దిగుబడి సాధించి లాభాలు పొందారు. అదేవిధంగా ప్రస్తుతం యాసంగిలో పుచ్చకాయ, కాకర, గుమ్మడికాయ, దోస పంటలు సాగు చేస్తున్నారు.

చెలక- సేద్యం పేరుతో..

వారికి ఉన్న 30 ఎకరాల భూమిలో మొదటి సంవత్సరం 15 ఎకరాల్లో చెలక-సేద్యం అనే పేరుతో



ఆర్గానిక్ వ్యవసాయం చేశారు. గత వానకాలం మూడు ఎకరాల్లో కాకర, బెండ, బీరకాయ, సొరకాయ, కొత్తిమీర, క్యారెట్ వంటి కూరగాయలు పండించారు. వాటిని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో 240మందికి సరఫరా చేసి ప్రతినెలా రూ.35 వేలు సంపాదిస్తున్నారు. ఐదెకరాల వరి సాగులో రెండున్నర ఎకరాల్లో బ్లాక్ రైస్, రెండున్నర ఎకరాల్లో కుంకుమపువ్వు రైస్ సాగు చేశారు. సహజ వనరులైన జీవామృతం, ఘన జీవామృతం, బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం, పశువుల వ్యర్థాలతో తయారు చేసిన మందులను మాత్రమే పిచికారీ చేసి మంచి దిగుబడి సాధించారు. బ్లాక్ రైస్ ఎకరాకు 20 బస్తాల చొప్పున 50బస్తాలు పండాయి. వాటిని బియ్యం పట్టించి ఆసక్తి గల వారికి విక్రయించారు. బ్లాక్ రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.2500, కుంకుమపువ్వు రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.1800 చొప్పున విక్రయించారు. వరి పంటతో లాభం రూ.2 లక్షలు వచ్చింది. అలాగే లావు మిరప ఎకరాకు 8క్వింటాలు వచ్చాయి. వాటిని కారంపొడి చేయించి కిలో రూ.600 చొప్పున కొంత, మిర్చి కిలో రూ.350 చొప్పున కొంత విక్రయించగా మొత్తం రూ.3 లక్షల లాభం వచ్చింది.

ఉద్యోగంలో తృప్తి లేదు..

మాది వ్యవసాయ ఆధారిత కుటుంబం. పొలంలోకి వెళ్లినప్పుడు ఎంతో హాయిగా అనిపించేది. కానీ చదువు నిమిత్తం దూరంగా ఉన్నాం.. మంచి ఉద్యోగం సాధిం చాం. అక్కడ సంతృప్తి లేకపోవడంతో వ్యవసాయం చేయాలని నిర్ణయించుకున్నాం. ఆర్గానిక్ వ్యవసాయం చేసి భూమిని కాపాడాలని అనుకున్నాం. మా చుట్టుపక్కల రైతులకు ఈ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నాం.

'ప్రకృతి వ్యవసాయం' చేయాలిద..

రైతులు పండించిన పంటను ప్రతిఒక్కరూ ఏదో రూపంలో ప్రతిరోజు తింటున్నారు. కానీ ఆ ఆహారంలో హాని కలిగించే రసాయనాలు ఉంటున్నాయి. కృత్రిమ ఎరువులు, పురుగుమందులు వాడడంతో పెట్టుబడి పెరిగి రైతులు అప్పుల పాలవుతున్నారు. దాన్నిచూసి కొంతమంది రైతులనైనా ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకురావాలని నిర్ణయించుకున్నాం. ఉద్యోగం వదిలి ఆర్గానిక్ వ్యవసాయం వైపునకు వచ్చాము.

# రైతులకు గుడ్ న్యూస్.. ఈ మెషీన్‌తో అడవి పందులు, కోతుల పరార్



అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది.

అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది. ఈ యంత్రం సహాయంతో 5 నుంచి 10 ఎకరాల విస్తీర్ణంలోని పంటలను అడవి పందులు, కోతుల బారి నుంచి రక్షించుకోవచ్చు. ఈ యంత్రం నుంచి వెలువడే శబ్దాలు, వివిధ రకాల జంతువుల అరుపులకు అడవి పందులు, కోతులు పారిపోతాయి. దీనిని వర్సిటీ అధికారులు ప్రయోగాత్మకంగా పరీక్షించగా 80-90 శాతం పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చునని తేలింది.

యంత్రం ఎలా పనిచేస్తుంది?

జీవ ఆర్తనాద యంత్రంలో స్పీకర్, మదర్ బోర్డు, బ్యాటరీతో కూడిన ఒక బాక్స్ ఉంటుంది. మదర్‌బోర్డులో పలు రకాల జంతువుల అరుపులను రికార్డు చేసి పెడతారు. ముఖ్యంగా అడవి పందులను భయపెట్టే పులులు, అడవి కుక్కలు, చిరుత పులులు ధ్వనులను నిక్షిప్తం చేస్తారు. ఇది పూర్తిగా సోలార్ ప్యానెల్, బ్యాటరీతో పనిచేస్తుంది. రైతులు ఈ పరికరాన్ని ఒక స్టాండ్ సాయంతో పంటకు అడుగు దూరంలో కాస్త ఎత్తులో అమర్చుతారు. రాత్రి సమయంలో ఈ బాక్స్ ను ఆన్ చేయడం వల్ల అందులో నుంచి వచ్చే జంతువుల అరుపులకు అడవి పందులు భయపడి పంట పొలాల వైపు రాకుండా వెళ్లిపోతాయి. బ్యాటరీ ఒక్కసారి ఫుల్ అయితే రోజుకు 18-20 గంటలు పనిచేస్తుంది. బ్యాటరీ ఐదేండ్లపాటు పనిచేస్తుంది. ఈ పరికరాన్ని అమర్చిన ప్రదేశం నుంచి 5-10 ఎకరాల పరిధి వరకు ప్రభావం ఉంటుంది. ఈ ఆర్తనాద యంత్రాన్ని రైతులు తమ స్మార్ట్‌ఫోన్‌తో అనుసంధానం చేసి ఆపరేట్ చేసుకోవచ్చు. ఈ యంత్రాలు వ్యవసాయ యూనివర్సిటీలోని అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగంలో లభిస్తాయి. దీని ధర రూ.26 వేలు. అవసరమైన రైతులు 9490806018 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

# బుగ్గ సేంద్రియ పాలు..!



చీనీ చెట్లకు వచ్చే వ్యాధుల నివారణకు పురుగు మందులతో అలసిపోయి పాలేకర్ సూచించిన ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించడానికి ఒక దేశీ ఆవుతో మొదల్కె గేదెలతో సహా రోజుకు 200 లీటర్ల పాలను ఉత్పత్తి చేసి సేంద్రీయ పరంగా విక్రయిస్తున్న బుగ్గ సుబ్బారెడ్డి. ఇతని పూర్తి పేరు సంసాని సుబ్బారెడ్డి. ఊరు కడప మండలం వెంకట గారి పల్లి. కడపలో బీటెక్ పూర్తి చేసి వ్యవసాయము మీద ఆసక్తితో తన దగ్గర ఉన్న 20 ఎకరాలలో చీనీ తోటను ప్రారంభించాడు.సుబ్బారెడ్డిది వ్యవసాయ నేపథ్యం, ఉన్నత చదువులు చదివిన తరువాత ఎలాంటి ఉద్యోగ ప్రయత్నాలు చేయకుండా వ్యవసాయం మీద ఉన్న మక్కువతో వ్యవసాయరంగంలోనే స్థిరపడ్డాడు. 20 ఎకరాలలో బత్తాయి సాగు ఉంది. 2005వ సంవత్సరములో బత్తాయి మొక్కలు నాటి 2010 వరకు రసాయనాలు కూడా ఉపయోగించి 2010 నుంచి రసాయనాలను పూర్తిగా మానివేసి సేంద్రియ పద్ధతులు మొదలుపెట్టాడు.సేంద్రియ సాగు చేయాలంటే పాడి పశువులు తప్పనిసరి అని గ్రహించి 2015వ సంవత్సరం నుండి పాడి పశువులను కొనుగోలు చేస్తూ వస్తున్నాడు. ప్రస్తుతానికి 50 గేదెలు, 10 నాటు ఆవులు ఉన్నాయి. వీటి మేత కొరకు 10 ఎకరాలలో సూపర్ నేపియర్, 4 ఎకరాలలో కో-4 గ్రాసాన్ని పెంచుతున్నాడు. పశువులకు మేత కోసం సూపర్ నేపియర్, కో-4 గ్రాసంతోపాటు వేరుశనగ చెక్క, వరిగడ్డి, అలసంద పొట్టు, శనగచెత్త, అలసంద మొక్కలు, తవుడు అందిస్తున్నాడు. పశువులకు ఆహారం కొరకు బయట నుంచి ఏమీ కొనుగోలు చేయడం లేదు. ప్రతిరోజు సగటున 200 లీటర్ల గేదె పాలు, లీటరు 70/-ల చొప్పున 20 లీటర్ల ఆవుపాలు పొందుతూ లీటరు 80/-ల చొప్పున అమ్మకం చేస్తున్నాడు. పాల దిగుబడి తగ్గకుండా చూసుకుంటూ అవసరమయితే పాడి పశువుల కొనుగోలు చేసుకుంటూ వస్తున్నాడు.

చీనీ తోటలో కాయలు వచ్చే సమయానికి మరియు వచ్చిన తరువాత 3 ఏళ్ల వరకు వ్యాధుల నివారణకు అతను చెట్లకు కొట్టని పురుగు మందు లేదు. వచ్చే దిగుబడి కన్నా పురుగుమందులకు అయ్యే ఖర్చు ఎక్కువగా ఉంది. ఆ సమయంలో పాలేకర్ సూచించిన గో ఆధారిత ప్రకృతి వ్యవసాయానికి మారడం జరిగినది. దీనికి ముఖ్యముగా దేశీ ఆవు పేడ అత్యవసరం. ఎందుకంటే ప్రకృతి కషయాలు తయారు చేయాలంటే దేశీ ఆవు పేడ తప్పనిసరి. ఈ గోఆదారిత వ్యవసాయములో దిగుబడి కోసం సమయం వెచ్చించిన సుబ్బారెడ్డి తరువాతి మూడు ఎండ్లలో రెట్టింపు దిగుబడి మరియు రుచికరమయిన కాయలతో విజయవంతముగా పురుగు మందులు లేని చీనీ కాయలు సాధించాడు. అదే మూడు సంవత్సరాలలో మరో వైపు సేంద్రియ పాలను కుడా ఉత్పత్తి చేసాడు.ఈ ప్రకృతి వ్యవసాయం కోసం మంచి ఒంగోలు దేశీ ఆవు కోసం మమ్మల్ని సంప్రదించడం జరిగినది. దేశీ ఆవు ను కొనుగోలు చేసిన తర్వాత ఆవు ద్వారా వచ్చే పాలను ఇంటి వద్దనే విక్రయించడం మొదలుపెట్టాడు. అతని దగ్గర అంతకు మునుపు ఉన్న గేదెలతో ఇంటి దగ్గరకు వచ్చి గేదె పాలు వేపించుకునే ప్రైవేటు డ్కరీ వారు వెన్న శాతం ప్రకారం లీటరుకు 40 రూపాయలు మాత్రమె వచ్చేవి.వ్యవసాయములోనే గాక పాలలో కూడా ఎటువంటి కల్తీ లేకుండా సేంద్రియ పాలను ఉత్పత్తి చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ పశు వులకు సరి కొత్తగా పశువుల పాక ఏర్పాటు చేసి సేంద్రియ పద్దతిలో ఎటువంటి మందులు మరియు రసాయనాలు వాడని గడ్డిని మేతగా ఇవ్వడం ప్రారంభించాడు. ఈ విధమయిన దేశీ పాల యొక్క ప్రాముఖ్యత తెలిసిన వాళ్ళు తన ఊరిలో కూడా సేంద్రియ పాలకు మంచి డిమాండు ఏర్పడి మొదటగా లీటరు 50 రూపాయలకు విక్రయించాడు. అంతేగాక తన వద్ద ఉన్న మూడు నాటు గేదెలకు వచ్చే పాలను కూడా లీటరు రూ.50లకు విక్రయించేవాడు. తద్వారా ఎక్కువ డిమాండ్ రావడంతో కడపలో బుగ్గ సేంద్రియ పాలు అని షాపు ప్రారంభించాడు. అదే క్రమములో ఎక్కువ దేశీ ఆవు పాలు ఇచ్చే గిర్ జాతి ఆవులను మరియు ఇంకా కొన్ని గ్రేడేడ్ ముర్రా జాతి గేదెలను కొనుగోలు చేసాడు. ప్రస్తుతం రోజుకు ఈ దేశీ ఆవులు మరియు గేదెల నుండి 200 లీటర్లకు పైగా సేంద్రియ ఆవు మరియు గేదె పాలను ఉత్పత్తి చేసి లీటరు గేదె పాలు 70 /- లకు, దేశీ ఆవు పాలు అయితే లీటరు 80/- లకు విక్రయిస్తూ సేంద్రియ ఆవు పాలకు మార్కెట్ చేయడం జరిగినది.

ఇతనిని ఆదర్సముగా మరి కొందరు అదే ల్కెన్లో చాల వరకు సేంద్రియ ఆవు పాలు మరియు పల్లె పాలు అని పేర్లతో అవుట్ లెట్లు ప్రారంభించారు. మాములుగా అయితే మన రైతు పేరు సంసాని సుబ్బారెడ్డి. ఈ సేంద్రియ పాలు ప్రారంభించిన తరువాత అతని ఇంటి పేరు బుగ్గ సుబ్బారెడ్డిగా మారిపోయింది. ఈ విధముగా యువరైతు తన ఆలోచన పరిధిని మార్చుకోవడం వలన మిగతా పాడి రైతులకు ఆదర్సంగా నిలిచాడు.

# మొదటిసారి గృహ రుణం తీసుకుంటున్నారా? ఇవి గుర్తించుకోండి!




హెూమ్ లోన్ తీసుకుంటున్నప్పుడు వడ్డీ రేటు మీ లోన్ కాలపరిమితి, ప్రాసెసింగ్ ఫీజులు, లోన్ నిబంధనలు మొదలైన వాటిపై ఎక్కువ రుణదాతలు అందించే డీల్‌లను ఎల్లప్పుడూ సరిపోల్చండి. లోన్ రేటులో స్వల్ప వ్యత్యాసం కూడా లోన్ వ్యవధిలో చాలా వరకు ఆదా చేయడంలో మీకు సహాయపడుతుంది..

సొంత ఇల్లు ఉండాలనేది ప్రతి భారతీయుడి కల. కానీ ప్రతి ఒక్కరూ ఇల్లు కొనేందుకు బ్యాంకు నుంచి గృహ రుణం తీసుకుంటారు. అందువల్ల కొత్త గృహ కొనుగోలుదారులకు గృహ రుణం అత్యంత ప్రాధాన్య ఎంపికలలో ఒకటి. అయితే, హెూమ్ లోన్ ప్రక్రియ ద్వారా వెళ్లడం కొంచెం సవాలుగా ఉంటుంది. ముఖ్యంగా మొదటిసారి రుణం తీసుకునే వారికి. మీరు మొదటి సారి గృహ రుణం తీసుకుంటున్నట్లయితే, గృహ రుణం తీసుకునే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.గృహ రుణం కోసం దరఖాస్తు చేయడానికి ముందు, మీరు అర్హత సాధించారని నిర్ధారించుకోవడానికి క్రెడిట్ స్కోర్ అవసరాలను తనిఖీ చేయండి. మీ క్రెడిట్ స్కోర్ మీ రుణ అర్హత, వడ్డీ రేటుపై ప్రభావం చూపుతుంది. అందుకే మీరు 750 లేదా అంతకంటే ఎక్కువ స్కోర్‌ను సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. మీ స్కోర్ తక్కువగా ఉంటే, రుణం కోసం దరఖాస్తు చేయడానికి ముందు దాన్ని మెరుగుపరచడానికి చర్యలు తీసుకోండి.హెూమ్ లోన్ తీసుకునేటప్పుడు మీ ఆర్థిక సామర్థ్యాన్ని ముందుగానే అంచనా వేయండి. మీ హెూమ్ లోన్ %జువీ×% మీ నెలవారీ ఆదాయంలో 40% మించకూడదు. అందుకే మీ ఆదాయం ఆధారంగా మీరు ఎంత రుణం తీసుకోవచ్చో లెక్కించండి. మీరు ఎంత రుణం తీసుకోవాలో అంచనా వేసేటప్పుడు రిజిస్ట్రేషన్, పన్నులు, బీమా మొదలైన అదనపు ఖర్చులను గుర్తుంచుకోండి.రుణ ప్రక్రియలో భాగంగా, రుణదాతలు సాధారణంగా ఆస్తి విలువలో 10-20% వరకు డౌన్ పేమెంట్‌ను అడుగుతారు. మిగిలిన మొత్తాన్ని రుణంగా ఇవ్వగా, డౌన్ పేమెంట్‌ను రుణగ్రహీత భరించాలి. మీ డౌన్ పేమెంట్ ఎక్కువైతే మీ లోన్ %జువీ×%, వడ్డీ తగ్గుతుంది. అందుకే మీరు రుణాన్ని ఖరారు చేసినట్లయితే, డౌన్ పేమెంట్ కోసం ప్లాన్ చేయడం ప్రారంభించండి.

హెూమ్ లోన్ తీసుకుంటున్నప్పుడు వడ్డీ రేటు మీ లోన్ కాలపరిమితి, ప్రాసెసింగ్ ఫీజులు, లోన్ నిబంధనలు మొదలైన వాటిపై ఎక్కువ రుణదాతలు అందించే డీల్‌లను ఎల్లప్పుడూ సరిపోల్చండి. లోన్ రేటులో స్వల్ప వ్యత్యాసం కూడా లోన్ వ్యవధిలో చాలా వరకు ఆదా చేయడంలో మీకు సహాయపడుతుంది.

ప్రకటనలో చూపించే వాటితో పాటు, రుణం ఎల్లప్పుడూ స్పష్టంగా పేర్కొనని అనేక నిబంధనలు, షరతులతో వస్తుంది. అయితే రుణగ్రహీతగా మీరు లోన్ నిబంధనల ఫైన్ ప్రింట్‌ని చదవాలి. తద్వారా మీరు ఏ ఖర్చులు ఇమిడి ఉంటారో మీకు తెలుస్తుంది.

## వ్యాపారం

# గుడ్ న్యూస్.. తగ్గిన బంగారం, వెండి ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో రేట్లు ఎలా



బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అయితే.. గత కొంత కాలం నుంచి పసిడి ధరలు బ్రేకుల్లేకుండా పరుగులు పెరుగుతూనే ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పదిగ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.81వేల మార్క్ దాటింది.. వరుసగా ధరలు పెరుగుతుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు..

ులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అయితే.. గత కొంత కాలం నుంచి పసిడి ధరలు బ్రేకుల్లేకుండా పరుగులు పెరుగుతూనే ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పదిగ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.81వేల మార్క్ దాటింది.. అయితే.. అంతర్జాతీయ పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు, చేర్పులు జరుగుతుంటాయన్న విషయం తెలిసిందే.. ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి.. తాజాగా.. గోల్డ్, సిల్వర్ ధరలు స్వల్పంగా తగ్గాయి.. సోమవారం (20 జనవరి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.74,340, 24 క్యారెట్ల పసిడి ధర రూ.81,100 గా ఉంది. వెండి కిలో ధర రూ.96,400 లుగా ఉంది. బంగారంపై రూ.10 మేర.. వెండిపై రూ.100 మేర ధర తగ్గింది.

దేశంలోని ప్రధాన నగరాల్లో పసిడి, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ చూడండి..

బంగారం ధరలు..

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.74,340, 24 క్యారెట్ల ధర రూ.81,100 గా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.74,340, 24 క్యారెట్ల ధర రూ.81,100 గా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.74,490, 24 క్యారెట్ల ధర రూ.81,250 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.74,340, 24 క్యారెట్ల ధర రూ.81,100 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల రేట్ రూ.74,340, 24 క్యారెట్లు రూ.81,100 లుగా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.74,340, 24 క్యారెట్ల ధర రూ.81,100 గా ఉంది.

వెండి ధరలు..

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,03,900

విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో రూ.1,03,900 గా ఉంది.

ఢిల్లీలో వెండి కిలో ధర రూ.96,400

# రంజీ ట్రోఫీ బరిలోకి విరాట్ కోహ్లీ.. 13 ఏళ్ల కరువుకు చెక్?




టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ జట్టును ఇటీవలే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, బీసీసీఐ తాజాగా విధించిన కొత్త నిబంధనల మేరకు ప్లేయర్లు అంతా దేశవాళీలో ఆడాలని సూచించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రోహత్, పంత్ ఇప్పటికే రంజీలో ఆడేందుకు సిద్ధమయ్యారు. ఇక విరాట్ కోహ్లీపై తాజాగా ఓ న్యూస్ బయటకు వచ్చింది. టీమిండియా ప్రీమియర్ రెడ్ బాల్ టోర్నమెంట్ రంజీ ట్రోఫీ ఉత్కంఠ మళ్లీ ప్రారంభం కానుంది. గత ఏడాది, ఈ టోర్నమెంట్ యొక్క ప్రస్తుత సీజన్‌లో మొదటి దశ ఆడగా, ఇప్పుడు రెండవ దశ జనవరి 23 నుంచి ప్రారంభం కానుంది. ఆస్ట్రేలియా పర్యటన తర్వాత, బీసీసీఐ దేశీయ క్రికెట్ ఆడటానికి భారత ఆటగాళ్లకు కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. ఫలితంగా రోహిత్ శర్మతో సహా చాలా మంది పెద్ద పేర్లు రంజీ ట్రోఫీ రెండవ దశలో ఆడటానికి సిద్ధంగా ఉన్నారు.

విరాట్ కోహ్లీ సౌరాష్ట్రపై తన సొంత జట్టు ఢిల్లీకి కూడా ఆడాలని భావించారు. కానీ మెడ సమస్య కారణంగా అతను పాల్గొనలేకపోతున్నాడని వార్తలు వచ్చాయి. అయితే, ఇప్పుడు రైల్వేస్‌తో జరిగే మ్యాచ్‌లో కోహ్లీ ఆడుతున్నట్లు సమాచారం అందుతోంది.జనవరి 23 నుంచి సౌరాష్ట్రతో జరిగే మ్యాచ్‌లో స్టార్ ఇండియన్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీని %ఱఱజూ% సంభావ్య ఆటగాళ్లలో చేర్చింది. అయితే, అతని గాయం వార్త షాకిచ్చింది. ఢిల్లీ తన తుది జట్టులో విరాట్ పేరును చేర్చలేదు. అయితే, రిషబ్ పంత్ ఈ మ్యాచ్‌లోనే కనిపించబోతున్నాడు. ఇప్పుడు మీడియా నివేదికలను విశ్వసిస్తే, విరాట్ ఇప్పుడు రెండవ దశలో రైల్వేస్‌తో ఢిల్లీ తరపున ఆడుతున్నట్లు కనిపిస్తుంది. ఈ మ్యాచ్ జనవరి 30 నుంచి ప్రారంభం కానుంది.

13 ఏళ్ల తర్వాత రంజీ ట్రోఫీలో ఆడనున్న విరాట్ కోహ్లీ..

విరాట్ కోహ్లీ చాలా కాలంగా రంజీ ట్రోఫీలో ఆడలేదు. ఈ కారణంగానే దేశవాళీ క్రికెట్‌లో ఈ స్టార్ బ్యాట్స్‌మెన్ పునరాగమనంపై అందరి చూపు పడింది. విరాట్ తన చివరి రంజీ మ్యాచ్ 2012లో ఆడాడు. ఉత్తరప్రదేశ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు 6 వికెట్ల తేడాతో ఓడిపోయింది. విరాట్ తొలి ఇన్నింగ్స్‌లో 14 పరుగులు మాత్రమే చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో తన బ్యాట్‌తో 43 పరుగులు చేశాడు.గత కొంత కాలంగా ఎర్ర బంతిలో విరాట్ కోహ్లీ బ్యాట్ నిలకడగా లేదు. ఆస్ట్రేలియా పర్యటనలో, పెర్త్‌లో విరాట్ అద్భుతమైన సెంచరీని సాధించాడు. కానీ, ఆ తర్వాత అతని బ్యాట్ నుంచి పరుగులు రాకపోవడంతో మొత్తం టూర్‌లో అతను 190 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇటువంటి పరిస్థితిలో, విమర్శకులు అతనిపై కూడా దాడి చేశారు. ఇప్పుడు విరాట్ దేశవాళీ క్రికెట్ ఆడటం ద్వారా తన ఫాంను తిరిగి పొందాలనుకుంటున్నాడు.

## క్రీడలు

# ఇంగ్లండ్‌తో తొలి టీ20 మ్యాచ్ నుంచి ముగ్గురు భారత ఆటగాళ్లు ఔట్.. లిస్ట్‌లో షాకింగ్ ప్లేయర్?




ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు సిద్ధమైంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో జనవరి 22 నుంచి బరిలోకి దిగనుంది. ఈ క్రమంలో తొలి టీ20ఐ ప్లేయింగ్ 11 నుంచి ముగ్గురు ఆటగాళ్లు తప్పుకోనున్నారు. వారు ఎవరో ఓసారి చూద్దాం.. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా మంగళవారం కోల్‌కతా వేదికగా తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో భారత ప్లేయింగ్ ఎలెవన్‌లో చాలామంది బలమైన ఆటగాళ్లకు అవకాశం లభించవచ్చు. ఇందులో సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా వంటి ఆటగాళ్లు ఆడటం ఖాయం. అయితే, జట్టులో చోటు దక్కించుకోలేని కొందరు ఆటగాళ్లు ఉన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఈ ఆటగాళ్లు నిరాశను ఎదుర్కోవలసి ఉంటుంది.

ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో కనిపించని ముగ్గురు ఆటగాళ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

ఇంగ్లండ్‌తో జరిగే టీ20 సిరీస్‌కి భారత జట్టులో ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఎంపికయ్యాడు. అతను ఆడటం కష్టంగా ఉంది. అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ షమీ కూడా జట్టులోకి ఎంపిక కావడమే ఇందుకు కారణం. ఈ ఆటగాళ్లు కూడా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాల్సి ఉంది. ఈ కారణంగానే ఇంగ్లండ్‌తో జరిగే టీ20 సిరీస్‌లో వారికి మరిన్ని అవకాశాలు లభిస్తాయని అంచనా వేయవచ్చు. ఇటువంటి పరిస్థితిలో, హర్షిత్ రాణా ప్లేయింగ్ ఎలెవన్ నుంచి సిట్ అవుట్ చేయాల్సి ఉంటుంది. తొలి టీ20లో ఆడడం అతనికి కష్టమే.

ఇంగ్లండ్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కి భారత జట్టులో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్ కూడా ఎంపికయ్యాడు. అయితే, తొలి టీ20 మ్యాచ్‌లో ఆడలేకపోవచ్చు. సంజూ శాంసన్ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడటం ఖాయం. అతను వికెట్ కీపింగ్ బాధ్యతను కూడా నిర్వహించగలడు. భారత్‌లో రింకు సింగ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ వంటి ఆటగాళ్లు కూడా ఉన్నారు. అందుకే ధృవ్ జురెల్ ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. ఇటువంటి పరిస్థితిలో అతను మొదటి టీ20 నుంచి త

1. రవి బిష్ణోయ్..

ఇంగ్లండ్‌తో జరిగే తొలి టీ20 మ్యాచ్‌లో రవి బిష్ణోయ్ ఆడడం కూడా కష్టమే. అక్షర్ పటేల్‌ను జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించారు. కాబట్టి, అతను ఆడటం ఖాయం. రెండో స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తికి చోటు దక్కవచ్చు.

# ముల్తానీ మట్టితో సౌందర్య పరంగా ఎన్నో ప్రయోజనాలు!



**ముల్తానీ మట్టి అనేది ప్రత్యేక సుగుణాలు గల ఓ రకమైన మట్టి పదార్థం. దీన్ని ఇంగ్లిష్ లో ఫుల్లర్స్ ఎర్త్ అని సంబోధిస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా సౌందర్యం కోసం వినియోగించే ఎన్నో ఉత్పత్తుల్లో దీని భాగస్వామ్యం ఉంది. పారిశ్రామిక, మరెన్నో అవసరాలకూ దీన్ని వినియోగిస్తారు. ఈ మట్టితో ఉన్న ప్రయోజనాలేంటన్నది తెలుసుకుందాం...**

**ఈ మట్టిలో ఏమున్నాయి...?**

హైడ్రస్ అల్యూమినియం సిలికేట్స్ (మినరల్స్) ఉంటాయి. వీటిలో మోంట్ మోరిల్లోనైట్, కాలినైట్, అట్టాపుల్గైట్, కాల్సైట్, డోలమైట్, క్వార్ట్జ్, క్యాల్షియం బెంటోనైట్, మెగ్నీషియం క్లోరైడ్ మొదలైనవి కూడా ఉన్నాయి. ప్రపంచంలో అమెరికా, జపాన్, మెక్సికో దేశాల్లో దాదాపు 90 శాతం ముల్తానీ మట్టి తయారవుతోంది. చర్మ రక్షణ ఉత్పత్తిగా దీనికి పేరు. దీనిలో ఉండే మెగ్నీషియం క్లోరైడ్ తో మొటిమలు తగ్గిపోతాయి. అయితే, ప్రపంచవ్యాప్తంగా లభించే ముల్తానీ మట్టి రకాలన్నీ ఒకే కాంపౌండ్లతో ఉండవు. కొన్నింటిలో వేర్వేరు కాంపౌండ్లు ఉంటాయి. అయిన ప్పటికీ మొత్తం మీద ఈ మట్టిని సౌందర్య కోసం వినియోగించడ ం ఎక్కువగానే ఆచరణలో ఉంది. మన దేశం లో ఎక్కువ శాతం ఫేస్ ప్యాక్ ఉత్పత్తుల్లో ఇ ది

తప్పకుండా ఉంటుంది. శిరోజాల సౌందర్యానికీ ఇది ఉపయోపడుతుంది. ముల్తానీ మట్టి వాడడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు వుండవు.

**ఉపయోగాలు...**

సాధారణంగా ముల్తానీ మట్టిని ప్యాక్ లా వేసుకున్నప్పుడు బాగా గట్టిపడుతుంది. దీనిలో ఉన్న కాంపౌండ్లు చర్మంపైన ఉన్న మృత కణాలను పట్టేసుకుంటాయి. అలాగే, చర్మంలోపల ఉన్న నూనె, సెబమ్ ను సైతం తొలగిస్తాయి. ముల్తానీ మట్టిలో ఉన్న గుణాలతో చర్మం పొడిబారకుండా ఉంటుంది. చర్మం నిగారింపు, తెల్లగా మారేందుకు, బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్ ను తొలగించేందుకు ఇది ఉపయోపడుతుంది. చర్మంపైన మలినాలను కూడా తొలగించేస్తుంది. చర్మంపై ర్యాషెస్ ను కూడా తగ్గించే గుణాలున్నాయి.

**మెడపై నల్లగా ఉంటే...?**

ముల్తానీ మట్టికి చర్మాన్ని పూర్తిగా శుద్ధి చేసే శక్తి ఉంది. చర్మంపై ఉన్న మురికిని శుభ్రంగా వదిలించేస్తుంది. దీంతో ముల్తానీ మట్టిని రోజ్ వాటర్, గంధంచెక్క పొడితో కలిపి మెత్తటి పేస్ట్ లా చేసుకుని మెడపై ప్యాక్ లా వేసుకుంటే నల్లదనం తగ్గిపోతుంది. వారానికోసారి ఇలా చేస్తే చాలు.

**నల్లమచ్చలు, మచ్చలు**

దీనిలో ఉన్న మినరల్స్ చర్మంపై ఉన్న నల్ల మచ్చల్ని తొలగించడంలో ఉపయోగపడతాయి. ఇందుకోసం ఇంట్లోనే ముల్తానీ మట్టితో ఫేస్ ప్యాక్ వేసుకోవాల్సి ఉంటుంది. ముల్తానీ మట్టి, పెరుగు, పొదీనా పొడి లేదా ఆకులు అవసరమవుతాయి. ముందుగా ముల్తానీ మట్టి, పెరుగు సమాన భాగాలను తీసుకుని పేస్ట్ లా కలుపుకోవాలి. 30 నిమిషాల తర్వాత పొదీనా కూడా ఒక భాగం తీసుకుని వీటితో కలిపేసుకోవాలి. దీన్ని నల్లమచ్చలున్న చోట ప్యాక్ లా వేసుకుని అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ప్రతీ రోజూ వేసుకోతగిన ఈ ప్యాక్ తో కొన్ని రోజుల్లో మార్పు కనిపిస్తుంది. ఇంకా ముల్తానీ మట్టిని, ఆలివ్ ఆయిల్, క్యారట్ గుజ్జును సమాన భాగాలుగా తీసుకుని ముఖంపై ప్యాక్ లా వేసుకుని 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి.

**మొటిమలు**

చాలా మంది యువతీ, యువకుల్లో కనిపించే సమస్య ఇది. మొటిమలను ముల్తానీ మట్టి తగ్గించడంతోపాటు మళ్లీ మళ్లీ తరచుగా రాకుండా నివారించగలదు. చర్మంలోని నూనె పదార్థాలను తీసివేస్తుంది. మొటిమలను, బ్లెమిషెస్ ను నియంత్రిస్తుంది. వేపాకుల పేస్ట్ ఒక చెంచాడు, రెండు చెంచాల ముల్తానీ మట్టి, చిటికెడు కర్పూరం, రోజ్ వాటర్ ను కలిపి పేస్ట్ లా కలుపుకోవాలి. దీన్ని మొటిమలపై ప్యాక్ లా వేసుకుని 20 నిమిషాల తర్వాత కడిగేసుకోవచ్చు. వారానికోసారి వేసుకుంటే సరిపోతుంది.

**జిడ్డు చర్మం గల వారు**

జిడ్డు చర్మం గల వారికి తరచుగా మొటిమలు వస్తుంటాయి. అందుకే జిడ్డు చర్మం గల వారు ముల్తానీ మట్టి రెండు చెంచాలు, ఒక చెంచాడు టమాటా జ్యూస్, పావు చెంచా నిమ్మరసం, ఒక చెంచా తేనె అన్నీ కలిపి ముఖంపై ప్యాక్ లా వేసుకుని 20 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి.

కమలా లేదా నారింజ పండ్ల తొక్కల పొడి, ముల్తాని మట్టిని సమాన భాగాలుగా తీసుకుని రోజ్ వాటర్ కలిపి ఆ మిశ్రమాన్ని ముఖంపై అప్లయ్ చేసుకుని ఆరిపోయిన తర్వాత కడిగేసుకోవాలి. దీనివల్ల అధికంగా ఉన్న నూనె తొలగిపోయి చర్మంపై మొటిమలు రాకుండా ఉంటాయని ఢిల్లీకి చెందిన చర్మ వ్యాధుల నిపుణురాలు డాక్టర్ దీపాలి భరద్వాజ్ చెబుతున్నారు.

**పాలిపోయిన చర్మానికి**

ఎండకు పాలిపోయిన చర్మాన్ని తిరిగి మామూలు స్థితికి తీసుకురావడంలో ముల్తానీ మట్టి మంచిగా పనిచేస్తుంది. రెండు మూడు చెంచాల ముల్తానీ మట్టి, చెంచాన్నర కొబ్బరి నీరు, చెంచా పావు పంచదార కలిపి ముఖం, మెడపై రాసుకుని 20 నిమిషాల తర్వాత బాగా ఎండినట్టు అనిపిస్తే తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి. ముల్తానీ మట్టిని, ఏదైనా సహజ నూనెతో కలిపి ప్యాక్ లా కూడా వేసుకోవచ్చు. ఎండలోకి వెళితే ముఖంతోపాటు పలు ఇతర భాగాల్లోనూ చర్మం పాలిపోతుంది. అందుకోసం ఇదే మిశ్రమాన్ని శరీరమంతా ప్యాక్ లా వేసుకుని అరగంట తర్వాత గోరువెచ్చటి నీటితో స్నానం చేస్తే సరిపోతుంది. వారానికోసారి ఈ విధానం కొనసాగించొచ్చు. ఎండదెబ్బ ప్రభావం బాగా ఉన్న చోట దీన్ని ప్యాక్ లా వేసుకుంటే ఉపశమనంగా ఉంటుంది. చర్మానికి కొత్త శక్తి కూడా వస్తుంది. బాగా వేడిగా ఉన్నప్పుడు ముల్తానీ మట్టిని నీటితో కిలపి శరీరమంతటికీ రాసుకుని కొం సమయం తర్వాత స్నానంచేస్తే ఉపశమనంగా ఉంటందన.



**సాగిపోయే చర్మానికి**

వయసు మీద పడుతున్న కొద్దీ చర్మం సాగిపోయే గుణం పెరుగుతుంది. ముడతలు పడతాయి. అటువంటి వారు ముల్తానీ మట్టి సాయం తీసుకోవచ్చు. నేటి రోజుల్లో బాగా ఒత్తిడితో కూడిన ఉద్యోగాలు, నిద్ర తక్కువ కావడం వల్ల మధ్య వయసులోనూ చ ం ం సాగుదల కనిపిస్తోంది.

ఒక టేబుల్ స్పూను ముల్తానీ మట్టి అంతే మొత్తం పెరుగుతో కలుపుకోవాలి. పెరుగు లేకపోతే నీరు వాడుకోవచ్చు. ఓ గుడ్డును తీసుకుని అందులోని ద్రవాన్ని ఈ మిశ్రమంతో కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపిన తర్వాత ముఖం, ముడతలు కనిపించే చోట ప్యాక్ లా వేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే సరిపోతుంది.

**మృత చర్మం తొలగింపునకు**

చర్మంలోని మృత కణాలను తొలగించడంలో ముల్తానీ మట్టికి మంచి పేరుంది. చర్మంలోని పొరల్లో ఉన్న మృత కణాలను ఇది తొలగిస్తుంది. దీంతో చర్మం గాలిని పీల్చుకోగలుగుతుంది. ముల్తానీ మట్టిని తేనె, బాదం లేదా జీడిపప్పు కలిపి మిక్సర్ లో పేస్ట్ లా చేసుకోవాలి. దీంతో ముఖాన్ని రుద్దుకుంటే మృత కణాలు, మురికి, నూనె, వైట్, బ్లాక్ హెడ్స్ అన్నీ పోతాయి.

**చర్మం ప్రకాశవంతంగా మారేందుకు**

చర్మం నిగారింపునకు ముల్తానీ మట్టి మంచి పరిష్కారం. రెండు మూడు చెంచాల ముల్తానీ మట్టి, ఒక స్పూను పెరుగు, ఒక స్పూను కీరదోస, రెండు చెంచాల శనగ పిండి, పాలు అన్నీ కలిపి ఆ మిశ్రమాన్ని ముఖం, మెడపై రాసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే మార్పు స్పష్టంగా కనిపిస్తుంది.

**నల్లమచ్చలు**

కళ్ల కింద నల్లటి వలయాలు, మెడపై, ముఖంపై నల్లమచ్చలు కొందరిలో కనిపిస్తుంటాయి. అటువంటి వారు ఒక ఆలుగడ్డ కోరులో సగం తీసుకుని దానికి తాజా నిమ్మరసం, ముల్తానిమట్టి, ఒకస్పూను తాజా వెన్న కలిపిన మిశ్రమాన్ని కళ్లు మూసుకుని చుట్టూ కళ్లపై ప్యాక్ లా వేసుకోవాలి. అరగంట తర్వాత కడిగేసుకోవాలి.

**కొత్త చర్మం**

చర్మం తాజాదనంతో నిగారింపు సంతరించుకోవాలంటే అందుకు... ఆరెంజ్ తొక్కల పొడి, మంచి గంధం పొడి, ముల్తాని మట్టి, వీటికి శనగపిండి, తులసి ఆకుల పొడిని కలిపి పేస్ట్ లా చేసుకుని ముఖంపై ప్యాక్ వేసుకోవాలి. 20 నుంచి 30 నిమిషాల తర్వాత కడిగేస్తే చర్మం తాజాదనంతో మెరిసిపోతుంది.

అలాగే చర్మంలోని మృత కణాలు, మురికి వదిలిపోవాలంటే నిమ్మరసం, పంచదార, సగ్గుబియ్యం, ఒక టీ స్పూను ముల్తానీ మట్టిని తీసుకోవాలి. ముందు సగ్గుబియ్యాన్ని, నిమ్మరసంతో కలిపి ఓ పాత్రలో ఉంచి పొయ్యి పైన తక్కువ మంటపై ముద్ద అయ్యే వరకు ఉంచి దింపేయాలి. చల్లబడిన తర్వాత దానికి పంచదార, ముల్తాని మట్టి చేర్చి బాగా కలుపుకోవాలి. ముఖంపై కళ్ల భాగం మినహా మిగిలిన ప్రాంతంలో దీన్ని రాసుకోవాలి. పది నిమిషాల తర్వాత టవల్ ను వేడి నీటిలో ముంచి దాంతో ముఖంపై ఉన్న ప్యాక్ ను మెల్లగా తొలగించుకోవాలి. తర్వాత మామూలు నీటితో ముఖాన్ని కడిగేసుకని మాయిశ్చరైజర్ రాసుకోవాలి.

**మెరిసే జుట్టుకోసం**

ముల్తానీ మట్టి శిరోజాల సౌందర్యానికీ మంచిగా ఉపయోపడుతుంది. మూడు చెంచాల ముల్తానీ మట్టిని కోడిగుడ్డు సొనతో కలిపి, దీనికి నిమ్మరసం, ఉసిరి రసం, ఒక స్పూన్ బీరు కలిపి దాన్ని శిరోజాలకు పట్టించాలి. 20 నిమిషాల తర్వాత షాంపూతో కడిగేసుకుంటే సరిపోతుంది.

**అందమైన పెదాలకు**

ముల్తానీమట్టిని పెదాలకు పూతలా వేసుకోవడం వల్ల వాటికి కొత్త అందం వస్తుంది. ముల్తానీ మట్టి రక్తప్రసరణ సరిగా జరిగేందుకు తోడ్పడుతుంది. దీంతో పెదాలు ఎర్రగా, ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వస్త్రాలపై మరకలు తొలగించడంలోనూ ముల్తానీ మట్టి ఉపయోపడుతుంది. కొన్ని రకాల సబ్బుల్లో దీన్ని ఒక పదార్థంగా ఉపయోగిస్తున్నారు.

**వేసవిలో మేకప్ అంటే కాస్త అసౌకర్యంగానే అనిపిస్తుంది. కానీ ఈ కాలంలో వేడుకలు చాలానే ఉంటాయి. అందుకే సహజ అందానికి మేకప్ తోడవ్వడం తప్పనిసరే. అయితే చెమట, ఉక్కబోత వంటివాటివల్ల వేసుకున్న మేకప్ తొందరగా చెదిరిపోకూడదంటే... కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.**



# చెమటకు చెదరకుండా...

క్లెన్సర్: మేకప్ వేసుకోవడానికి ముందు నాణ్యమైన క్లెన్సర్తో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. క్లెన్సర్ అందుబాటులో లేనప్పుడు పచ్చిపాలల్లో కాస్త సెనగపిండి కలిపి ముఖానికి రాసుకుని శుభ్రం చేసుకోవచ్చు.

జిడ్డు లేకుండా: కొందరి చర్మం బాగా జిడ్డుగారుతుంది. అలాంటివారు ముందు ఆయిల్ ఫ్రీ ప్రైమర్ని రాసుకోవాలి. దీనిలో ఫేస్ ప్రైమర్, ఐ ప్రైమర్ అని విడివిడిగా ఉంటాయి. దేనికి దాన్నే వాడుకోవాలి. ఎస్పీఎఫ్ లేని ఫౌండేషన్ను ఈ కాలంలో వాడుకోవడం మేలు. లేదంటే వేసవి ఉక్కబోతకు ముఖం అంతా తెల్లగా ప్యాచ్లుగా కనిపిస్తుంది.

ఈ కాలంలో మేకప్ ఎంత తక్కువ ఉంటే అంత మంచిదనే ప్రాథమిక నియమాన్ని తప్పకుండా పాటించాలి. కళ్లకు: దీనికి ప్రైమర్ వేశాక కాస్త జిడ్డుగా అనిపిస్తుంటే మ్యాటీ పౌడర్ అద్దాలి. ఇలా చేయడం వల్ల మేకప్ చాలా తాజాగా కనిపిస్తుంది. వాటర్ప్రూఫ్ ఐలైనర్, షాడో, మస్కారా, అండర్ ఐ కన్సీలర్లు వాడటం వల్ల ఐ మేకప్ ఎండకు కరగకుండా ఉంటుంది. పెదాలు: ఈ కాలంలో పెదాలకు లిప్స్టిక్ వేసుకోకపోవడమే మంచిది. ఒకవేళ తప్పదనుకుంటే ముందుగా పెదాలకు స్క్రబ్ చేసుకోవాలి. తరువాత లిప్బామ్ రాసుకోవాలి. అదయ్యాక పెన్సిల్తో లిప్లైన్ గీసుకుని లిప్గ్లాస్ వాడటం మేలు. తప్పదనుకుంటే గులాబీ, పీచ్, కోరల్ రంగులు ఎంచుకోవచ్చు. సన్స్క్రీన్లోషన్: మేకప్ వేసుకునే ముందు... అంటే కనీసం గంట ముందు సన్స్క్రీన్లోషన్ వాడాలి. సన్స్క్రీన్ వాడాలనకునేవారు ఫౌండేషన్ క్రీమ్తో కలిపి రాసుకోవాలి. జిడ్డు చర్మం కలవారు మేకప్ వేసుకునేందుకు కొన్ని నిమిషాల ముందు... కాస్త సన్స్క్రీన్ పట్టించుకుంటే చాలు.



# వ్యాయామం తరువాత... చేయాలిలా!

**కొందరు వ్యాయామం పూర్తవడం ఆలస్యం... హడావుడిగా ఇతర పనుల్లో నిమగ్నమవుతారు. అలా చేయడం సరికాదంటారు ఫిట్నెస్ నిపుణులు.**

వ్యాయామం చేసే సమయంలో శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. చెమట రూపంలో ఎక్కువ మొత్తంలో నీరు బయటకు వెళ్తుంది. శరీరం మళ్లీ మామూలు స్థితికి రావాలంటే... వ్యాయామం తరువాత దాహం తీరేలా నీళ్లు తాగాలి. అప్పుడే డీహైడ్రేషన్ సమస్య ఎదురుకాదు.

తీవ్రంగా కసరత్తు చేయడం వల్ల గుండె కొట్టుకునే వేగం, జీవక్రియల రేటు పెరుగుతాయి. శరీరంపై ఒత్తిడి సైతం అధికమవుతుంది. వీటన్నింటినీ అదుపులో ఉంచాలంటే... వ్యాయామం తరువాత కొన్ని నిమిషాలు విశ్రాంతి తీసుకోవాలి. కాసేపటి తరువాత చురుగ్గా మారిపోతారు.

వ్యాయామం చేసిన వెంటనే స్నానం చేయడం మంచిది. స్వేద రంధ్రాలు మామూలు స్థితికి చేరుకుంటాయి. రోజంతా తాజాగా, ఉత్సాహంగా ఉంటారు. చెమట పట్టిన దుస్తులు ఎక్కువ సేపు ధరించడం వల్ల చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని మరవకండి.

ఓ గంట, గంటన్నరసేపు వ్యాయామాలు చేశాక... ఇంటికి వచ్చేయడం కాదు. శరీరాన్ని పూర్తిగా స్ట్రెచ్ చేయాలి. ఒక్కో శరీర భాగాన్ని ముప్పై సెకన్ల పాటు స్ట్రెచ్ చేయడం వల్ల కండరాలు సాధారణ స్థితికి చేరుకుంటాయి.



అలసిన శరీరానికి శక్తి కావాలంటే... ఏదో ఒకటి తప్పకుండా తినాలి. దీన్ని పోస్ట్ వర్కవుట్ మీల్ అంటారు. గుడ్డు తెల్లసొన, రెండు ఇడ్లీ... ఇలా ఏవో ఒకటి తీసుకోవడం అవసరం. ముఖంపై చెమట ప్రభావం పడకుండా ఉండాలంటే... చర్మానికి కొద్దిగా గులాబీనీరు రాసుకోవాలి. అవసరం అనుకుంటే... తలస్నానం చేయడం మంచిది.

# చేద్దాం సహజ సీరమ్

**జుట్టు ఆరోగ్యంగా, చిక్కుల్లేకుండా ఉండాలంటే... నిపుణులు సీరమ్ సూచిస్తారు. కానీ అలాంటి సీరమ్ను ఇంట్లో సహజ పదార్థాలతో తయారు చేసుకోవచ్చు. ఎలాగంటే...**



కాఫీ తేనెతో: నాలుగు పెద్ద చెంచాల కాఫీపొడిని ఓ గిన్నెలోకి తీసుకోవాలి. అందులో రెండు పెద్ద చెంచాల తేనె, నాలుగు పెద్ద చెంచాల వేడినీరు పోసి బాగా కలపాలి. జుట్టును తడిచేసుకుని ఈ మిశ్రమాన్ని పట్టించాలి. ఇరవై నిమిషాల తరువాత షాంపూతో కడిగేయాలి. కాఫీ జుట్టును దృఢంగా మారుస్తుంది. రంగు కూడా ఇస్తుంది. తేనె మెరిసేలా చేసి, జుట్టును తేమగా ఉంచుతుంది.



కలబంద, కొబ్బరినూనెతో: అరకప్పు కొబ్బరినూనెలో గుప్పెడు గోరింటాకు వేసి పొయ్యిమీద పెట్టాలి. నూనె మరిగి, రంగు మారాక తీసేయాలి. తరువాత వడకట్టి, చల్లారనివ్వాలి. అందులో నాలుగు పెద్ద చెంచాల కలబంద గుజ్జు, మూడు పెద్ద చెంచాల జోజోబా నూనె, నాలుగైదు చుక్కల చొప్పున విటమిన్ ఈ నూనె, లావెండర్ నూనె కలపాలి. సీరమ్ సిద్ధమైనట్లే. దీన్ని సీసాలోకి తీసుకుని భద్రపరచుకోవాలి. తలస్నానం చేశాక దీన్ని చాలా కొద్దిగా రాసుకుంటే చాలు.

సోయానూనెతో: రెండు పెద్ద చెంచాల చొప్పున సోయా నూనె, కొబ్బరినూనె, ఆలివ్నూనె, జోజోబానూనె తీసుకోవాలి. అన్నింటినీ కలిపి సీసాలోకి తీసుకోవాలి. గోరువెచ్చగా చేసుకుని తలకు రాసి, మర్దన చేయాలి. ఇరవైనిమిషాలయ్యాక కడిగేయాలి. జుట్టు పట్టులా మెరుస్తుంది.

